జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 20 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 225 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:09 AM , సూర్యాస్తమయం : 05:59 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


పాఠకులకు, ప్రకటనకర్తలకు , శ్రేయోభిలాషులకు

దీపావళి శుభాకాంక్షలు

నేడు దీపావళి సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు(మంగళవారం) సంచిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం.

# రాష్ట్రంలో బీఆర్ఎస్ కుట్ర రాజకీయాలు

## బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయి

- ఓట్లు చీల్చేందుకే బీఆర్ఎస్ ఎత్తుగడ
- లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే వ్యూహం !!
- వారి ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలి
- బీఆర్ఎస్ ఓటమికి ధరణియే కారణం
- ధరణిని రద్దు చేసి భూ భారతిని తీసుకొచ్చాం
- ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ
- యాదవులకు సముచిత స్థానం కల్పిస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాటల యుద్ధం మరింత ముదిరింది. విపక్షాలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగబోయే ఉప ఎన్నికలో బీజేపీతో ఆ పార్టీ లోపాయికారీ ఒప్పందం చేసుకుందని తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ఓట్లను చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేస్తోందని ఆయన విమర్శించారు.ఆదివారం చారిత్రక చార్మినార్ వద్ద జరిగిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ బీజేపీతో బీఆర్ఎస్ రహస్య ఒప్పందం చేసుకుందని ఆయన ఆరోపించారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు 21 శాతం బీజేపీకి బదిలీ కావడమే వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. "ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా బీఆర్ఎస్ అదే రాజకీయ వ్యూహాన్ని అనుసరిస్తోంది" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈ రెండు పార్టీల మధ్య మిగతా 12లో..

## హై స్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటు చేస్తాం

- హైదరాబాద్ నుంచి దేశ నగరాలకు అనుసంధానం
- త్వరలో కారిడార్లను అందుబాటులోకి తీసుకువస్తాం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక విషయాలు వెల్లడి
- రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై కేంద్రమంత్రి సమీక్ష
- హై స్పీడ్ కారిడార్ల ప్రతిపాదనల పైన ప్రత్యేక చర్చ



తెలంగాణ రాష్ట్రంలో రైల్వే పురోగతికి అనేక కీలక నిర్ణయాలను తీసుకుంటోంది. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే నెట్వర్క్ ను మరింత బలోపేతం చేయడానికి భారతీయ రైల్వే కృషి చేస్తోంది. హైదరాబాద్ నుంచి ఇతర ప్రధాన నగరాలకు హై స్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటు చేయడానికి ఇప్పటికే నిర్ణయం తీసుకున్న రైల్వే ఈ నేపథ్యంలో కీలక అడుగులు వేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనులను గురించి, రవాణా వ్యవస్థలో రైల్వే వేస్తున్న కీలక అడుగుల గురించి శుభవార్త చెప్పారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. హైదరాబాద్ నుంచి దేశంలోని ఇతర ప్రధాన నగరాలకు హై స్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటుచేసి త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి వెల్లడించారు. సికింద్రాబాద్లోని మిగతా 2లో..

## జేఈఈ మెయిన్ షెడ్యూల్ ఖరారు

- రెండు విడతల్లో పరీక్షల నిర్వహణ
- జనవరిలో తొలి విడత పరీక్షలు
- ఏప్రిల్‌లో రెండో విడత పరీక్షలు



దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్ 2026కు సంబంధించిన కీలక ప్రకటన వెలువడింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఈ పరీక్షల షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేసింది. రెండు విడతల్లో (సెషన్లలో) ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. తొలి విడత పరీక్షలు జనవరిలో, రెండో విడత ఏప్రిల్‌లో జరగనున్నాయి. విద్యార్థులు తమ సన్నద్ధతను వేగవంతం చేసేందుకు ఈ ప్రకటన ఎంతగానో దోహదపడుతుంది. ఎన్టీఏ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, మిగతా 2లో..

## కేసులను సమగ్రంగా అధ్యయనం చేయాలి

- దర్యాప్తును ఎలా పడితే అలా వేయడానికి వీల్లేదు
- సీబీఐకి సుప్రీంకోర్టు లక్ష్మణ రేఖ.. ఉత్తర్వులు జారీ

కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ)కి లక్ష్మణ రేఖను విధిస్తూ.. సుప్రీంకోర్టు సంచలన ఉత్తర్వులు మిగతా 12లో..



## 21 ఏళ్లకే ఎమ్మెల్యేగా పోటీకి ఛాన్స్ ఇవ్వాలి

- తదనుగుణంగా రాజ్యాంగ సవరణ చేయాలి
- ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్ అనూహ్య ప్రతిపాదన

ముఖ్యమంత్రి రేవంత్ అనూహ్య ప్రతిపాదన చేసారు. ఎంపీ.. ఎమ్మెల్యేగా పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. ప్రస్తుతం 21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్‌లు తయారై దేశాన్ని నడిపిస్తున్నారని చెప్పిన రేవంత్.. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి 21 ఏళ్లకు మిగతా 12లో..



## కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు

### గాజాలో మళ్లీ రక్తపుటేరులు

- రఫాపై ఇజ్రాయెల్ భీకర దాడులు
- హమాస్ బలగాల కవ్వింపు చర్యలు!!
- ప్రతీకార దాడులకు దిగిన ఇజ్రాయెల్
- 19మంది మృతి, పలువురికి గాయాలు

హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ బలగాలపై దాడులకు దిగగా, దానికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ సైన్యం వైమానిక, ఫిరంగి దళంతో గాజాలోని రఫాపై దాడులు నిర్వహించింది. ఖాన్ యునిస్ పై బాంబుల వర్షం కురిపించింది. ఈ ఘటనలో 19 మంది మృతి చెందగా మిగతా 2లో..

## రాష్ట్రంలో బుల్డోజర్ పాలన సాగుతోంది

- కాంగ్రెస్ పాలనకు ఉపఎన్నికే రెఫరెండం
- బీసీ రిజర్వేషన్ల పేరుతో మోసగిస్తోంది
- కమీషన్లకై కేబినెట్‌లోనే మంత్రులు గొడవ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరగబోయే ఉపఎన్నిక, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు, శాంతిభద్రతల పరిస్థితికి, విశ్వసనీయతకు ఒక ప్రజా తీర్పు (రెఫరెండం) వంటిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. మిగతా 2లో..

## కట్టగట్టుకొని లొంగిపోతున్నాం..

- కమిటీ తప్పుడు నిర్ణయాల వల్లే పోరాటాన్ని స్వస్తి
- మల్లోజుల, ఆశన్నలు విప్లవ ద్రోహులు..
- వారికి ఎన్నటికైనా శిక్ష తప్పక పడుతుంది
- మావోయిస్ట్ ఏరియా కమిటీ సంచలన లేఖ!!



మావోయిస్టు ఉద్యమం రోజురోజుకూ బలహీనపడుతూ ఉన్న ఈ సమయంలో ఛత్తీస్‌గఢ్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. గరియాబంద్ జిల్లాలోని ఉదంతి ఏరియా కమిటీ మొత్తం సాయుధ పోరాటాన్ని విడిచి లొంగిపోవడానికి సిద్ధమైందని ప్రకటించింది. ఈ మేరకు కమిటీ ఇన్‌ఛార్జ్ సునీల్ పేరుతో శుక్రవారం ఒక లేఖ విడుదలై, మావోయిస్టు వర్గాల్లో కలకలం రేపింది.సునీల్ లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం.. ప్రస్తుత పరిస్థితుల్లో పోరాటం కొనసాగించడం అసాధ్యం. బతికి ఉంటేనే ప్రజల కోసం పోరాడగలుగుతాం. అందుకే సాయుధ మార్గాన్ని విడిచి, ప్రభుత్వానికి లొంగిపోవాలని మేమంతా ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నామని తెలిపారు. గోబ్రా, సినాపాలి, ఎన్‌టీకే మిగతా 2లో..


## మావోయిస్టులతో లింకులు కట్ చేసుకోండి

### లేకపోతే వారి గుట్టు రట్టు చేస్తాం

### కేంద్ర హోం సహాయక మంత్రి బండి సంజయ్



తెలంగాణ రాజకీయ నేతలకు కేంద్ర హోం మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ హెచ్చరిక జారీ చేశారు. ఆయుధాలకు సంబంధించిన గ్రూపులకు మద్దతిస్తూ కొందరు ప్రజాస్వామ్యం పేరుతో మాట్లాడుతున్నవారు.. వారు ఇప్పటికైనా తమ సంబంధాలను తెంచుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో మావోయిస్టులు, మిగతా 12లో..

# సంపాదకీయం

## తెరవెనక అవినీతి అనకొండలు

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. త్వరలోనే అంటే డిసెబర్‌లో రెండేళ్ల వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పార్టీలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వంలో,పార్టీలో ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ అసలురంగు మెల్లగా బయలకు వస్తోంది. అధికారంలో ఉంటే అవినీతి అన్నది దానిచుట్టూ పెనవేసు కుంటుంది. మంత్రుల అవినీతిపై ఊరూవాడా గుసగుసలు ఎక్కువయ్యాయి. బిఆర్‌ఎస్ అవినీతి గురించి తిట్టిపోస్తున్నా... రెండేళ్ల కాలంలో ఒక్కటీ రుజువు చేయలేదు. ఒక్కరిపైనా చర్య తీసుకోలేదు. ప్రచారం కోసం మాత్రం అవినీతిని వాడుకుంటున్నారు. ఇకపోతే సిఎం రేవంత్ రెడ్డి కూడా తనమానాన తన పనులు చేసుకుంటూ పోతున్నట్లుగా ఉంది. ఇటీవల మంత్రుల మధ్య కులపంచాయితీ మొదలయ్యింది. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ కుమార్ మధ్య పంచాయితీ సద్దుమణిగిందని అనిపించారు. అడ్లూరి, వివేక మధ్యన కూడా గొడవలు ఉన్నాయి. మంత్రుల్లో ఒకరంటే ఒకరికి గిట్టడం లేదు. ఇకపోతే బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తరవాత జివో ఇవ్వడం, హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో కేసుల వేయడం ద్వారా కాంగ్రెస్ అపరిపక్వ విధానాలు తేటతెల్లం అయ్యాయి. ఓ రకంగా పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తూ ముందుకు సాగివుంటే ఇంత పంచాయితీ వచ్చేది కాదు. ఈ విషయంలో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారు. దీనిపై ఎంతధనం వెచ్చించారో ప్రజలకు చెప్పాలి. హైకోర్టు, సుప్రీంకోర్టు, లాయర్లు, మంత్రుల ఢిల్లీ పర్యటనల ఖర్చులు తెలియచేసి నిజాయితీ చూపాలి. ఇకపోతే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అనర్హులకు కేటాయించారంటూ పలు జిల్లాల్లో ప్రజలు రోడ్డెక్కి నిలదీస్తున్నారు. కిలో రూపాయికి సన్న బియ్యం దాదాపు అందరికీ ముడుతున్నాయి. అందువల్ల పంచాయితీ రావడం లేదు. దుబారాను ఎలాగూ పట్టించుకోరన్నది తేలింది. ఇకపోతే మంత్రులపై వస్తున్న అవినీతిపైనా చర్చించాలి. కానీ చెప్పడం లేదు. ఇచ్చిన హామీలంటూ అనేకం అమలు చేయలేదు. కనీసం గ్రామస్థాయిలో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్న బాధ్యతను కూడా ప్రభుత్వం ప్రదర్శించడం లేదు. వర్షాలకు రోడ్లు అధ్వాన్నంగా మారాయి. ఎక్కడా తట్టెడు మన్ను పోయడం లేదు. ఉద్యోగుల్లో అవినీతి పెరిగింది. డబ్బులు లేనిదే ఫైలు కదలడం లేదు. ఎసిబి నామమాత్రపు దాడులను ఉద్యోగులు లెక్కచేయడం లేదు. ఇక కొత్తగా కొండా సురేఖ వ్యవహారం ఇప్పుడు నడుస్తోంది.ఆమె అవినీతిలో కూరుకుపోతున్న వైనం బాహాటంగా వినవస్తోంది. ఇటీవల జరుగుతున్న వరుస పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తున్నది. దీనికితోడు సిఎం, మంత్రులు తనపై కక్షకట్టారని కొండా దంపతులు, కుటుంబం కూడా ఆరోపిస్తోంది.తాజాగా కేబినేట్‌కు డుమ్మా కొట్టారు. మొన్నటికి మొన్న మేడారం సమీక్షకు కూడా దూరంగా ఉన్నారు. రేవంత్‌రెడ్డి బుధవారం పరామర్శ పేరుతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులందరూ హాజరైనా మంత్రి కొండా సురేఖ మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పనుల్లో ఆమె ప్రమేయం లేకుండా ఇన్‌చార్జి మంత్రి పేరుతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నీ తానై వ్యవహరిస్తుండటం మంత్రి సురేఖకు ఆగ్రహం తెప్పించిందని అంటున్నారు. దీనికి తోడు మేడారం టెండర్ల లీకు వ్యవహారంలో సురేఖ ఓఎస్డీ సుమంత్ పాత్ర ఉన్నదనే అనుమానంతో ప్రభుత్వం ఆయనను ఆ పోస్టు నుంచి తొలగించింది. సుమంత్ కొండా సురేఖ నివాసంలోనే ఉన్నారన్న సమాచారంతో బుధవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంత్రి ఇంటికి వెళ్లారు. ఈ పరిణామాలన్నింటి వెనుక సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారని కొండా సురేఖ కుమార్తె సుస్మితాపటేల్ ఆరోపించారు. ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై సురేఖ చేసిన వ్యాఖ్యల నుంచి ఆమె ఓఎస్డీ తొలగింపు వరకు చోటుచేసుకుంటున్న పరిణామాలు సంచలనంగా మారాయి. అయితే, ప్రతి ఘటనను తనకు అనుకూలంగా మలచుకున్న కొండా సురేఖ ఈసారి మాత్రం తమను 'రెడ్డి' సామాజికవర్గం టార్గెట్ చేసిందని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి ముసలం పుట్టిందా అన్ని చర్చ సాగుతోంది. ఇన్నాళ్లూ గుట్టుగా సాగిన అవినీతి బయట ప్రజల్లో చర్చకు దారితీస్తోంది. మంత్రుల మధ్య వివాదాలు, కొండా సురేఖ వర్సెస్ పొంగులేటి, మేడారం టెండర్లు.. ఇలా కొన్నిరోజులుగా బయటికి వచ్చినవన్నీ కొన్ని మాత్రమే. కానీ, తెరవెనక అవినీతి అనకొండలు ఉన్నట్టు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ వ్యవహారంతో బయటపడింది. మేడారం టెండర్ల నేపథ్యంలో మంత్రుల మధ్య విబేధాలు బయటపడినట్టు కనిపిస్తున్నా..ఈ వ్యవహారం కొండా సురేఖ చుట్టే తిరిగిందని ప్రచారం జరుగుతున్నది. సూర్యాపేట జిల్లాలోని సున్నపురాయి గనులను నిబంధనలకు విరుద్ధంగా రెండు సిమెంటు కంపెనీలకు కట్టబెట్టడంతో వచ్చిన ముడుపుల వ్యవహారమని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇకపోతే దక్కన్ సిమెంట్ కంపెనీపై అక్రమ మైనింగ్ వ్యవహారంలో భారీ జరిమానా పడినట్టు సమాచారం. మైనింగ్‌లో గనులతో పాటు అటవీ శాఖకు కూడా సంబంధం ఉంటుంది. కంపెనీల వ్యవహారంపై కొంతకాలం కిందట మంత్రి కొండాకు ఉప్పందడంతో ప్రత్యేక దృష్టిపెట్టినట్టు తెలుస్తున్నది. ఈక్రమంలోనే సుమంత్ రంగంలోకి దిగి కంపెనీతో డీల్‌కు ప్రయత్నించాడనే ఆరోపణలున్నాయి. ఈ పరిణామాల వల్లే మేడారం పనుల్లో సురేఖను దూరం పెట్టడం, ఓఎస్డీని తొలగించి మంగళవారం రాత్రి కొండా నివాసానికి పోలీసులను ఉసిగొల్పినట్టు స్పష్టమవుతున్నది. ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం ఒక్కటే కనిపిస్తున్నా అనేక విధాలుగా అవినీతి గుప్పుమంటోంది. కెసిఆర్‌ను తిట్టిపోస్తూ ...వీరు కూడా అలాగే తయారయ్యారన్న ప్రచారం సాగుతోంది. పనులకు, బిల్లులకు పర్సెంటీజుల లేనిదే రావడం లేదంటున్నారు. కాంగ్రెస్ అవినీతి ఎప్పటికైనా బద్దలు కాక తప్పదని బిఆర్‌ఎస్ ధీమాగా ఉంది. తమ అవినీతి వ్యవహారం ఇక బయటకు రాదన్న భరోసా కూడా ఉంది.

# కట్టగట్టుకొని లొంగిపోతున్నాం..



మొదటిపేజీ తరువాయి..

ప్రాంతాల్లోని ఇతర యూనిట్లు కూడా ఈ నిర్ణయాన్ని అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు. తాజాగా లొంగిపోయిన కేంద్ర కమిటీ నాయకులు అభయ్, రూపేష్ దాదా, సోనూ దాదా తీసుకున్న నిర్ణయాలను ఉదంతి కమిటీ బహిరంగంగా సమర్థించింది. కేంద్ర కమిటీ అనేక తప్పుడు నిర్ణయాలు తీసుకుంది. వాటి ఫలితంగా మేము అనేకమంది సహచరులను కోల్పోయాం. ఇప్పుడు మిగిలినవారిని కాపాడటమే ముఖ్యమని సునీల్ లేఖలో పేర్కొన్నారు.లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్న మావోయిస్టులు సంబంధం కలిగించేందుకు ఒక ఫోన్ నంబర్ కూడా లేఖలో ఇచ్చారు. ఆయుధాలతో సహా అధికారులకు లొంగిపోవాలని ఆయన కోరారు. ఈ పరిణామం మావోయిస్టు శ్రేణుల్లో అంతర్గత విభేదాలు తీవ్రంగా ఉన్నాయనే సంకేతాల్ని మరోసారి బలపరుస్తోంది. కేంద్ర నాయకత్వంపై అసంతృప్తి, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడుకోవాలనే ఆలోచన.. ఈ రెండూ కలిసివచ్చి, ఉద్యమాన్ని మరింతగా నీరుగార్చుతున్నాయని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కాగా మా పార్టీ కేంద్రకమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు సోను, రండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు వివేక్, డీసీ ఎస్.ఎన్.సీ. ప్రత్యమ్నాయ సభ్యురాలు దీవ, 10 మంది డివిజనల్ కమిటీ కంపెనీ పార్టీకమిటీ సభ్యులు, పార్టీ సభ్యులు, పీ.ఎల్.జీ.ఏ. సభ్యులు మొత్తం 61 మంది అక్టోబర్ 14. నాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో గడ్చిరోలీలో పోలీసులకు లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసారు. మా పార్టీకి, విప్లవ ప్రులకు చెందిన 50 తుపాకుల్ని రత్రువుకు అప్పగించారు. ఈ లొంగుబాబు విప్లవ ద్రోహం, పార్టీ విచ్ఛిన్నకర చర్య, విప్లవ 2011 చివరి నుండి గడ్డు స్థితిని ఎదుర్కొంటూ వచ్చిన వండకారణ్య విప్లవోద్యమం. దేశవ్యాప్త విప్లవోద్యమం 2018 నాటికి తాత్కాలిక వెనకంజకు గురయ్యాయి. అప్పటినుండి సోనులో రాజకీయ బలహీనతలు బయటపడ్డూ వచ్చాయి. 2020 డిసెంబర్ లో జరిగిన కేంద్రకమిటీ సమావేశంలో సోను దండకారణ్య విప్లవాచరణలోని కొన్ని లోపాలపై స్వీయాత్మక విశ్లేషణతో డి నిర్ధారణలు చేస్తూ ఒక పత్రాన్ని ప్రవేశపెట్టాడు. దాన్ని కేంద్రకమిటీ తిరస్కరించింది. ఆ తర్వాత ఎప్పటికపుడు బరుగుతూ వచ్చిన కేంద్రకమిటీ (సీసీ), పోలిట్ బ్యూరో (పీడీ) సమావేశాల్లో ఆయనలోని తప్పుడు రాజకీయ భావాలను విమర్శించి, సరిదిద్దడానికి సీసీ, పీజీలు కృషి చేసాయి. 2011లో జరిగిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్లేసం సోనులోని వ్యక్తివాదాన్ని అహంభావాన్ని, తీవ్రమైన పెత్తందారీతనాన్ని (జ్యురాళ్లసీని) తీవ్రంగా విమర్శించి, వాటిని సరిదిద్దుకోవాలని కోరింది. తర్వాత జరుగుతూ వచ్చిన డీకే ఎస్. జెడ్.సీ. సమావేశాల్లో ఎస్.జెడ్ సీ, సభ్యులు ఆయనలోని ఆస్యవర్ధధోరణులను సరిదిద్దణానికి విమర్శలు పడుతూ వచ్చారు. అయితే, 2025 మే నెలలో జరిగిన కగార్ దాడిలో మా పార్టీ ప్రధాన కార్యదర్శి థామ్రేడ్ జనవరాలు అమరత్వం తర్వాత సోనులో దీర్ఘకాలంగా పేరుకుపోయిన సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ బలహీనతలు గుణాత్మక మార్పును సంతరించుకుని శత్రువు ముందు మోకరిలేలా చేసాయి.2024 జనవరి నుండి మొదలయిన కగార్ యుద్ధంతో విప్లవకారులందరు. విప్లవ ప్రజలంచదు ప్రతిరోజూ శత్రు దులు ఎదుర్కొంటూ పనిచేసే పరిస్థితి ఏర్పడింది. పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజు అమరత్వం తర్వాత విప్లవోద్యమానికి నాయకత్వాన్ని అందించడమంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న కగార్ యుద్ధాన్ని, ప్రాణాంతక చుట్టుముట్టి - మట్టుబెట్టే దాడులను ప్రతిఘటిస్తూ ప్రతిరోజూ ప్రాణ త్యాగానికి సిద్ధపడి నిబ్బరంగా నిలబడే స్థితిగా మారింది. సోనులో పెరుగుతూ వచ్చిన సుఖలాలస, స్వార్థం అ త్యాగానికి సిద్ధపడని స్థితికి ప్రాణభీతికి దారితీసింది. ఈ విషయాన్ని నిజాయితీతో అంగీకరించడానికి ఆయన సిద్ధపడలేదు. కానీ ఆయన తనలో దీర్ఘకాలంగా ఉన్న అహంభావాన్ని సరిదిద్దుకోని ఫలితంగా తన బలహీనతలకు, ప్రాణచీతికి ముసుగు కప్పి పార్టీ అనుసరిస్తున్న తప్పుడు రాజకీయ. సైనిక పంథా (వ్యూహం) ఫలిగంగా భారత విప్లవోద్యమం ఓటమి పాలయ్యే స్థితికి దారి తీసిందని, ఈ స్థితిలో ఆయుదాలి శత్రువుకు అప్పగించి. తాత్కాలిక సాయుధ పోరాట విరమణ చేయడం మినహా మరో మార్గం లేదనే మితవాద అవకాశవాడ, రివిజనిస్టు వైఖరితో కూడిన లొంగపాటు పత్రికా ప్రకటనను విడుదల చేసారు.నిజాయితీ కలిగిన విప్లవకారులు ఎవరయినా, విప్లవతత్వం ఉన్న వారెవరంజనా విప్లవోద్యమం తాత్కాలిక వెనరంలకు దారితీసిన కారణాలను మార్క్సిస్టు-లెనినిస్టు-మావోయిస్టు (మా-లె-మా) విశ్లేషణ పద్ధతిని అనుసరించి విశ్లేషిస్తారు. అందుకోసం గత చరిత్రను, వర్తమాన స్థితిని, భవిష్యత్ అవకాశాలను విశ్లేషిస్తారు. వస్తుగత స్థితిని, స్వీయాత్మక స్థితిని, శత్రు బలాబిలాలను, ఉధ్యమ ఐరాంలాలను వాస్తవికంగా విశ్లేషిస్తారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ, దేశీయ పరిస్థితులను విశ్లేషిస్తారు. కానీ ఆయన ఈ మధ్య రాసిన వ్యాసాల్లో, ప్రజలకు విజ్ఞప్తి, కాదర్లకు విజ్ఞప్తి పత్రాల్లో, సెప్టెంబర్ 15 నాడు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో దీనికి భిన్నమైన సిటీబూర్జువా స్వీయాత్మక విశ్లేషణ పద్ధతి ఉంది. పార్టీ అనుసరిస్తున్న మౌలిక వంధా రాజకీయ- సైనిక పంథా లేదా రాజకీయ సైనిక వ్యూహాలు తప్పు అని నిర్ధారించడానికి ప్రధానంగా మూడు కారణాలను చెప్పాడు. అవి, మనకు విప్లవ పార్టీ లేదు. 2007 నాటి ఒక్కగా కాంగ్రెస్ రూపొందించిన కేంద్ర కర్తవ్యం ఉద్యమ బలానికి మించిన అతివాద నిర్ణయం, చట్టబద్ధ పోరాటాలను తిరస్కరించాల అని చెప్పారు. ఈ మూడు తప్పుడు నిర్ధారణలు, దీంతోపాటు దళారీ నిరంకుత బూర్జువా వర్ణానికీ దేశ ప్రజానీకానికి మధ్యనున్న వైరుధ్యాన్ని ప్రధాన వైరుధ్యంగా గుర్తించి దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాను మార్చుకోవాలని ప్రకటించాడు. పార్టీ మౌలిక పంథాను / వ్యూహాన్ని మార్చుకోవాలంటే ప్రస్తుత విప్లవ దశను నిర్ధారించి రాజకీయ పంథాను రాజకీయ వ్యూహాన్ని రూపొందించుకోవాలి. భారత విప్లవ యుద్ధపు స్వాభావిక లక్షణాల్లోని మార్పులను విశ్లేషించి, దేశంలోని వ్యూహాత్మక ప్రాంతాల స్వభావంలో కలుగుతున్న మార్పులను విశ్లేషించుకుని సైనిక పంథాను రూపొందించుకోవాలి. ఈ మార్క్సిస్టు-లెనినిస్టు-మావోయిస్టు విశ్లేషణ పద్ధతికి భిన్నమైన పెటీబూర్జువా, స్వీయాత్మక అధ్యయన-విశ్లేషణ పద్ధతిని ఆయన అనుసరించాడు. స్వీయాత్మక అధ్యయన-విశ్లేషణ పద్ధతి అంటేనే ఏకపక్షత, పాక్షికత/అసమగ్రత, పైపై విశ్లేషణ పద్ధతి. ఆయన ఈ మధ్య రాసిన వ్యాసాల్లో, ప్రజలకు విజ్ఞప్తిలో, కావర్లకు విజ్ఞప్తిలో, తాత్కాలిక సాయుధ పోరాట విరమణ పత్రికా ప్రకటనలో ఈ పద్ధతితో కూడిన విశ్లేషణ, నిర్ధారణలున్నాయి. అందుకే ఆయన ఒకపక్క మా పార్టీ రూపొందించిన భారతదేశంలో ఉత్పత్తి సంబంధాల్లో మార్పులు-మన రాజకీయ కార్యక్రమం', 'భారతదేశంలో కులసమస్య- మన దృక్పడం', 'భారతదేశంలో జాతుల సమస్య- మన పార్టీ వైఖరి'. ప్రస్తుతం సీసీకే పరిమితమైర భారతదేశ దళారీ నిరంకుశ బూర్జువా వర్గంపై మన పార్టీ వైఖరి - రాజకీయ కార్యక్రమం' దాక్యుమెంట్లను అమోదిస్తున్నాను అంటూనే, విప్లవోద్యమ వెనకంజకు దారితీసిన కారణాల గురించి సమీక్షించి కేంద్రకమిటీ డిసెంబర్ 2020లో విడుదల చేసిన కేంద్ర, రాజకీయ- నిర్మాణ సమీక్షను, ఆగస్టు 2024 వాటి పీబీ సర్క్యులర్'ను ఆమోదిస్తున్నాను అంటూనే ఈ దాక్కుమెంట్లకు భిన్నమైన నిర్ధారణలు చేస్తూ చివరకు మా పార్టీ అనుసరిస్తున్న రాకీయ- సైనిక పంచానే తప్పు అని నిర్ధారణ చేసాడు. అందుకే ఆయన విప్లవోద్యమ వెనకంబు స్థితికి పార్టీ చేసిన పొరపాట్లే కారణమని ఏకపక్ష విశ్లేషణ చేసాడు. పార్టీ చేసిన స్వీయాత్మక పొరపాట్లతో పాటు భారతదేశపు బలమైన శక్తిశాలి రాజ్యం అనేక దశాబ్దాలుగా కొనసాగిస్తున్న విప్లవ ప్రతిమాతక దాడులు, కగార్ యుద్ధం ఈ స్థితి తలెత్తడానికి కారణమని పార్టీ చేసిన నిర్ధారణను ఆయన తిరస్కరించాడు. దేశంలో భూస్వామ్యం అవశేషంగా మాడనంతకాలం దళారీ నిరంకుశ బూర్జువా వర్గానికి విశాల ప్ర వైదుధ్యం ప్రధాన వైరుధ్యంగా మారజాలదు. పారిస్ కమ్యూన్ ఓడిపోయినా ఓటమిని సమీక్షించి గుణపాఠాలు తీసుకుని రష్యా సోషలిస్టు విప్లవం విజయువంతమవడమే కాకుండా ఆ పోరాటం ఇప్పటికీ ప్రపంచ కార్మికవర్గానికి, పీడితులకు ప్రేరణగానే ఉంది. భగత్ సింగ్ తన జీవికకాలంలో తను స్థాపించన పార్టీ ద్వారా దేశ స్వాతంత్ర్యాన్ని సాధించకపోయినా ఆయన అమరత్వం ఈ నాటికి దేశ ప్రజలందరికీ ప్రేరణగానే ఉంది. పోరాడి ఓడిపోయిన ప్రజలు, ప్రజా నాయకులు, పార్టీలు పోరాటాల పునర్నిర్మాణానికి, పురోగమనానికి ప్రేరణనందిస్తే, పోరాడకుండా శత్రువుకు లొంగిపోయిన ప్రజలు, ప్రజా నాయకులు, పార్టీలు - నిరాశను, అవిశ్వాసాన్ని కలిగించి కాలగర్భంలో కలిసిపోతూ వచ్చాయి. ఎందుకంటే లొంగుబాట్లు ఎప్పటికీ ప్రజా పోరాలాల, విప్లవోద్యమాల, ప్రజాయుద్ధ పునర్నిర్మాణానికి, పురోగమనానికి ప్రేరణను అందించలేవు. అందుకే శత్రువుకు లొంగిపోయిన విప్లవ ద్రోహానికి పాల్పడిన సోను విప్లవోద్యమాన్ని నూతన పంథాలో నిర్మిస్తాననడం బూటకం,విప్లవోద్యమ నాయకులు శత్రువుకు లొంగిపోయినా, శత్రువుకు ఆయుధాలు అప్పగించినా ప్రజలు తిరిగి విప్లవిస్తారనడానికి ఇటీవలి నేపాల్ పరిణామాలే నిదర్శనం, ప్రచండ జబ్బారాయ్ ముఠా ఆ దేశ ప్రజావిముక్తి సైన్యానికి చెందిన మొత్తం ఇయుదాన్ని శత్రువుకు అప్పగించి విప్లవ దోహానికి పాల్పడినప్పటికీ దాదాపుగా 20 ఏళ్ల తర్వాత నిజాయితీ కలిగిన విప్లవశక్తులు రెవెల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ (ఆర్.సీ.పీ.ఎన్.)గా ఏర్పడడమే కాదు, ఇటీవలి నేపాల్ ప్రజా తిరుగుబాటులో పాల్గొని శత్రం ఆయుదగారాల నుండి కొన్ని ఆయుధాల్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. " ఈ విప్లవద్రోహంలో సోనుతో భాగస్వామిగా ఉన్న డీకే ఎస్.జెడ్.సీ. ఉత్తర సబ్ జోనల్ బ్యూరో ఇంచార్జి సతీష్, ముగ్గురు ఎస్.జెడ్.సీ. ఎంలు సంతూ, భాస్కర్ (రాజ్ మన్) రనీతలు 130 మందితో కలిసి, ఆయుధాన్ని శత్రువుకు అప్పగించి లొంగిపోయాడనే వార్త వచ్చింది. ఎస్.ఆర్.సీ. ఎంబు సోనులాగే పార్టీని చీలదీన పార్టీకి, విప్లవ ప్రజలకు చెందిన ఆయుధాన్ని శత్రువుకు అప్పగించి విప్లవ ద్రోహ విచ్ఛిన్నకులుగా, విప్లవ ప్రతిఘాతకులుగా మారిపోయారు. సతీష్ గత కొద్ది నెలలుగా పోలీసు ఉన్నతాధికారులతో, ఛత్తీస్ గర్ -మంత్రితో సంబంధాల్లో వుంటూ కోవర్టుగా వ్యవహరించినట్టుగా ఈ మధ్యకాలపు పరిణామాల ద్వారా అర్థమవుతోంది.

## జేఈఈ మెయిన్ షెడ్యూల్ ఖరారు

మొదటిపేజీ తరువాయి..

జేఈఈ మెయిన్ 2026 తొలి సెషన్ పరీక్షలు జనవరి 21 నుంచి జనవరి 30 మధ్య నిర్వహిస్తారు. ఈ సెషన్‌కు హాజరు కావాలనుకునే విద్యార్థులు ఈ అక్టోబరు నుంచే తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇక రెండో సెషన్ పరీక్షలు ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 10 వరకు జరగనున్నాయి. ఈ సెషన్‌కు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ జనవరి చివరి వారంలో ప్రారంభమవుతుందని ఎన్టీఏ తెలిపింది. అభ్యర్థులు తమ దరఖాస్తులను అధికారిక వెబ్‌సైట్ లో సమర్పించవచ్చు. దరఖాస్తు ప్రక్రియను విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా పూర్తి చేసేందుకు అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని ఎన్టీఏ సూచించింది. ముఖ్యంగా ఆధార్ కార్డ్, దివ్యాంగుల కోసం యూడీఐడీ కార్డ్, మరియు వర్తించే కేటగిరీ సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉండాలి. అంతేకాకుండా, విద్యార్థులు తరచూ అడిగే కొన్ని ప్రశ్నలకు ఎన్టీఏ స్పష్టత ఇచ్చింది. దరఖాస్తు పూర్తి చేసిన తర్వాత కన్ఫర్మేషన్ పేజీతో సహా ఎలాంటి పత్రాలను పోస్ట్, ఫ్యాక్స్, వాట్సాప్ లేదా వ్యక్తిగతంగా ఎన్టీఏ కార్యాలయానికి పంపాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. మొత్తం ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. అలాగే, 12వ తరగతికి సంబంధించి ఐదు సబ్జెక్టులను ఎంచుకుంటే సరిపోతుందని, జేఈఈ మెయిన్‌కు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ తప్పనిసరి సబ్జెక్టులని తెలియజేసింది. జేఈఈ మెయిన్ పరీక్షలో ప్రధానంగా రెండు పేపర్లు ఉంటాయి. దేశంలోని ప్రఖ్యాత నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , ఇతర కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే సాంకేతిక సంస్థలలో అండర్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ ప్రోగ్రామ్‌ల (బీఈ/బీటెక్) ప్రవేశాల కోసం పేపర్ 1 నిర్వహిస్తారు. ఈ పేపర్‌లో అర్హత సాధించిన విద్యార్థులు ఐఐటీలలో ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాయడానికి అర్హత పొందుతారు. ఇక దేశవ్యాప్తంగా బీఆర్క్, బీప్లానింగ్ కోర్సులలో ప్రవేశాల కోసం పేపర్ 2 నిర్వహిస్తారు. విద్యార్థులు తమ లక్ష్యాలకు అనుగుణంగా సరైన పేపర్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. జేఈఈ మెయిన్‌లో మంచి ర్యాంకు సాధించడం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందనడంలో సందేహం లేదు.

## హై స్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటు చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

రైల్వేలో దక్షిణ మధ్య రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన అనేక కీలక విషయాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాదు తెలుగు రాష్ట్రాల్లో రైల్వే నెట్వర్క్ ను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన ఆయన, జోన్ పరిధిలో కొనసాగుతున్న పనులపైన అధికారుల ద్వారా వివరాలను తెలుసుకున్నారు. జోన్ పరిధిలో వివిధ ప్రాజెక్టులు, సర్వేలు, రైల్వే అందిస్తున్న సేవలపైన ఆయనకు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అన్ని వివరాలను అందించారు.

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతికతతో కూడిన సౌకర్యాలను రైల్వే స్టేషన్లలో కల్పించాల్సిన అవసరం ఉందని, రాబోయే 50, 60 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. రైల్వే ఫుట్ ఓవర్, అండర్ బ్రిడ్జ్ ల నిర్మాణం, వాటి ప్రస్తుత పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. హైదరాబాదు నుండి ఇతర ప్రధాన నగరాలకు అనుసంధానం చేసే హై స్పీడ్ కారిడార్ల ప్రతిపాదనల పైన కూడా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చర్చించారు. హైదరాబాద్ నుండి బెంగళూరుకు, హైదరాబాద్ నుండి చెన్నైకి కలిపే రెండు ప్రతిష్టాత్మక హై స్పీడ్ రైలు కారిడార్ల నిర్మాణం గురించి, వాటి అంచనా వ్యయం గురించి చర్చించారు. ఈ రెండు రైల్వే కారిడార్ లకు కలిపి అంచనా వ్యయం సుమారు 3.30లక్షల కోట్ల రూపాయలు అవుతుందని హైదరాబాద్ - బెంగుళూరు కారిడార్ కు సుమారు 1.44లక్షల కోట్లు, హైదరాబాద్ - చెన్నై కారిడార్ కు 1.86లక్షల కోట్లు ఖర్చవుతుందని అధికారులు అంచనాగా చెప్పారు. ఇక నిర్మాణంలో ఉన్న అన్ని రైల్వే ప్రాజెక్టులను నిర్దిష్ట గడువులోనే పూర్తి చేయాలని సూచించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాల కల్పనకు, ఆధునీకరణ పనులకు కేంద్రం పెద్దపీట వేస్తుందన్నారు.

## కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు



మొదటిపేజీ తరువాయి..

పలువురు గాయపడ్డారు. ఒప్పందం ఉల్లంఘనపై ఒకరిపై ఒకరు నిందలు వేసుకున్నారు. దీంతో శాంతి ఒప్పందం రద్దుపై ఊహాగానాలు ప్రారంభమయ్యాయి. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అత్యవసరంగా రక్షణ మంత్రి కట్జ్, ఐడీఎఫ్ చీఫ్ జనరల్ ఇయల్ జమీర్‌తో చర్చలు జరిపారు. ఈ దాడులు తీవ్ర ఒప్పంద ఉల్లంఘనగా పేర్కొన్నారు. ఎలాంటి కాల్పుల విరమణను ఉల్లంఘించినా గట్టి చర్య తీసుకోవాలని ఆదేశించారు. గాజా, ఈజిప్ట్ మధ్య రఫా సరిహద్దు క్రాసింగ్‌ను తదుపరి నోటీస్ వచ్చేవరకు మూసివేస్తామని ఇజ్రాయెల్ హెచ్చరించింది. రఫాను తిరిగి తెరవడం లేదని, మరణించిన 28 మంది బందీల మృతదేహాల అప్పగింతలో, తన కాల్పుల విరమణ పాత్రను హమాస్ ఎంత సమర్థంగా నెరవేరుస్తుందనే దానిపై ఆధారపడి ఉంటుందని నెతన్యాహు కార్యాలయం పేర్కొంది. కాగా, దక్షిణ గాజాలోని రఫాలో జరిగిన దాడులతో తమకు ఎలాంటి సంబంధం లేదని హమాస్ స్పష్టం చేసింది. రెండో విడత కాల్పుల విరమణ ఒప్పందానికి చర్చలు ప్రారంభమయ్యాయని తెలిపింది. తొలుత హమాసే తమపై దాడి చేసిందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఇజ్రాయెల్ మీడియా కథనం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ భద్రతా బలగాల ఇంజనీరింగ్ వాహనాలపై యాంటీ ట్యాంక్ క్షిపణిని ప్రయోగించారు. దీంతో ఇజ్రాయెల్ విమానాలు హమాస్‌పై ప్రతి దాడికి దిగాయి. అంతేకాకుండా ఐఈడీల పేలుళ్ల కారణంగా పలువురు సైనికులు గాయపడ్డారని ఇజ్రాయెల్ మీడియా తెలిపింది. కాగా, ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఈజిప్ట్, ఖతార్ దేశాల మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్-హమాస్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ, బందీల అప్పగింత ఒప్పందం జరిగింది. ఇది జరిగి కొద్ది రోజులకే ఈ దాడులు చోటుచేసుకోవడంతో ఒప్పంద ఉల్లంఘన జరిగినట్టేనని భావిస్తున్నారు. ఈసారి హమాస్ పూర్తి నిర్మూలనకు నెతన్యాహు కంకణం కట్టుకుంటారని, భవిష్యత్‌లో ఒప్పందాల జోలికి వెళ్లకపోవచ్చునని ఒక వార్తా సంస్థ పేర్కొంది.హమాస్ ఉగ్రవాద సంస్థకు అమెరికా తీవ్ర హెచ్చరిక జారీ చేసింది. తమకు అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం గాజాలో నివసిస్తున్న పాలస్తీనా పౌరులపై దాడులు చేయడం ద్వారా ఇజ్రాయెల్‌తో చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడానికి హమాస్ ప్రణాళిక వేస్తున్నదని అమెరికా హోం శాఖ ఆరోపించింది. అలాంటి దాడికి పాల్పడితే గాజా కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్పష్టంగా ఉల్లంఘించినట్టేనని పేర్కొంది. ట్రంప్ మధ్యవర్తిత్వం వల్ల రెండేళ్ల సంక్షోభానికి తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ద్వారా తెరపడిందని, ఒప్పందం అమలులో ఉండగా, ఇప్పుడు హమాస్ పౌరులపై దాడికి దిగితే అది తీవ్ర ఉల్లంఘన అవుతుందని, అలా చేస్తే గాజా పౌరుల రక్షణ కోసం అమెరికా బలవంతపు జోక్యం తప్పదని తెలిపింది. అమాయకపు పౌరులపై దాడి చేయాలనే ఆలోచనను హమాస్ తక్షణం విరమించుకోవాలని అమెరికా హెచ్చరించింది. అయితే దీనిపై అమెరికా తర్వాత వివరణ ఇస్తూ అమెరికా దళాలు గాజాలో మోహరించబోమని స్పష్టం చేసింది. దగ్గరలో ఉన్న ఇతర భద్రతా దళాలను పర్యవేక్షించడం ద్వారా పరిస్థితిని అదుపుచేస్తామని తెలిపింది.

## రాష్ట్రంలో బుల్డోజర్ పాలన సాగుతోంది

మొదటిపేజీ తరువాయి..

ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో ఇతర పార్టీల నుంచి పలువురు నేతలు బీఆర్‌ఎస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కీలక అభివృద్ధి ప్రాజెక్టులను నిలిపివేసి, ప్రజలపై బుల్డోజర్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన '420 హామీలు' ఇచ్చి ప్రజలను వంచించిందని, వారి నాటకాలను తిప్పికొట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిగా రద్దు చేసేందుకు వారికి మరింత ధైర్యం వస్తుందని కేటీఆర్ హెచ్చరించారు. "కాంగ్రెస్‌ను ఓడిస్తేనే, కనీసం కొన్ని హామీలైనా నెరవేర్చాలనే ఒత్తిడి వారిపై ఉంటుంది" అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో బుల్డోజర్ పాలన, పరిపాలనా గందరగోళం నెలకొన్నాయని కేటీఆర్ ఆరోపించారు. కేవలం ప్రచార ఆర్భాటాలు తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రజా ప్రయోజన కార్యక్రమాన్ని కూడా అమలు చేయలేదని విమర్శించారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హైదరాబాద్ పురోగతి, తెలంగాణ సమగ్రాభివృద్ధి పూర్తిగా నిలిచిపోయాయి" అని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. సరైన రాజ్యాంగబద్ధమైన కసరత్తు లేకుండా చేసిన ప్రకటనలు కోర్టుల్లో నిలబడలేకపోయాయని అన్నారు. బీసీల సాధికారతపై కాంగ్రెస్, బీజేపీలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదింపజేయాలని ఆయన సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు జాతీయ పార్టీలు చేసే ఎలాంటి నిజాయతీ ప్రయత్నానికైనా రాజ్యసభలో బీఆర్‌ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. కేబినెట్‌లోని మంత్రులు కమీషన్ల కోసం, అంతర్గత ఆధిపత్యం కోసం పోరాడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. "మేడారం జాతర పనుల నుంచి టెండర్ల కేటాయింపుల వరకు ప్రతి విషయంలో మంత్రులు వ్యక్తిగత లాభం కోసమే గొడవ పడుతున్నారు. కేబినెట్‌లోనే మంత్రులు ఇలా కమీషన్ల కోసం కొట్టుకుంటుంటే, ఇక రాష్ట్రాన్ని ఎవరు పాలిస్తారు?" అని ఆయన ప్రశ్నించారు. ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎక్స్‌ప్రెస్, మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తూ ముఖ్యమంత్రి హైదరాబాద్ భవిష్యత్తుపై నీళ్లు చల్లారని ఆయన విమర్శించారు. ప్రజా రవాణాను పక్కనపెట్టి, కాంగ్రెస్ నేతల భూముల విలువ పెంచడానికే ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బలహీనవర్గాలను పూర్తిగా మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఎలాంటి హోంవర్ లేకుండా రిజర్వేషన్లు ఇస్తున్నట్టు నాటకం ఆడితే కాంగ్రెస్ పార్టీ మోసాన్ని కోర్టు ఎండగట్టిందని గుర్తుచేశారు. నిజంగానే బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి, అటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే 16 మంది ఎంపీలు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల బీసీ బంద్‌కు కాంగ్రెస్, బీజేపీలు మద్దతు ఇచ్చాయి. అందరూ శ్రీవైష్ణవులే కానీ, రొయ్యల బుట్టమాయమయిందట. అందరూ మద్దతు చెప్తే బిల్లు ఎందుకు పాస్ కాదు. 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు పాస్‌కాదా? పార్లమెంట్ కదలదా? మోదీ ప్రభుత్వం షేక్ కాదా? అసలే మోదీ ప్రభుత్వానికి మెజార్టీలేదు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే మోదీ వణకరా? 8 మంది కాంగ్రెస్ ఎంపీలు రాజీనామా చేస్తే రాహుల్‌గాంధీ ఎందుకు చేస్తున్నారని అడగరా? బిల్లు పెడతాం అని పిలువరా? ఎందుకు మోసం చేస్తున్నట్టు? చేయాల్సింది పార్లమెంట్‌లో కానీ, ఇక్కడ రోడ్లపై డ్రామాలు చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ మద్దతు ఇస్తయట. కానీ, పార్లమెంట్‌లో మాట్లాడవట. ఎక్కడ మాట్లాలో అక్కడ మాట్లాడరు. ఇక్కడ డ్రామాలు చేస్తూ మరోసారి బీసీలను మోసం చేస్తున్నారు' అని మండిపడ్డారు.

## నేడు బాధనకుర్తిలో స్వర్గీయ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ విగ్రహా ఆవిష్కరణ

– అదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ హాజరు



**ఖానాపూర్ రూరల్ అక్టోబర్ 19(ప్రజాజ్యోతి) :** ప్రజల మనిషి బాధన కుర్తి గోదావరి వంతెన కృషి వలయుడు మాజీ ఎమ్మెల్యే జిల్లా పరిషత్ చైర్మన్ ఎంపీ గా పనిచేసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు విశిష్ట సేవాలందించిన స్వర్గీయ రాథోడ్ రమేష్ విగ్రహాన్ని నేడు సోమవారం ఉదయం ఆవిష్కరిం చడం జరుగుతుందని గ్రామస్తులు ఒక ప్రకటనలో తెలిపారు. ఖానాపూర్ మండలంలోని బాధనకుర్తి గ్రామంలో గ్రామస్తులచే ఏర్పాటు చేసిన విగ్రహ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడంనగేష్ స్వర్గీయ రాథోడ్ రమేష్ కుమారులు బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ పాల్గొంటారన్నారు బీజేపీ పధాధికారులు, సీనియర్ నాయకులు, రాథోడ్ అభిమానులు పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని బాధలకుర్తి గ్రామస్తులు కోరుతున్నారు.

## బాసరలో ఘనంగా చంద్ర మౌళీశ్వర ఆలయ ప్రతిష్ట

- కుంభాభిషేక మహోత్సవం
- 12 జ్యోతిర్ లింగాలు, స్పటిక లింగం ప్రాణప్రతిష్ట చేసిన శృంగేరి పీఠాధిపతి
- పూజలు నిర్వహించిన ముథో ల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో శనివారం నుండి లలిత చంద్రమౌళీశ్వరఆల య ప్రతిష్ట కుంభాభిషేక మహో త్సవం వైభవంగా జరుగు తుంది. శృంగేరి శంకర మఠ పీఠాధి పతి జగద్గురు విధు శేఖర భారతి స్వామీజీ, ఆయన శిష్యుల ఆ ధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. 12 జ్యోతిర్ లింగాలు, స్పటిక లింగ ప్రాణ ప్రతి ష్ట చేశారు. ఈ మహోత్సవం లో ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్, నిజామా బాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పా ల్ సూర్యనారాయణ గుప్తా పా ల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం జగద్గురు విధిశేఖర భారతి స్వామీజీ ఆశీస్సులు తీ సుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.

## కలగా మిగిలిన ఖానాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**ఖానాపూర్ అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) :** గత రెండు దశాబ్దాలుగా ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రజా ప్రతినిధుల ఎమ్మెల్యేల హామీలు కలగానే మిగిలిపోయాయి ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో ఖానాపూర్ డిగ్రీ కళాశాల అంశాన్ని తీసుకొని త్వరలో ఏర్పాటు చేస్తామంటూ హామీలు ఇచ్చారు తప్ప అది అమలు చేయడంలో విఫలమయ్యారని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు ఇటీవల ప్రక్క జగిత్యాల జిల్లా ధర్మపురిలో సైతం కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ ప్రకటించడం తో ఈ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు దీనికి అన్ని పార్టీలకు చెందిన స్థానిక నాయకత్వ లోపమే కారణమని ప్రజలు బాహటంగా విమర్శిస్తున్నారు పట్టణంలో ఇప్పటికే మూడు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేశారు కానీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉసేత్తకపోవడం శోచనీయం అన్నారు ఖానా పూర్ పాత తాలూకా ఖానాపూర్ కడెం దస్తురాబాద్ పెంబి మండలాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు లేకపోవడం దీన్ని పట్టించుకున్న స్థానిక నాయకత్వంతో పాటు గెలిచిన ఎమ్మెల్యేలు సైతం పెడచవినా పెట్టడం పరిపాటుగా మారింది ఖానాపూర్ కడెం మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా పెంబి దస్తురాబాద్ మండలాల్లో జూనియర్ కళాశాలతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు ఇప్పటికైనా ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చొరవ తీసుకొని కళాశాలల ఏర్పాటుకు పూనుకోవాలని దీనికి స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిధులు ఆయా మండలాల గ్రామ పెద్దలు విద్యార్థుల పేరెంట్స్ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## దీపావళి పండుగ ప్రత్యేకత!

**మంచిర్యాలరూరల్ అక్టోబర్19(ప్రజాజ్యోతి) :** దీపం ప్రకాశించే ప్రదేశం లక్ష్మీదేవికి ఇష్టమైన ప్రదేశం కనుక అదే కాలక్రమేణా దీపావళి పండుగగా మారిందని,దీపావళి లక్ష్మీదేవికి దీపాలతో స్వాగతం పలికే సంప్రదాయంగా మారిందని ప్రజల విశ్వాసం. దీపాన్ని లక్ష్మీస్వరూపంగా భావించి పూజిం చడం హిందూ సంప్రదాయం. 'లక్ష్మి' అనే నామానికి కాంతి, శోభ, కళ, ఐశ్వర్యం అని అర్థం. దీపావళి పండుగ ముఖ్యంగా నరకాసుర వధ. శ్రీకృ ష్ణుడిని భార్య సత్యభామ సహాయంతో శ్రీకృష్ణుడు రాక్షసుడైన నరకాసురు డిని వధించి, ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించాడని భావిస్తారు. దీనితో పాటు, రామాయణంలో శ్రీరాముడు వనవాసం ముగించుకుని అయోధ్యకు తిరిగి వచ్చిన రోజుగా మరియు లక్ష్మీదేవి ఆవిర్భవించిన రోజుగా కూడా దీపా వళిని జరుపుకుంటారు. నరకాసుర వధ: భూదేవి కుమారుడైన నరకా సురుడు తన అహంకారంతో దేవతలను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేవాడు. అతని పీడ విరగడైనందుకు ప్రజలు సంతోషించి, చీకటిని పోగొట్టడానికి దీపాలు వెలిగించి, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకు న్నారు. కాలక్రమేణా ఇది దీపావళి పండుగగా మారింది. శ్రీరాముడి పునరా గమనం: శ్రీరాముడు రావణుడిని సంహరించి, సీతతో సహా అయోధ్యకు తిరిగి వచ్చిన రోజున ప్రజలు దీపాలు వెలిగించి స్వాగతం పలికారని నమ్ము తారు. లక్ష్మీదేవి ఆవిర్భావం: లక్ష్మీదేవి పాల సముద్రం నుంచి ఆవిర్భవించిన రోజు దీపావళి అని కూడా ప్రజలు భావిస్తారు.

**పాండవుల పునరాగమనం :** జూదంలో ఓడిపోయి అరణ్యవాసం, అజ్ఞాతవాసం పూర్తి చేసుకున్న పాండవులు హస్తినాపురానికి తిరిగి వచ్చిన రోజు కూడా దీపావళినే.

## అందరి ఆనందాల పండుగ

# దీపావళి

వామనుడు బలిచక్రవర్తిని పాతాళానికి తొక్కింది

త్రేతాయుగంలో శ్రీ రామచంద్ర స్వామి పట్టాభిషేకం

విక్రమార్క శకం ప్రారంభమైంది

జైనుడు సిద్ధి పొందింది ఈరోజే



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి) :** నరకచతుర్దశి, దీపావళి సందర్భంగా స్థానిక జ్యోతీ ష్యులు, వేదపండితులు శ్రీమాన్ ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ ప్రజాజ్యో తితో దీపావళి పండుగ ప్రత్యేకం దీపావళి పండగ అందరి పండుగ "తమసోమా జ్యోతిర్గమయా" అని వేద వాక్కునకు ప్రతీకగా నిలిచే పర్వ దినం. కొన్ని ప్రాంతాల్లో దీపావళి పండుగను ఐదు రోజులు, మూడు రోజులు, రెండు రోజులుగా, జరుపు కుంటారు. మన ప్రాంతానికి సంబంధించి మాత్రం, ఈ పండుగను మూడు రోజులు జరుపుకునే ఆచారం ఉంది. మొదటి రోజు నరక చతుర్దశి, రెండవ రోజు దీపావళి పండుగ, మూడవరోజు బలిపాడ్యమి, మన తెలుగువారు మాత్రం, మొదటి రెండు రోజుల ఉత్సవానికి ప్రాధాన్యత ఇస్తుంటారు. గుజరాత్ మహారాష్ట్ర ప్రజలు, ఈ పండుగను ఐదు రోజులు జరుపుకుంటారు.



**దీపావళి ప్రాశస్త్యం..** సాక్షాత్ శ్రీమన్నారాయ ణునికి, భూదేవికి జన్మించిన కుమారుడు నరకుడు, తన దుశ్చేష్టితాలచే నరకాసురునిగా ప్రసిద్ధి పొందాడు. కుమారుడు తండ్రికి తగిన వానిగా ఎదిగి ప్రసిద్ధి పొందాలని సహనం, క్షమాగుణం కలబోసి లోకైక వీరునిగా చూడాలన్న వారి ఆశలు అడియాసలే అయ్యాయి. శ్రీమన్నారాయణుడు యోగనిద్ర నుండి లేచిన సమయంలో, భూదేవి స్వామిని తన కుమారుడైన నరకునికి శక్తివంతమైన వైష్ణవాస్త్రాన్ని ప్రసాదించమని కోరగా, స్వామి మన్నించి ఆ అస్త్రాన్ని ప్రసాదించాడు. దానితో నరకుడు వరునుడి నుండి శ్వేత చత్రాన్ని అపహరించి, దేవతలకు పూజ్యమైన అదితి కుండలాలను లాక్కున్నాడు, బలగర్వంతో లోకకంతకుడిగా మారాడు. ఆ తర్వాత శ్రీకృష్ణుడు సత్యభామ సహాయంతో సుదర్శన చక్రంతో నరకాసురుడుని సంహరించాడు, ఆ ఆనందోత్సాహంతో ఆ రథంపై ధర్మ విజయం సాధించిన రోజుగా, ఈ ఆశ్వీయుజ కృష్ణ చతుర్దశిన, నరక చతుర్దశిగా జరుపుకుంటాం. నరకుని వద వలనే నరక చతుర్దశి అని పేరు వచ్చిందని, పురాణాలు తెలియజేస్తున్నాయి. నరకాసురుని వద విషయం తెలుసుకున్న జనులు, నరక చతుర్దశి తెల్లవారి సంతోషంతో దీపాలు వెలిగించి, భాణాసం చాను కాల్చి అమావాస్య చీకటిని పున్నమి జాబిలిగా మార్చారు.

అందుకే ఇది దీపావళి అయ్యిందని, పెద్దలు చెబు తుంటారు. దీపావళి అంటే దీపాల వరుస, దీనిని కౌముది ఉత్సవం అని దీపా వళిక, దివ్వెల పండుగ అని పిలుస్తుంటారు. ఈరోజు సూర్యో దయానికి ముందుగా లేచి పంచ పల్లవాలు అయిన మర్రి, మామిడి , మేడి, జువ్వి రావి ఐదు రకాల ఆకులను నీళ్లలో వేసి, ఆ నీళ్లతో స్నానం చేస్తారు, సంధ్యా సమయంలో ద్వారానికి ఇరువైపులా రావి చెట్టు, తులసి ఇలా వీలైనన్ని చోట్ల దీపాలను వెలిగిస్తారు. ఆ తర్వాత లక్ష్మీ పూజలు జరుపుకొని, బాణాసంచాను పెద్ద ఎత్తున కాలుస్తారు, ఈ దీపావళికి ముందు వర్ష ఋతువు, ముగిసి శరదృతువు ప్రారంభమవు తుంది. వర్షాకాలపు ఈ దీపావళి రోజున కాల్చే బాణాసంచా వలన, దీనిలోని గంధకంతో క్రిమి కీటకాలు నశిస్తాయి, ఇది సంప్రదాయానికి, శాస్త్రీయత అనుసంధానికి ప్రతీకగా నిలు స్తుంది, దీపావళి గురించి మరికొన్ని విశేష కథలు ఉన్నాయి. వామనావతారం ఎత్తిన శ్రీహరిచే, బలి చక్రవర్తి పాతాళానికి తొక్క బడినది ఈరోజే, ధర్మస్వరూపుడైన శ్రీరాముడు రావణ సంహారం చేసి, అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు ప్రజలంతా దీపాలతో స్వాగతం పలకగా, రామ పట్టాభిషేకం జరిగింది. ఈ రోజునే, విక్రమార్కుడు రాజ్యాభిశుక్తుడైనది, విక్రమార్క శకం మొదలైనది ఈరోజే. జైన మతస్థాపకుడైన జైనుడు, సిద్ధి పొందినది ఈ రోజేనని, చారిత్రాత్మక, ఆధ్యాత్మిక గ్రంథాల వలన తెలుస్తుంది. దీపావళి రోజున ఒరిస్సా, పశ్చిమ బెంగాల్లో """జగదాత్రి" అనే పేరుతో, కాళీ పూజను, ఉత్తర ప్రదేశ్‌లో "భారతమిలన్ "అనే పేరుతో, గుజరాత్ తమిళనాడు కేరళ రాష్ట్రాలలో "పశుపూజారి" అనే పేరుతో,ఈ పండుగ లను ఆచరిస్తారు. అంతేకాకుండా గుజరాత్ మహారాష్ట్ర వాసులకు దీపావళిని సంవత్సరాదిగా ఉగాదిగా జరుపుకుంటారు. దీపావళి నాడు వెలిగించే దీపం మనలో ఉండే ఈర్ష్యని, అసూయ, ప్రతీకారం, అన్నీ నాకే కావాలి, నేనే బాగుండాలి అనే ఆలోచన, అహంకారం , గర్వంలాంటి వాటిని తొలగిస్తుంది. దైవీ సంపదను మనలో ప్రకాశింప చేస్తుందనీ పండితులు చెబుతుంటారు. దీపావళి మరుసటి రోజు విదియ తథిని యమద్వితీయ అంటారు."భగిని హస్తభోజనం" పేరుతో ఆత్మీయ వేడుక జరుపుకుంటారు. అన్నాచెల్లెళ్ల ప్రేమ వృద్ధికి ఈ ఉత్సవం దోహదపడుతుంది. ఇక వ్యాపారస్తులు దీపాల అలంకరణలో వారి వ్యాపార సముదాయాలలో, సంస్థలలో వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో లక్ష్మీ, సరస్వతి పూజలు నిర్వహించడం పరిపాటి.

## మొక్క జొన్నతో పాటు సో యాబిన్, పత్తి కొనుగోలు కేం ద్రాలు ఏర్పాటు చేయాలి





### బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్

**ఇచ్చోడ, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం మొక్క జొన్నతో పాటు సోయా బీన్స్,పత్తి కొను గోలు కేం ద్రాలు కూడా త్వరగా ఏర్పాటు చేయాలని బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ డిమాం డ్ చేశారు. ఆదివారం ఇచ్చోడ మండలకేంద్రంలోని స్థానిక వ్య వసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన మొక్క జొన్న కొ నుగోలు కేంద్రాన్ని బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలన మీద చి త్తశుద్ధి లేని ప్రభుత్వం మాకు ఉండడం మన దురదృష్టం అ ని అన్నారు. రబీ సీజన్ వచ్చిన కూడా కొనుగోలు కేంద్రాలను ఇంకా ప్రారమంచకపోడం ఏం టని అన్నారు. రైతుల ఆదా యానికి గండి కొట్టి దళారుల క డుపు నింపుతున్న ఈ కసాయి కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరో పించారు. నాడు ఇచ్చిన హా మీలు మర్చిపోయి రెండు సం వత్సరాల కాలం కాలయాపన చేసింది అని అన్నారు. అటు ఇప్పటికీ 50% మంది రైతుల కు రుణమాఫీ కాలేదని,గత ర బీ సీజన్ రైతు భరోసా ఇప్పటి వరకు రాలేదని, వచ్చే రైతు భ రోసా కూడా రైతులకు ఇస్తారో లేదో అనే అయోమయంలో అ న్నదాతలు ఉన్నారు అని అ న్నారు. ఈ ప్రభుతానికి రైతుల మీద ప్రేమ ఉంటే గత సీజన్లో ముంచిన రైతు భరోసా, రుణ మాఫీ రైతులకు అందించి ఈ ఈసారైనా రైతులకు ఎకరాకు 15 వేలు ఇస్తారన్న హామీ నిర వే ర్చాలని అన్నారు. ఈ కార్య క్రమంలో మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు త దితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, సమృద్ధి కలగాలి

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి) :** దీపావళి పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు, అధికారులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి విజయం సాధించిన ప్రతీకగా దీపావళిని జరుపుకుంటామని, ప్రతి ఇంటిలో ఆనందం, వెలుగు నిండాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు, సమృద్ధి కలగాలని కోరు కుంటూ, టపాసులు పేల్చేటప్పుడు జాగ్ర త్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**బోథ్, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) :** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ బోథ్ రేంజ్ సౌజన్యంతో బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం బోథ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆవు పేడతో తయారుచేసిన ప్రమిదల ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగిం చని, ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఆవుపేడతో ప్రమిదలను తయా రుచేసి ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఆవు పేడతో తయారు చేసిన ప్రమిదలకు మండే స్వభావం బాగుంటుందని, ఉపయోగించిన తర్వాత మట్టిలో కలిసిపోయే స్వభావంను కలిగి ఉండ టం వలన వీటి వాడకంతో పర్యావరణానికి మేలే తప్ప ఎలాంటి కీడు లేదన్నారు. బోథ్ ప్రాంత ప్రకృతి, వన్య సంపదను, ఈ ప్రాంత జలపా తాల విశిష్టతను ప్రపంచం ముంగిట నిల్పడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ కోసం సొసైటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఇటీవలే అటవీశాఖ, బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రఖ్యాత పొచ్చేర జలపాతం వద్ద రివర్ రాఫ్టింగ్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా బోథ్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టిందని అన్నారు. భవిష్యత్తులో సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టే ప్రతి కార్యక్రమానికి తన సం పూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. అనంతరం సొసైటీ అధ్యక్షుడు షేక్ అలీ మాట్లాడుతూ బోథ్ ప్రాంతంలోని వన సంపద, ముఖ్యంగా జలపాతాల ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలపాలన్న లక్ష్యంతో సొసైటీని ఏర్పాటు చేశామని తెలిపారు. భవిష్యత్తులో సొసైటీ ఆధ్వర్యంలో పర్యావరణ హితమైన అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. వన్య ప్రాణుల సంరక్షణపై ఈ ప్రాంత విద్యా ర్థులు, రైతులు, ప్రజలలో అవగాహన కల్పిస్తామని, స్థానిక యువతకు, మహిళలకి ఉపాధి అవకాశాలు కల్పించేలా కార్యక్రమాలను చేపడతా మన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ రేంజ్ అధికారి ప్రణయ్, ఎం పీడీవో రమేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు వసంత, ఐకేపీ సిబ్బంది, సొసైటీ ఉపాధ్యక్షుడు దాసరి పురుషోత్తం, సభ్యులు అబ్దుల్ రౌవుఫ్, సాయి కుమార్, మునిగెల శ్రీధర్, నాగరాజ్, అల్లం సాయికృష్ణ, పాలేపు గణేష్, లింగంపల్లి సంతోష్, నాగరాజు, రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ వాహనదారులను అడ్డుకున్న పోలీస్

10 సైకిల్ మోటార్ల స్విజ్ ఎస్ఐ రాహుల్ గైక్వాడ్



**ఖానాపూర్ అక్టోబర్ 19(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో ఆదివారం ఎస్ ఐ రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో మైనర్ బాలబాలికల వాహన చోదకులను అడ్డుకున్నారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వాహనాలు నడపడం చట్టరీత్య నేరమని ఈ మేరకు 10 సైకిల్ మోటర్ లను సీజ్ చేసినట్టు తెలిపారు పసుపిల్లలకు వాహనాలను నడపడానికి అనుమతించిన కుటుంబ సభ్యులు సైతం నేరస్తులేనని ఎస్ఐ అన్నారు అవగాహన లేకుండా మోటార్ సైకిళు మైనర్ నడపడం వల్ల అనర్థాలతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశ ఉందని అన్నారు ఎస్పీ ఆదేశాల ప్రకారం గ్రామ పట్టణాల్లో పోలీసులు మైనర్ బాల బాలికలకు అవగాహన కల్పించడంతోపాటు తనిఖీ చేసి కేసులు వేస్తున్నామని హెచ్చరించారు


## అంధకారాన్ని జయించి వెలుగును ఇచ్చేదే దీపావళి

- ప్రతి ఇంట్లో వెలుగు, సంతోషం, శాంతి నింపాలి
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



**నిర్మల్, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాకేంద్రంలో ఈరోజు జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ప్రజలందరికి, పోలీసు అధికారులకు, సిబ్బందికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సుఖ శాంతులతో, ప్రతీ ఇంట్లో ఆనందం వెల్లి విరువాలని తెలిపారు. పోలీస్ వారు తెలిపిన సూచనలు పాటిస్తూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఆకాక్షించారు.

## ఘనంగా వర్షావాస్ ముగింపు వేడుకలు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (ప్రజాజోతి) :** నిర్మల్ పట్టణంలోని సోఫీ నగర్‌లో నిర్మల్ బుద్ధ విహార్ లో గత మూడు మాసాలుగా ఆషాడ మాసము మొదలుకొని అశ్వయుజ పౌర్ణిమ వరకు మూడు నెలలుగా కొనసాగిన వర్షవాస్ కార్యక్రమము ముగింపు ఉత్సవాన్ని ఆదివారం రోజు నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించరు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా తిమ్మాపూర్ మోక్షనందా బుద్ధ విహార్ వ్యవస్థాపకులు దమ్మ రక్షిత బంతే , ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. భగవాన్ బుద్ధుడు సూచించిన పంచశీల అష్టంగా మార్గాలను పాటించాలని తెలియజేస్తూ వర్షా వాస్ కార్యక్రమ ప్రాముఖ్యతను తెలియజేశారు. దానము శీలము నీ జీవితానికి పరిపూర్ణతను చేకూరుస్తాయని వారు ప్రవచించారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కుంటోళ్ల వెంకటస్వామి,మధుకర్ మునేశ్వర్, మురళీధర్, క్రాంతి కిరణ్, నారాయణ, గంగన్న, మధు, సాయన్న, మల్లాయి సాయిలు, సాగర్, మల్లయ్య, ప్రభాకర్ షానే, బొడ్డు లక్ష్మణ్, దేవుళ్ళ గంగాధర్, శాంతారాం జాడే, నిగులపు లింగన్న, బొబ్బిలి ప్రసాద్, మైపాల్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా మంత్రరాజం సురేష్




**ఖానాపూర్ అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్ర రాజం సురేష్ ను ఆదివారం హైదరాబాదులోని ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు రాష్ట్ర ఎన్నికలు నాంపల్లి క్రిమినల్ కోర్ట్ కాంప్లెక్స్ లో రాష్ట్ర కార్యవర్గం ఎన్నికలు జరిగాయి ఇందులో తెలంగాణ వ్యాప్తంగా బార్ అసోసియేషన్ లోని అధ్యక్షులుపాల్గొని ఓటు వినియోగించుకోన్నారు రాష్ట్ర కార్యవర్గంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ అసోసియేషన్కు చోటు దక్కడం పట్ల ఈ ప్రాంత న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు ఎన్నికైన మంత్రరాజం సురేష్ ను అభినందించారు.



# శ్రీశైలం నీటి ప్రాజెక్టుకు నీలం సంజీవరెడ్డి శంకుస్థాపన

**- నిర్వాసితులు భూములు ఇండ్లు ఆస్తులను సర్వస్వం కోల్పోయారు - దశాబ్దాలు గడిచిన నిర్వాసితుల సమస్య పరిష్కారం లేదు**






**కొల్లాపూర్ అక్టోబర్ 19 ప్రజాజ్యోతి.** శ్రీ శ్రీశైలం నిర్వాసితులు ఉద్యోగాల కోసం నష్టపరిహారాల కోసము రాష్ట్ర ముఖ్యమంత్రిని మంత్రులను ఎమ్మెల్యేలను రాష్ట్ర జల విద్యుత్ శాఖ అధికారులను కలిసిన సమయము 30 నెలలు గడుస్తున్నది, కానీ నాటి నుండి నేటి వరకు శ్రీశైలం నిర్వాసితుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం. ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రజాప్రతినిధులుగా నిలబడే వారు మా ఓట్లు కావాలి అని మమ్ములను అడిగినప్పుడు శ్రీశైల నిర్వాసితుల సమస్యలు గుర్తుకు రావా మాకు ఒక రోజు వస్తుంది ఆ రోజు కొరకు మేము చూస్తున్నాం. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో శ్రీశైలం నిర్వాసితులకు జరిగిన అన్యాయం పైన వివరించి మాకు న్యాయం జరిగే విధంగా నాయకుని పై అడుగులు వేద్దామని శ్రీశైల నిర్వాసితులు ఏకతటిగా ఒకటిగా ఉన్నారు అని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు,శ్రీశైలం నిర్వాసితుల శాశ్వత ఉద్యోగాల కోసం.30 నెలలు గడిచిన నష్టపరిహారం లేదు.కళ్ళల్లో వత్తులు వేసుకొని ఎదురు చూస్తున్న శ్రీశైలం నిర్వాసితులు. శ్రీశైలం విద్యుత్తు ప్రాజెక్టు నీటిముంపు నిర్వాసితుల జీవో. ఎం. ఎస్. నెంబర్. 98 జీవో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.15-04-1986 మరియు జీ.వో.ఎం.ఎస్. నెంబరు 68. తేదీన మహబూబ్నగర్ జిల్లా నిర్వాసితుల కు కొంతమందికి మాత్రమే ఉద్యోగ భద్రతలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించారు, 17-05-2014. ప్రకారము శ్రీశైలం నిర్వాసితులకు ఉద్యోగులు 2000 మంది జాబితా ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అప్రూవల్ చేయాలని నిర్వాసితులు రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం లోని మేనేజర్ ఇరిగేషన్ మీడియం ఇరిగేషన్ శాఖలో పాటు తెలంగాణ జాడెన్కో పవర్ ప్రాజెక్టులలో మరియు రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖలలో శ్రీశైలం విద్యుత్ ప్రాజెక్ట్ నీటి ముంపు నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని నిర్వాసితులు లిఖితపూర్వకంగా అధికారులకు వినతిపత్రం సమర్పించుకున్నారు. మూడు నియోజకవర్గాల శ్రీశైలం నిర్వాసితులు మొత్తం సంఖ్య 200 మంది ఉన్నారు, ఆనాటి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉన్నప్పుడు వనపర్తి నియోజకవర్గం. కొల్లాపూర్ నియోజక వర్గం. అల్లంపూర్ నియోజకవర్గం. 67 గ్రామాలు.భూముల ఇల్లు సర్వస్వం కోల్పోయారు, శ్రీశైలం నిర్వాసితులు సర్వస్వం కోల్పోయినందుకు ఆనాటి ప్రభుత్వ హాయములో 1986 సంవత్సరంలో 98 జీవో ప్రకారంగా ఉద్యోగాలు ఇస్తామని చెప్పి 98 జీవోను15-04-1986 సంవత్సరంలో ప్రవేశపెట్టి. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు సీమా ఆంధ్రుల పెత్తనం ఉండడం వలన ఉద్యోగాలు భారీగా సీమా ఆంధ్ర వాళ్ళు తీసుకువెళ్లారు, 1993 సంవత్సరంలో శ్రీశైలం నిర్వాసితులు హైకోర్టు సుప్రీంకోర్టులను ఆశ్రమిస్తే కేవలం జిల్లాలో 105 మందిని గుర్తించినారు. వారిని మాత్రము ఉద్యోగాలలో తీసుకున్నారు. అనంతరం ఆనాటి ప్రభుత్వం 2012 సంవత్సరంలో శ్రీశైలం నిర్వాసితులను మళ్లీ 95 మందిని ప్రభుత్వం ఎంపిక చేసి నిర్వాసితులకు ఔట్సోర్సింగ్ కింద లస్కర్ ఉద్యోగాలు ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో మహబూబ్నగర్ జిల్లా ఉన్నప్పుడు కర్నూలు జిల్లాకు చెందిన నిర్వాసితులకు మాత్రం 2007. ఒకసారి రెండవ సారి 60 మందికి పైగా ఉద్యోగాలు ఇచ్చిన ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఆనాడే మహబూబ్నగర్ జిల్లా నిర్వాసితులకు పక్షవాతం గా వ్యవహరించిన ఆనాటి ప్రభుత్వం. ఆనాటి నుండి ఈరోజు వరకు మహబూబ్నగర్ జిల్లా నిర్వాసితులు ఎన్ని ఉద్యమాలు చేసి ఫలితం లేకుండా ఉన్నది. అని కోర్టులకు వెళ్లిన హైకోర్టు సుప్రీంకోర్టు నిర్వాసితులకు అనుకూలంగా జడ్జిమెంట్ చెప్పినది. కానీ నాటినుండి నేటి వరకు ప్రభుత్వం మారిన పాలకవర్గాలు మారిన ఏ నాథుడు పట్టించుకున్న పాపాన లేదు. ఇప్పుడు ఉన్న తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరుసార్లు కొల్లాపూర్ నియోజక వర్గాన్ని పరిపాలించిన 98 జీవో నిర్వాసితుల సమస్యలు ఆయనకు మొత్తం పూర్తిగా తెలుసు. అయినా 98 జీవో ఉద్యోగాలను ఎందుకు ఇస్తలేరని రాష్ట్ర ప్రభుత్వంపై నిర్వాసితులు ఆవేదనలు వ్యక్తం చేశారు, జీవో ప్రకారం మేజర్ ఇరిగేషన్ మరియు ఇరిగేషన్ పవర్ ప్రాజెక్ట్.జెన్కో. శాఖలో జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ నుండి అటెండర్ వాచ్మెన్ ఉద్యోగాలు తెలంగాణ రాష్ట్రంలో ఉంటే, ఉద్యోగాలలో 50% రిజర్వేషన్ ప్రకారంగా నిర్వాసితులకు ఇవ్వవలసి ఉద్యోగాలను రాష్ట్రంలో ఉండగా 2000 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఎందుకు ఇస్తలేరని నిర్వాసితులు రాష్ట్ర ప్రభుత్వం పై ధ్వజమెత్తారు, గతంలో నిర్వాసితులను 105 మందిని మరియు 95 మంది ఉద్యోగ విధుల్లోకి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నారు. కానీ, జేనేకో. పవర్ ప్రాజెక్టులలో కేవలం ఒక్కరికి మాత్రమే ఉద్యోగం ఇచ్చారు. మరి ఇట్టి విషయం పైన మళ్లీ నిర్వాసితులు రాష్ట్ర ప్రభుత్వానికి అప్పీల్ చేసుకోగా ప్రభుత్వాలు చెప్పిన విషయము. ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆర్డర్ తో జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు సూపర్డెంట్ ఇంజనీరింగ్ లతో కూడిన త్రీ సభ్య కమిటీ ద్వారా తేదీ 13-12-2013 సంవత్సరం వరకు దరఖాస్తు చేసుకున్న నిర్వాసితుల నిరుద్యోగులు దాదాపు రెండు వేల మంది ఉంటారని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించినది, ఆ తర్వాత మళ్లీ ప్రభుత్వము నిర్వాసితులపైన ప్రాసెస్ మొదలుపెట్టి సీనియార్టీ ప్రకారంగా ఫైల్ తయారు చేయండి అని రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసి. నిర్వాసితుల ఫైలు నెంబరు ఎ2/1543/2012. తేదీ వరకు సమకూర్చారు. తరువాత తేదీ 20-01-2014. సంవత్సరము శ్రీశైలం నిర్వాసితులు ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇరిగేషన్ ప్రభుత్వం వారికి అప్రూవల్ కొరకు అప్లికేషన్ను ప్రభుత్వానికి సమర్పించుకున్నారు. అయినా ఏమి ప్రయోజనం లేదు మళ్లీ కొంతకాలం తర్వాత ప్రభుత్వము నిర్వాసితులకు అవకాశం గా అప్లై చేసుకోండి అని విషయం తెలుపగా మళ్లీ అప్లై చేశాను. కానీ ప్రభుత్వ ప్రాసెస్ కాళీ లిస్టులో కొంతమంది పుట్టిన తేదీ లేదని అవార్డు కాఫీ తండ్రి పేరు మీనా లేదని ప్రభుత్వం వివరించారు మళ్లీ అర్జీదారులను రాష్ట్ర ప్రభుత్వము రిప్లై పంపమని తెలియపరచినది. అట్టి లిస్టు మెమో నెంబరు 1672/ఆర్. ఎ2/2014.1. తేదీ 12-032014లో మళ్లీ ప్రాసెస్ మొదలుపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం. మళ్లీ ప్రభుత్వానికి నిర్వాసితులు ఆర్డర్ కాపీలతో తల్లిదండ్రుల పేర్ల మీద ఉన్న కాపీలతో జమపరిచి అధికారులకు శ్రీశైలం నిర్వాసితులు లిఖిత పూర్వకంగా సమర్పించుకున్నారు, అనంతరం నాటి నుండి నేటి వరకు 30 నెలలు గడుస్తున్న. నిర్వాసితులకు న్యాయం జరగలేదని రాష్ట్ర ప్రభుత్వంపై నిర్వాసితులు ఆవేదనలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో. మూడు తాలూకాల నుండి నిర్వాసితుల కమిటీ మెంబర్లను ఎన్నుకోవడం, కొల్లాపూర్ తాలూకా నుండి. కమిటీ మెంబర్లుగా, మంచాలకట్ట బాలయ్య.బెక్కం కాంతయ్య. పెద్ద మారు శ్రీనివాసులు. కొప్పునూరు కాశన్న. జటప్రోల్ షబ్బీర్. చెల్లపాడు చిన్న నరసింహ. వనపర్తి తాలూకా నుండి గుమ్మడం పురుషోత్తం. గుమ్మడం మహేష్. యాపట్ల దామోదర్. పెంచికలపాడు కురుమూర్తి. గుమ్మడం హరి కుమార్ రెడ్డి. అల్లంపూర్ తాలూకా నుండి. ఉండవెల్లి ఎం కృష్ణ. బైరంపల్లి శ్రీనివాసులు. గుందిమల్ల ఆనందు. క్యాతూర్ రామకృష్ణ. మారమునగాల డాక్టర్ రఫీక్. పల్లెపాడు అనిల్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి పాలమూరులో బీజేపీ బలోపేతమే లక్ష్యం

- మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్
- నాగర్ కర్నూల్ జిల్లాలో కాషాయ జెండా ఎగరడం ఖాయం
- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ చారి



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 19( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాబోయే రోజుల్లో ఉమ్మడి జిల్లా పాలమూరులో బిజెపి జెండా ఎగరడం ఖాయామని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా బిజినాపల్లి మండల కేంద్రంలో వివిధ పార్టీల కెళ్ళి మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్, దిలీపాచారి, సోలంకి శ్రీనివాస్ సమక్షంలో యువత భారతీయ జనతా పార్టీలో దాదాపు 60 మందికి పైగా చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ వివిధ పార్టీల కెళ్ళి వచ్చిన వారికి బిజెపి పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాలతో పాటు రెండు పార్లమెంట్ సెగ్మెంట్లలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని ఆయన జోష్యా%శీ% చెప్పారు. రాబోయే లోకల్ ఎన్నికల్లో కూడా బిజెపి జెడ్పిటిసి ఎంపిటి స్థానాలతో పాటు పెద్ద ఎత్తున సర్పంచ్ స్థానాలకు కైవాసం చేసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా దిలీపాచారి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నాగర్కర్నూల్ గడ్డలో కూడా బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీలో యువత చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్, ఓబీసీ కార్యవర్గ సభ్యులు మల్లెకేడి లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి, జిల్లా కార్యదర్శి చంద్రకళ, బిజినపల్లి మండల అధ్యక్షులు శ్రీరాములు, మండల ప్రధాన కార్యదర్శి జాజాల అంజి, మండల ఓబీసీ అధ్యక్షుడు దాసర్ల తిరుపతయ్య, మండల యువ నాయకులు సంతోష్ కుమార్, భూషయ్య, నారాయణ చారి దోమ తిరుపతిరెడ్డి సుధాకర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, ఇండ్ల మహేష్, శేఖర్, మనోహర్, పవన్, కృష్ణ, నరసింహ, పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

- దీపావళి పండగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జాగ్రత్తగా జరుపుకోవాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 19( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ప్రజల జీవితాల్లో దీపావళి పండగ కోటికాంతులు నింపాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. దీపావళి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... చీకటి నుంచి వెలుగులోకి... చెడుపైన మంచి... దుష్టశక్తులపైన దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ పండగను ఆనందోత్సాహాలతో కుటుంబసభ్యుల మధ్య జరుపుకోవాలని కోరారు. పండగ సందర్భంగా బాణాసంచా కాల్చే సమయంలో అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండగను ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలందరికీ, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలిగి ప్రతి ఇంటా కోటి ఆనంద దీపాలు వెలగాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకాంక్షించారు.

## మానవత్వం చాటుకున్న మున్సిపల్ చైర్మన్ భర్త సూరి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 19:** అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి శాంతినగర్ మున్సిపాలిటీ కేంద్రంలోని తొమ్మిదవ వార్డుకు చెందిన గొల్ల లక్ష్మీదేవి ఆదివారంరోజు లోబీపీ వచ్చి నిస్సహాయ స్థితిలో పడి ఉండగా చలించిన శాంతినగర్ మున్సిపల్ చైర్మన్ కర్ణ భర్త సూరి 108కు సమాచారం అందించి మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి మానవత్వం చాటుకున్నారు.సూరి చేసిన పనికి ప్రజలు హర్షం వ్యక్తం చేసి సంతోషించారు.



## కృష్ణానది తీర ప్రాంతాలలో అలీవివలలూ
## విచ్చలవిడిగా దళారుల దందా, ఆలీవి మపీయకు అంతులేదు

**- నిద్రమత్తులో ఉన్న మృత్య శాఖ అధికార యంత్రాంగం - నాలుగు నెలలలోనే దళారుల ఆదాయం 100 కోట్లు**





**కొల్లాపూర్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి.** కృష్ణా నది తీర ప్రాంతాల్లో 52. గ్రామాలలో అలవి వలలు విచ్చలవిడిగా నడుస్తూ ఉంటాయి. నాలుగు నెలలకు ఒకసారి ఆంధ్ర వైజాగ్ నుండి దళారులు వచ్చి గ్రామాలలో అలివి పట్టు వలలో కొనుగోలు చేస్తారు. ఇలా జరిగేది సంవత్సరములో నాలుగు నెలలు మాత్రమే, దళారుల దందా జరుగుతుంది. అలివి వలలు గ్రామాలలో కొనసాగుతాయి.అయితే ఆంధ్ర వైజాగ్ యజమానుల నుండి,నాలుగు నెలలకు వచ్చే ఆదాయము 100 కోట్లు. ఇలా గ్రామాలలో ఆలీవి వలలు 40 సంవత్సరాలుగా కృష్ణ తీరా ప్రాంతాలలో ఉన్న గ్రామ దళారులకు కొనసాగుతూనే ఉన్నది.అలివి వలలను సముద్రలో వేసి చేపలు పట్టుకుంటున్న మాఫియా దళారులు, ఈబిజినెస్ ఎప్పుడు జరుగుతుంది అంటే నవంబర్ నెల నుండి ఫిబ్రవరి నెల వరకు విచ్చలవిడిగా నడుస్తాయి. బడే దళారులు. చిన్న దళారులు. గ్రామాలలో బేరాలు ఆంధ్ర వైజాగ్ యజమానుల దగ్గర కుదిరించుకుంటారు. అలీవివలలు గ్రామ సమీపంలో ఉన్న సముద్ర తీరమున నాలుగు మాసాలలో విచ్చలవిడిగా నడుస్తూ ఉంటాయి. పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం మంచాల కట్ట గ్రామాలలో. మరియు కొల్లాపూర్ మండలం సోమశిల అమరగిరి ప్రాంతాలలో, ఎక్కువగా కొనసాగుతాయి.ఇలా అలీవిలాగే గ్రామాలు నియోజకవర్గంలో చాలా ఉన్నాయి. ఇందులో భాగంగా గ్రామంలో నుండి 25 మందికి ఒక బ్యాచిగా ఏర్పడి, అలివివలను లాగుతారు. ఇది గతంలో జరిగినది, కానీ ఇప్పుడు మాత్రం ఆంధ్ర వైజాగ్ యజమానులు,తెలంగాణకువచ్చి గ్రామాలలో లక్షలకు లక్షలు పెట్టి అలీవివలలా పట్లను కొనుక్కుంటారు. అలాగే ఇప్పుడు ఆంధ్ర వైజాగ్ యాజమాన్యం వారికి గ్రామాలలో ఉన్న చిన్న దళారులు లక్షలకు అమ్ముకుంటున్నారు.గ్రామంలో 25 మంది చొప్పున ఒక బ్యాచ్ ఏర్పడి.అదేవిధంగా గ్రామానికి,20 గ్రూపులుగా ఉంటారు, ఒక గ్రూపు వారి అలీవి పట్టు ధర వచ్చేసి. ఐదు లేక 10 లక్షలకు వైజాగ్ యాజమాన్యానికి అమ్ముకుంటారు, అలా గ్రామంలో 20 గ్రూపులగా ఉన్న మంది అలివి పట్లను అమ్ముకుంటారు. అన్ని గ్రూపులు కలిసి అమ్మిన రూపాయలు మొత్తం 100 లక్షల దాక అంటే ఒక కోటి ఇలా ఒక్క గ్రామానికి మాత్రమే 100 లక్షల ఆదాయం ఉంటుంది. మరి 50 గ్రామాల ఆదాయం ఎంత ఉంటుందో ఆలోచించండి కొల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న 52 గ్రామాలలో నాలుగు నెలల లోనే వస్తున్న ఆదాయము,100 కోట్లు. ఇలా ప్రతిపి ప్రతి సంవత్సరము ప్రతి గ్రామంలో దళారులు ఆలీవిలాను,ప్రతిసంవత్సరముఅమ్ముకుంటవానే ఉంటారు. ఇది గ్రామ స్థానికుల దళారి వారికి కొత్త కాదు. ప్రభుత్వ అధికార యంత్రాంగానికి కొత్త కాదు. సముద్రంలో అలీవిలు గుంజుతున్నారు అన్న విషయాన్ని గ్రామంలో ఉన్నవారు మృత్య శాఖ అధికారులకు తెలిపినచో అధికారులు వచ్చి అలివివ లను తీసుకువెళ్తారు,కానీ మరుసటి రోజున మళ్లీ యధావిధిగా కొనసాగుతూ ఉంటాయి.అంటే ఇక్కడ, అధికారులకు గ్రామంలో ఉన్న దళారుల సహకారం ఉంటుంది.ఎందుకంటే రాజకీయ నాయకుల అండదండలు గ్రామ దళారులకు ఉంటుంది కాబట్టి జిల్లా మత్స్యశాఖ అధికారులకు దళారులు ముడుపులు.చెల్లించి,వలలను ఊరు పొలిమేర దాటకుండా చూసుకుంటారు. గ్రామంలో అలివి వలలు లేని వారు చాలామంది ఉన్నారు,జాలర్లకు జీవన ఆధారానికి దూరమవుతున్న చేపలు. ఎందుకంటే సముద్రంలో అలివి వల వేస్తే అగ్గిపుల్లతో సహా బయటికి వస్తుంది. కాబట్టి చిన్న చేప ఎదుగుదల ఉన్న లేకుండా మాయమైపోతుంది. సముద్రంలో అలివిలు వేసే వలలో చిన్న చాపలు చిక్కుకొని బయటికి వస్తున్నా యి అందువలన పెద్ద చాపలు జాలర్లకు సముద్రంలో దొరకటం లేదు, అందువలన చేపలు పట్టే వారికి కుటుంబ జీవన ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీవన ఉపాధి లేక వలస బాట పయనం కడుతున్న జాలర్లు.ప్రభుత్వాలు మారిన.మంత్రులు మారినా.ఎమ్మెల్యేలు మారినా.చేపలు పట్టే జాలర్లు బ్రతుకు మారలేదు. 1998 సంవత్సరం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హాయములో నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా.ప్రతి పల్లెలో చేపలు పట్టే జాలర్లకు వలలు చాపల పుట్టి క్రాప్ లో సొసైటీ క్రిందా లోనుగా ఇచ్చి గ్రామాలలో చేపలు పట్టేవారికి జీవన ఉపాధి కల్పించారు. గ్రామాలలో తెల్లవారుజామున 5 గంటలకు లేచి చేపలు పుట్టి వేసుకొని ముద్రణలోకి వెళ్లి చేపలు పట్టేవారు.తిరిగి ఎనిమిది గంటల సమయానికి సముద్రం నుండి బయటకు వచ్చేవారు వచ్చిన తర్వాత మండల కేంద్రంలో ఉన్న చాపల కేంద్ర యజమానికి అమ్మేవారు. ఇలా గతంలో ఉండేది. ఇప్పుడు దళారుల దందాలు విచ్చలవిడిగా గ్రామాలలో నడుస్తున్నాయి అని గ్రామ ప్రజలు ప్రభుత్వానికి ఆవేదనలు వ్యక్తం చేశారు.

## గురుకుల పాఠశాలాలకు కొమరం భీమ్‌గా పేరు మార్చాలి

**- రజాకార్ల నుండి తెలంగాణ విముక్తి కోసం పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన వీరుడు కొమరం భీమ్**

**- వనపర్తి హిందూ వాహిని శాఖ**



**వనపర్తి టౌన్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలు అర్పించిన యోధుడు కొమరం భీమ్ అని అలాంటి ధైర్య సాహసాలు కలిగిన మహోన్నత వ్యక్తుల పేర్లు చరిత్రలో నిలిచిపోయేలా గురుకుల పాఠశాలాలకు కొమరం భీమ్ గురుకులాలుగా గా పేరు మార్చాలనీ హిందూవాహిని ఉమ్మడి పాలమూరు విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్ అన్నారు. ఆదివారం హిందూ వాహిని ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోనీ శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో హిందూవాహిని ఉమ్మడి పాలమూరు విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో ఆదివాసీల హక్కుల కోసం జరిగిన పోరాటాలు చారిత్రాత్మకమైనవనీ అన్నారు. ఆదివాసీలపై నిజాం నవాబులు చేసిన దోపిడీ, దౌర్జన్యాలను వ్యతిరేకిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించి'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిపోయూడనీ ఆయన తెలిపారు. 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడనీ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలు అర్పించిన యోధుడు మన కొమరం భీమ్ అలాంటి ధైర్య సాహసాలు కలిగిన మహోన్నత వ్యక్తుల పేర్లు చరిత్రలో నిలిచిపోవాలన్నారు. వారి త్యాగాలను స్మరించుకోవాలన్న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పౌరుడికి తెలియాలంటే గిరిజన గురుకులాల పాఠశాలల పేర్లపై కొమరం భీం గురుకుల పాఠశాల గా మార్చి వారి త్యాగ ఫలితాలను పాఠ్యాంశాలలో చేర్చి నేటి భావితరాలకు అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హిందూ వాహిని జిల్లా శాఖ తరుపున డిమాండ్ చేశారు. కొమరం భీమ్ పేరు గనక పెట్టకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున హిందూ వాహిని ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్, కో కన్వీనర్ శ్రీకాంత్, నవీన్, శరత్, రాఘవేంద్ర రెడ్డి తదితర హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన చల్లా ధర్మారెడ్డి



**పరకాల, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి) :** బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తల్లి రేగూరి రంగమ్మ ఇటీవలే మృతిచెందగా ఆదివారం వారి దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బావిని పూడ్చి స్థలాన్ని ఆక్రమించిన వారిపై గ్రామ ప్రజల ఫిర్యాదు..

- పట్టించుకోని అధికారులపై జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి
- ప్రజా సంఘాల డిమాండ్..




ప్రజాజ్యోతి
14 Oct 2025 - Page 5
మంచినీటి బావిని పూడ్చిన వారిపైన చర్యలు తీసుకోవాలి
ఎంపీడీవో, గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందించిన గ్రామస్తులు

**పర్వతగిరి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం సోమరం గ్రామంలో పూడ్చిన బావి స్థలాన్ని ప్రజాసంఘాల నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కోకన్వీనర్ జంగిలి భాస్కర్ ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ సోమరం గ్రామంలో ప్రభుత్వ మంచినీటి బావిని పూడ్చి అట్టి స్థలాన్ని ఆక్రమించిన వారిపై ఈనెల 12వ తేదీన గ్రామ,మండల అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై సంబంధిత జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాల క్రితం సోమరం గ్రామంలో ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం( సర్కార్) బావి తవ్వించి ఇట్టి బావిని ఏడు గోలల లోతు రాతి కట్టడంతో నిర్మించడమే కాకుండా ఆ బావి చుట్టూ ఏడూ గజాల వెడల్పుతో ప్లాట్ ఫామ్ నిర్మించడం జరిగింది. ఆ బావిలో మంచి నీటితో ప్రజలు దాహం తీర్చుకునేవారని వారు అన్నారు. గతంలో కూడా ఈ బావిని పూడ్చిన వారిపై గ్రామస్తులు అప్పటి అధికారులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన ప్రభుత్వ అధికారులు వెంటనే ఇదే స్థలములో యధావిధిగా బావిని నిర్మించినారని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ బావిని పుడ్చి స్థలాన్ని ఆక్రమించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వ సెలవు రోజున ఇట్టి బావిని పూడ్చి అట్టి స్థలాన్ని ఆక్రమించిన వారిపై గ్రామస్తులు ఫిర్యాది చేసి రోజులు గడుస్తున్న ఇంతవరకు అధికారులు వారిపై ఎలాంటి చట్టరీత్యా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్న అధికారులపై ప్రభుత్వ బావి పూడ్చి స్థలాన్ని ఆక్రమించిన వారిని గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ అధికారులకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మంద రవి, తాటికాయల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేడల ఆన్వికి "నాట్య మయూరి" అవార్డు



**వరంగల్ సిటీ, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి) :** ఆలిండియా డ్యాన్స్ అండ్ మ్యూజిక్ ఫెస్టివల్ కాంపిటీషన్‌లో వరంగల్ నగరంలోని రంగశాయిపేటకు చెందిన కేడల ఆన్విని ప్రతిష్టాత్మక "నాట్య మయూరి" అవార్డు వరించింది. నృత్యాలయ నాటక కళా సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించిన పోటీల్లో ఆన్వి నృత్య ప్రదర్శన ఇచ్చి నాట్య గురువుల ప్రశంసలందుకున్నారు. ఈ పోటీల్లో ఆన్వి తన నాట్య గురువు ఎ.శివకుమార్‌తో పాటుగా, తన తల్లిదండ్రులు కేడల అశ్విన్ డాక్టర్ అనూషతో కలిసి ఈ అవార్డును అందుకున్నారు. ఖిలా వరంగల్ పీఏసీఎస్ ఛైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మల మనుమరాలైన కేడల ఆన్వి "నాట్య మయూరి" అవార్డు అందుకున్న సందర్భంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సరిత, టీచర్లతోపాటు, మున్నూరుకాపు సంఘం, ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు.

## రాష్ట్ర స్థాయి బృందగీతాల పోటీల్లో ఓరుగల్లుకు ప్రథమ బహుమతి



**వరంగల్ సిటీ, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ కూకట్పల్లిలోని పిఎస్ఎం హై స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జాతీయ బృంద గీతాల పోటీలలో బివిపి ఓరుగల్లు శాఖ రూరల్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించినట్లు కార్యదర్శి కే.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 30 పాఠశాలలో అర్బన్, రూరల్ కలిపి పాల్గొన్న పోటీలలో వరంగల్ నాగార్జున ప్రైమ్ స్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతి పొందారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో ప్రముఖ గాయకుడు టీ శరత్చంద్ర, బివిపి రీజినల్ సహాయ కార్యదర్శి ఈడీ నాగరాజు, రాష్ట్ర బాధ్యులు నాగేశ్వర్ గుప్తా, శివరామ కృష్ణ, సదాశివరెడ్డి చేతుల మీదుగా మొమెంటోలు, సర్టిఫికెట్లు అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్నందుకు గాను, విద్యార్థుల పాఠశాల కరస్పాండెంట్ ఏ వెంకటేశ్వర్లు, బివిపి అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్, కోశాధికారి బి.వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు గోవిందరాజులు, అగర్వాల్, జాయింట్ సెక్రెటరీ సంతోష్ రెడ్డి, కన్వీనర్ సభ్యులు వసంత రామారావు, వివేకానంద ప్రసాద్, జైపాల్ రెడ్డి, దామోదర్, కమల మనోహర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పార్టీలు మార్చే వ్యక్తి వెంకన్న కాదు

# వెంకన్నపై అనుచిత వ్యాఖ్యలు ఆపాలి!

- దేవస్థానం అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలోనే జరిగింది - బిఆర్ఎస్ నాయకులు ఏకు సుభాష్, బొచ్చు వాసు



**పరకాల, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణానికి చెందిన ప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిందని ఆ అభివృద్ధిని ఎవరు కాదన లేరని బిఆర్ఎస్ నాయకులు ఏకు సుభాష్, బొచ్చు వాసు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆలయ అభివృద్ధిలో నాలుగు పర్యాయాలు చైర్మన్ గా పని చేసి, భక్తుల మన్ననలు పొందిన వ్యక్తి. తాజాగా ఆలయానికి సంబంధించిన భూమి వ్యవహారాన్ని రాజకీయం చేస్తూ కొందరు వాస్తవాలు తెలియకపోయినా మాట్లాడే ధోరణిని ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుత చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు ఆలయ అభివృద్ధిలో తమ పాత్రను వివరించకుండా, గత చైర్మన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం. బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు, ఆలయ అభివృద్ధిలో భాగంగా గందె వెంకటేశ్వర్లు చేసిన సేవలు పరకాల ప్రజల అందరికీ తెలుసు. ఆయన హయాంలో ఆలయ ఆదాయం గణనీయంగా పెరిగిందని, ఆర్థికంగా గుడి దృఢంగా నిలబడిన విషయం దేవస్థానం రికార్డుల్లో స్పష్టంగా ఉంది. ప్రస్తుతం గుడికి మీరు ఎంత సహాయం చేశారో, గందె వెంకటేశ్వర్లు కుటుంబం ఎంత సేవచేసారో గుడి రికార్డులు చెబుతాయి. ఆలయానికి తోడ్పాటు ఎవరిది అనేది పత్రికా ప్రకటనలకోసం కాదు, రికార్డులు ఒకసారి పరిశీలించుకోవాలని ప్రస్తుత చైర్మన్ రాజేశ్వరరావును సూటిగా ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం పార్టీలను మార్చే వ్యక్తి వెంకటేశ్వర్లు కాదు. నోరు జాగ్రత్తగా ఉపయోగించాలని, దేవాలయ అభివృద్ధిలో భాగస్వాములపై తక్కువ మాట్లాడటం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని, చిల్లర వ్యాఖ్యల ద్వారా మీ గౌరవాన్ని కోల్పోకూడదని హెచ్చరించారు.

# జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి





- పులిగిల్లలో ఇంటింటికి త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథ ప్రచారం
- ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యులు

**నడికూడ అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా నడికూడ మండలం పులిగిల్ల గ్రామంలో దీపావళి పండగ సందర్భంగా ప్రతి ఇంట్లో జ్ఞాన జ్యోతి వెలుగులు వెలగాలని ఉద్దేశంతో విస్తృతంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహిస్తున్నట్లు త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకొని ఆదివారం మండలంలోని పులిగిల్ల గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలను ఇంటింటికి జ్ఞాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందు జ్ఞాన వేదిక అధ్యక్షులు దీపావళి గురించి మాట్లాడుతూ, గురువు తన జ్ఞానాగ్ని తోటి శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తారని తెలిపారు. దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలని అలాగే శరీరం బయట అంతట విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తికి గుర్తింపుగా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. మనం నివసించే ఇల్లును మానవ శరీరంతో పోలిస్తే ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్నికి గుర్తు అని ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉంటుందన్నారు. ఇదే దీపాలు వెలిగించే దీపావళి పండుగలోని నిజమైన రహస్యమని అర్థం తెలుసుకొని ఆచరిస్తే అది జ్ఞాన సాంప్రదాయంగా మారుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి సభ్యులు సతీష్ చారి, రమేష్ చారి, కుమారస్వామి, గోపికృష్ణ, రామస్వామి, రాహుల్ చారి, శ్రావణ్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, జ్యోతి, సరిత, చంద్రమ్మ, ప్రియాంక, పద్మ, సుమలత, దివ్య, ఆశ్రిత, అద్వితీయ, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# కాన్షీరామ్ పోరాట స్ఫూర్తి బిసి రిజర్వేషన్ల పెంపు సాధనకు మార్గదర్శకం


ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు




**ఎల్కతుర్తి 19 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సబ్బండ వర్గాలు బీసీ ప్రజల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంపుదల డిమాండ్ తో అన్ని వర్గాల ప్రజలు ఉమ్మడిగా చేస్తున్న పోరాటాలు సుదీర్ఘకాలం కొనసాగి పార్లమెంటును స్తంభించే వరకు ఈ ప్రజా పోరాటం కొనసాగాలని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు అన్నారు ఆనాడు మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయడం కోసం మాన్యశ్రీ కాన్సీరామ్ దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్మించి 48 రోజులపాటు ఢిల్లీ కేంద్రంగా మండల కమిషన్ సిఫార్సులు అమలు చేస్తారా లేదా ప్రధాని పీఠాన్ని ఖాళీ చేస్తారా అని నినదిస్తూ గర్జిస్తూ పార్లమెంటును స్తంభింప చేసేంతవరకు పోరాటం చేసి బీసీ రిజర్వేషన్లు అమలు చేయించారు అని అన్నారు ఈ స్ఫూర్తితోనే తెలంగాణలో సబ్బండ వర్గాలు ఉమ్మడిగా ప్రజా ఐక్య ఉద్యమాలు పార్లమెంటును స్తంభింపచేసేంతవరకు కొనసాగాలన్నారు అన్ని రాజకీయ పార్టీల స్వార్థపూరిత కుట్రలను బీసీ ప్రజలు గమనించాలన్నారు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ప్రక్రియ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ చట్టం చేసి దీనికి రాజ్యాంగ రక్షణ కల్పించాలన్నారు బీసీలకు పెంచిన రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో అమలు జరిగేలా పకడ్బందీ చట్టం చేయాలన్నారు దీనికోసం అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు సబ్బండ వర్గాలు ఉమ్మడి ఐక్య ఉద్యమాలు చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి లక్ష్యాన్ని సాధించేలా ఉద్యమాలు కొనసాగించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

# దీపావళి పండుగ సమయంలో ముందస్తు జాగ్రత్తలు, ప్రమాద నివారణ చర్యలు

## 108- ఈఎంఎస్, (ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్)




**పర్వతగిరి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) :** దీపావళి పర్వదిన సందర్భముగా తెలంగాణ రాష్ట్ర పౌరులందరికీ (ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్) పర్వతగిరి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు. దీపావళి పండుగను దేశం మొత్తం చాలా సంతోషాల మధ్య ఆనందముగా జరుపుకుంటారు, ఇంకా దీపావళి రోజున దేశం అంత ప్రకాశిస్తుంది కాబట్టి దీపావళిని కాంతి పండుగ అంటారు. కానీ ఈ కాంతి పండుగ కొన్నిసార్లు మన నిర్లక్షం, అజాగ్రత్త వలన మనకు చీకటిగా మారే ప్రమాదం వుంది. అత్యవసర కేసులు వాహనసంబంధితగాయాలు, వాహనేతర గాయాలు, కాలినగాయాలు మరియు విషపూరిత/విషశాస్త్ర సంబంధిత అత్యవసరకేసులు ప్రధానముగా పెరిగే అవకాశంవుంది. రోడ్డు ప్రమాదాలు కేవలం మద్యం సేవించి వాహనాలు నడపడం వలన మాత్రమే జరుగుతున్నాయి. వాహనేతరగాయాలకేసులు శారీరకదాడులు, విద్యుత్ షాక్ లు జరుగుతుంటాయి. కాలిన గాయాలు మరియు విషపూరితత/విషశాస్త్ర సంబంధితకేసులు పటాకులు సరైనవిధంగా నిర్వహించకపోవడం వల్ల అలెర్జీ కేసులసంఖ్యకూడా పెరిగే అవకాశం ఉంది. జాగ్రత్త, అవగాహన మరియు ముందస్తు ప్రణాళికతో ప్రతి ఒక్కరికీ సురక్షితమైనమరియు ఆనందకరమైన దీపావళిని కల్పించవచ్చు. శ్వాససంబంధిత సమస్యలు, ఆస్తమాలేదాగుండె వ్యాధులు ఉన్న వ్యక్తులపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఉబ్బసం వంటి శ్వాససమస్యలు ఉన్నవారు లేదా గుండె సంబంధితవ్యాధులతో బాధపడుతున్న వృద్ధుల పట్ల వారి పరిసరాలు విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మా 108 అత్యవసర స్పందన బృందం రాష్ట్రవ్యాప్తంగా హాట్స్పాట్ ప్రాంతాల్లో అంబులెన్సులు సిద్ధంగా ఉంచి, ఎప్పుడైనా (24 గంటలు) ఘటన స్థలానికి వీలైనంత త్వరగా చేరుకునేందుకు సిద్ధంగా వున్నాయి. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే 108 కు కాల్ చేయండి అని బి సుధాకర్ 108 ఈఎంఎస్ రాష్ట్ర హెడ్ ఆఫ్ ఆపరేషన్ వారు తెలిపారు.

**దీపావళి టపాసులు కాల్చుతున్నప్పుడు ముందు జాగ్రత్తలు :** 1) టపాసులు ఇంటికి బయట దూరంగా పేల్చాలి. 2) ధ్వని అధికముగా వచ్చే టపాసులు కాల్చకపోవడం ఎంతో మేలు. 3) టపాసులు పేలుస్తున్నప్పుడు శరీరానికి వదులుగా వుండే నూలు దుస్తులను ధరించాలి. 4)కాళ్లకు తప్పని సరిగా చెప్పులు ధరించవలెను. 5)చిన్న పిల్లలు టపాసులు పేల్చే సమయం పెద్దలు పక్కనే ఉండాలి. 6)కంటిఅద్దాలు మరియు మాస్క్ ధరించవలెను. 7)చేతులలో టపాసులు పేల్చకూడదు.

**మీరు ఏదైనా విందు ఏర్పాటు చేస్తుంటే..** మద్యం తాగి వాహనాలు నడపకుండా చూసుకోవాలి. ఒకవేళ తాగి ఉంటే, వారిని మీ దగ్గరే ఉండనివ్వండి. అతిథులు ఎవరు మద్యం సేవించారో గమనించి వారు ఇంటికి వెళ్ళడానికి ప్రయాణ సౌకర్యం కలిగించండి - ఉబెర్ మరియు అలా లాంటి ప్రయాణ సౌకర్యాలను ఉపయోగించుకోండి.

**మీరు విందుకు వెళ్ళాలి అనుకున్నప్పుడు :**

1)దయచేసి మద్యం త్రాగి వాహనాలు నడుపకూడదు. 2)మీరు మద్యపానం చెయ్యాలని ఉంటే, విందు స్థలం లోనే బసచెయ్యడానికి ఏర్పాటు చేసుకోండి, లేదా ఇంటికి వెళ్ళడానికి ముందు గానే తగిన ప్రయాణసౌకర్యాన్ని ఏర్పాటుచేసుకోండి. 3)గతంలో ఈవిషయాన్ని పట్టించుకోని అనేకమంది ఈదీపావళికి మనతో లేరు.

**ప్రమాదం జరిగి కాలిన గాయాలు ఏర్పడినప్పుడు జారత్తలు :**

1)వెంటనే 108 ఎమర్జెన్సీ సిబ్బందికి సమాచారం అందించవలెను. 2) కాలిన గాయాలపైనా సాధారణ చల్లగా వుండే నీరు 10 నుండి 20 నిముషాల వరకు పోయవలెను. 3)శుభ్రమైన గుడ్డతో గాయాలను కప్పిఉంచవలెను. 4)కొబ్బరి నూనె, సిరా, లాంటి వాటిని గాయాలకు పూయకూడదు. 5) కాలిన గాయాలకు వైద్యుని సలహా ప్రకారం ఆయింట్మెంట్ పూయవలెను.

## మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన 'బండి సతీష్'



**దామెర, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) :** మృతుల కుటుంబాలకు అండగా యువత రాష్ట్ర ప్రధానకార్యదర్శి తెలంగాణ ముదిరాజ్ మహాసభ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండి సతీష్ ముదిరాజ్ నిలిచారు. దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన అయిత కుమార్ గారి మాతృమూర్తి, గ్రామపంచాయతీ సపాయి కార్మికురాలు నర్సమ్మ ఇటీవల స్వర్గస్తు రాలైనందున తెలుసుకొని ఆవిడ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కుమార్ ను వారి కుటుంభ సభ్యులను పరామర్శించి వారికి సహకరిస్తూ 50కిలోల బియ్యం అందించేశారు. ఈ కార్యక్రమంలో పోలెపాక రమేష్, పోలెపాక రాజేందర్, పోలెపాక ప్రవీణ్, పోలెపాక సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపుకి కృషి చేయాలి

- బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద రావు



**దామెర, అక్టోబరు 19 (ప్రజాజ్యోతి) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపుకి కృషి చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం దామెర మండలం పసరగొండ బీజేపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన కొందరు బీజేపీ లో చేరారు. వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అక్కినపల్లి శ్రీనివాస్, మేడిపల్లి కుమారస్వామి, మంద కనకయ్య, అమ్మ మొగిలి, అన్న కొమురెల్లి, అన్న రమేష్, ఏగిత రజినికుమార్, అన్న రాజు, పెండ్యాల పరమేష్, పోతరాజు అఖిల్, మాడిశెట్టి కుమార్, పరికరాల గణేష్, గజ్జి కుమార్, అన్న పవన్, అన్న సుధాకర్, మంద బన్నీ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారికి బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మంద ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరాంరెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు మంద రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పొడాల మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి గండు ముఖేష్, మండల నాయకులు కొట్టే రమేష్, కొట్టే రాజు, ఎగిత రాజు, మంద మనోజ్ కుమార్, చెక్క సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన అధ్యక్షునిగా జీల సురేష్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక



**హసన్ పర్తి అక్టోబర్-19(ప్రజాజ్యోతి) :** ఎర్రగట్టుగుట్ట శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన అధ్యక్షునిగా జీల సురేష్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఎర్రగట్టుగుట్ట కళ్యాణ మండపంలో స్థానిక యాదవులు సమావేశమై కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులుగా దాడి చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా గంగినేని రవి కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులుగా మైలగానీ వెంకటాచలం, సహకార్యదర్శిగా గూడూరు రమేష్, కోశాధికారులుగా మేకల కుమార్ యాదవ్, వేల్పుల తిరుపతి యాదవ్, కార్యవర్గ సభ్యులుగా మారం రమేష్, ఉప్పల రఘుపతి యాదవ్, కుక్కల ప్రశాంత్ యాదవ్, నన్నెబోయిన రాజేందర్ యాదవ్, శాయబోయిన రవి కుమార్ యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు జీల సురేష్ యాదవ్ మాట్లాడుతూ... యాదవుల ఐక్యత, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో ఉపేందర్ యాదవ్, రాజేందర్ యాదవ్, శంకర్ యాదవ్, సదానందం యాదవ్ సహా పెద్ద సంఖ్యలో యాదవులు పాల్గొన్నారు.

## కాళీ ప్రసాద్ పరామర్శ



**పరకాల, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి) :** పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన కూరాకుల సారమ్మ, బండారి ఎల్లయ్య ఇటీవల మరణించగా ఆదివారం రోజు వారి దశదినకర్మ కార్యక్రమాలకు పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్.పగడాల కాళీ ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచబోయిన బాబు యాదవ్, సీనియర్ నాయకులు బాలాజీ మురళి క్రిష్ణ, భూత్ అధ్యక్షులు వంగ బిక్షపతి, మహేందర్ రెడ్డి, గొట్టే మొగిలి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## న్యూ సాంగ్ పోస్టర్ ఆవిష్కరించిన సోదా



**పరకాల, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి) :** పరకాల అంబేద్కర్ సెంటర్ వద్ద చెర్రీ డ్యాన్స్ అఫీషియల్ షార్ట్ ఫిలిం వారి చిన్నగా చిన్నగా పాట పోస్టర్ ఆవిష్కరించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ, ఈ కార్యక్రమంలో ఏకు రాజు, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రఘుపతి, బొచ్చు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# నేడే దీపావళి పండుగ







**సదాశివనగర్ అక్టోబర్19 (ప్రజాజ్యోతి)** భారతీయ సాంస్కృతి లింగ,వర్గ విభేదాలకు అతీతంగా జరుపుకునే పండుగ చైతన్య దీప్తుల దీపావళి. దీపావళి అంటే సంస్కృతంలో దీపాల వరస అని అర్థం. నర కాసురుడు అనే రాక్షసున్ని సంహరించిన రోజు ప్రజలు సంతోషంలో జరుపుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోనీ రావణుని చంపిసతీసమేతంగాఅయోధ్య కు వచ్చినరోజు అని రామాయ ణం చెప్తుంది.ప్రతి ఏటా ఆశ్వీయుజమాసంలో అమావాస్య రోజున దీపావళి వస్తుంది. దీపావళికి ముందు రోజు వచ్చేదాన్ని ఆశ్వీయుజ బహుళ చతుర్థి అంటారు. దీన్ని నరక చతుర్థి అని కూడా అంటారు. మహాలక్ష్మిపూజజరుపుకోవడా నికి ఒక విశిష్టత ఉంది. పూర్వం దుర్వాస మహర్షి ఒకరోజు దేవేంద్రుని ఆదిత్యానికి సంతోషించి ఒకమహిమాన్వితమైన"హారాన్ని" ప్రసాదించాడు. ఇంద్రుడు దాన్ని తిరస్కార భావంతో తన వద్దనున్న ఐరా వతం అనే ఏనుగుమెడలోవేశాడు.అప్పుడు మునీశ్వ రుడు దేవేంద్రున్ని శపిస్తాడు. దీని కారణంగా దేవేంద్రుడురాజ్యమునుకోల్పోయి,సర్వసంపదలను పోగొట్టు కొని దిక్కుతోచని స్థితిలోశ్రీహరి ని ప్రార్థిస్తాడు ఆ పరిస్థితిని గమనించిన శ్రీ మహా విష్ణువు దేవేంద్రున్ని ఒక జ్యోతిని వెలిగించి దాన్ని శ్రీ మహాలక్ష్మి స్వరూపంగా తలచి పూజించమని ఇస్తాడు దానికి తృప్తి చెందిన లక్ష్మీదేవి అనుగ్రహం తో పూర్వవైభవం కలిగించిందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సమయంలో శ్రీమహావిష్ణు వు చింతనే ఉండే మహాలక్ష్మి దేవిని ఈలా ప్రశ్నించాడు? తల్లి నీవు కేవలం శ్రీహరి వద్దనే ఉం డడం న్యాయమా ?నీవు భక్తు లను కరుణించవా అంటాడు. దానికి సమాధానంఇస్తూనన్ను త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులు వారి వారి అభిష్టాలకు అనుగుణంగా మహర్షులకు మోక్షం రూపంగా, విజయాన్ని కోరుకునే వారికి విజయలక్ష్మి గా, విద్యార్థులుఆరాధిస్తేవిద్యాలక్ష్మిగా,ఐశ్వర్యం సమస్త కోరిక లు నెరవేర్చే వరలక్ష్మీదేవిగా ప్రసన్న రాలునవుతనని సమా ధానమిచ్చింది అందుచేత దీపావళి రోజున మహాలక్ష్మి పూజించేవారికి సర్వసంప దలు చేకూరుతాయని విశ్వా సం దీపావళి చుట్టూ అనేక కథలు ఉన్నాయి. శ్రీకృ ష్ణుడు సత్యభామ సహకారం తో నరకాసురుని వధించాడు. కనుక ప్రజలందరూ తమ పీడ పెరిగిందని సంబరం చేసుకుం టారని ఒక కథ ఉంది. వ్యాపా రస్తులు దీపావళి రోజున కొత్త సంవత్సరంగా పాటిస్తారు. ఆరోజు లక్ష్మీదేవి పూజ చేసి కొత్త ఖాతా పుస్తకాలు తెరుస్తా రు. దీపావళి పండుగ లాంటివి ప్రపంచంలో అన్ని సమాజా ల్లో ఉన్నాయి. భగినిహస్తభోజనం అనే సాంప్రదాయం కొన్ని ప్రాంతాల్లో ఉంది దీపావళి ఐదు రోజులపండుగగాజరుపు కుంటారు. దీపావళి వేడుకలు కార్తీకశుద్ధవిదియనుండి భాగి నిహస్త భోజనం తో ముగుస్తా యి. దీపావళి అయిన రెండో రోజునదీన్నిచేసుకుంటారు.భారతదేశంతో పాటు నేపాల్ లో కూడాజరుపుకుంటారు.ఈరోజును " పుష్ప ద్వితీయ వంటి అనేక పేర్లతో పిలుస్తారు భయ్యా జీజీ అనే పేరుతో ఉత్తర భారత దేశంలో బాగా ప్రాచుర్యం పొందింది .బాగిణి హస్తభోజనం సోదరుని క్షేమా నికి సంబంధించినది. వాతావ రణ కాలుష్యానికి హానికలుగ ని పటాకులనుకాల్చండి.ప్రమా దాలకు దూరంగా ప్రమోదానికి దగ్గరగా ఉండండి.ఈసంత్సరం దీపావళి 20/10/25 సోమవా రం మధ్యాహ్నం 2గంటల 39 నిమిషాలకు ప్రారంభం అయ్యి తేదీ 21/10/25మంగళవారం నాడు సాయంత్రం 4గంటల 4 నిమిషాల వరకు ఉంది. అందు చేత సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం అమావా స్య లోపు హారతులు తీసుకో వచ్చు.స్వాతి నక్షత్రం లేనందున కొత్తవారికి క్యాదరీశ్వరినోములు చేసుకోరాదు.ప్రతి ఇల్లులక్ష్మీతో అంటే డబ్బులతో కాదు సర్వ జనుల శ్రేయస్సు కాబట్టి హిందువులమందరం భక్తిశ్రద్ధలతో దీపావళి పండుగను జరుపుకుందామని ఆశిద్దాం

## బీసీల తడాఖా చూపిస్తాం: గుడిసె చిన్న యాదగిరి

– కాంగ్రెస్ హయాంలో బీసీలకు అన్యాయం – చోద్యం చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



**భిక్కనూరు, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి)** బిక్కనూరు మండలంలో బీసీల 42% రిజర్వేషన్ కోసం జేఏసీ 18 వ తారీఖున బందుకు పిలుపునియ్యగా మండలంలోని చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి, విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసె చిన్నయాదగిరి మరియు శివరాములు మాట్లాడుతూ.. మండలంలో అన్ని దుకాణాలు, విద్యాసంస్థలు, వైన్సులు, సంపూర్ణ మద్దతును తెలిపి బీసీల ఐక్యతను చాటారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తిరస్కరించిన బిసి 42% రిజర్వేషన్ బిల్లును ఆమోదం తెలపకుండా రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల సవతి తల్లిలా వ్యవహరిస్తుందని, తెలంగాణలో మళ్లీ మలిదశ ఉద్యమం బీసీల తో మొదలవుతుందని , పల్లెలు, పట్టణాలు ఏకమై రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించాడు. రాష్ట్రంలో ఈ బిల్లును అమలు చేయకుంటే స్థానిక సంస్థల ఎన్నికలను రద్దు చేయాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమ్మరి రాములు, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శివరాములు, శ్రీనివాస్, బాబు, ప్రశాంత్, యాదగిరి, శేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవు

– జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాట ఆడినందుకుగాను ఇప్పటికే 81 మందిపై కేసులు నమోదు

– జిల్లాలో 85,312/- రూపాయాల నగదు, 41 మొబైల్స్, 09 మోటార్ సైకిళ్లను స్వాధీనం

– పేకాట స్థావరాలపై నిఘా కొనసాగుతుంది – జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 19. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో జూదం (పేకాట) ఆడుతున్న వారిపై తేదీ 18.10.2025 నుండి ఇప్పటి వరకు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పలువురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి నగదు, మొబైల్ ఫోన్లు, మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడిన వారిపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగినది అని ఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో, బహిరంగ ప్రదేశంలో జూదం (పేకాట) మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712686133 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు, 100 డైల్ లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

### ఇస్రోజివాడిలో 4 కుటుంబాలకు పరామర్శించి ఆర్థిక సాయం

## అందించిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని ఇస్రోజివాడి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఇస్రోజీ వాడి గ్రామానికి చెందిన మచ్చ భూమయ్య, కడారి రోడయ్య, దుబ్బాక ఎల్లయ్య,అనారోగ్యంతో చనిపోగా, అలాగే, వికలాంగుడిగా ఎన్నో రోజుల నుంచి బాధపడుతున్న షేక్.షరీఫుదీన్ ఆ విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట తాజా మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్,జూలూరి సుధాకర్,పిడుగు సాయిబాబా, చాట్ల వంశీ, శంకర్ రావు, మామిళ్ళ రమేష్,నిమ్మ విజయ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు గౌరు నవీన్ కుమార్,మధని శంకర్, చిన్న మల్లేష్, చెత్కూరి చిన్న సాయిలు, మచ్చ లింగం గంగరాజు చెట్కూరి నర్సింలు పర్శరములు. దుబ్బాక నడిపి రాజు, దుబ్బాక దత్తు షేక్ అజీజ్, కొప్పుల స్వామి, చేట్కూరి ప్రణీత్, చెట్కూరి జిమ్ మహిపాల్, పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణపై జాగ్రత్తలు చేపట్టాలి: పశు సంవర్ధక శాఖ అధికారి





**కమ్మర్ పల్లి, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో గాలికుంటు (మౌత్ అండ్ ఫుట్ డిసీజ్) వ్యాధి నియంత్రణ, నివారణ చర్యలపై పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పశుసంవర్ధక అధికారి డాక్టర్ ఎం. రాజశేఖర్ రావు మాట్లాడుతూ,ఈ వ్యాధి దేశవాళీ పశువుల కంటే సంకరజాతి పశువుల్లో ఎక్కువగా కనిపిస్తుంది. దేశవాళీ జాతిలో ప్రాణనష్టం తక్కువగా ఉండే అవకాశం ఉంది. మార్చి,ఏప్రిల్,ఆగస్టు నెలల్లో ఈ వ్యాధి అధికంగా వ్యాపిస్తుంది,అని తెలిపారు.ఈ వ్యాధి 'పీకోర్నావిరిడే' కుటుంబానికి చెందిన ఆఫ్థోస్ వైరస్ వల్ల వస్తుందని తెలిపారు.ఆ వ్యాధి సోకిన ఆవులు, గేదెలు తమ పాల ద్వారా దూడలకు వ్యాధిని వ్యాపింపజేస్తాయని చెప్పారు.వ్యాధి లక్షణాలు పశువుకు జ్వరం,నోటిలో చిగుళ్లపై పొక్కులు, ఎర్రబడి మేత తినలేకపోవడం,నీరు తాగలేకపోవడం,నోరు మరియు గిట్టల వద్ద బుడగలు ఏర్పడటం జరుగుతుందని వివరించారు.రెండు మూడు వారాల్లో ఈ బుడగలు చిట్లి పుండ్లుగా మారుతాయి.నోటి నుండి చొంగ కారడం,పాల ఉత్పత్తి తగ్గిపోవడం, గిట్టల పుండ్ల వల్ల ఎద్దులు వ్యవసాయ పనులు చేయలేకపోవడం వంటి సమస్యలు వస్తాయి. దూడలు పాలు తాగడం వలన ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉంది, అని ఆయన తెలిపారు.నివారణ చర్యలుగా, వ్యాధి సోకిన పశువులను వేరు చేయాలి.పశువుల పాకను క్రిమిసంహారక మందులు,వాషింగ్ సోడాతో శుభ్రం చేయాలి. చనిపోయిన పశువులను సున్నం కలిపిన గోతుల్లో పూడ్చాలి. వ్యాధి సోకిన పశువుల పాలను దూడలకు త్రాగించకూడదు.వ్యాధి కనిపించిన వెంటనే పశువైద్యుడి సలహా తీసుకుని చికిత్స చేయించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## విజయ డైరీ ఆధ్వర్యంలో పెయినీల పంపిణీ



**సదాశివనగర్ అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలోని విజయ డైరీలో పాలు పోసే రైతులకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దీపావళి సందర్భంగా విజయ డైరీ ఆధ్వర్యంలో పేనీలను ఉచితంగా పంపిణీ చేశామని అధ్యక్షులు దొడ్ల రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ దొడ్లే రాజేందర్, పాలకేంద్రం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ కిసాన్ సాంగ్ నూతన కమిటీ





**ఎల్లారెడ్డి, అక్టోబర్ -19(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండల భారతీయ కిసాన్ సంఘ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కిసాన్ సంఘ్ సభ్యులు తెలిపారు. అధ్యక్షులుగా ఇరుసాల రాములు, ఉపాధ్యక్షులుగా అక్కం నాగభూషణం, ప్రధాన కార్యదర్శిగా జంగిటి రవికుమార్, కర్రె నారా గౌడ్, గడ్డమీద సురేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులంతా సంఘటితంగా ఉంటే ఏదైనా సాధించుకోవచ్చని తెలియజేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర భారతీయ కిసాన్ సంఘ్ ప్రధాన కార్యదర్శి అంబెర్ ఆనంద్ రావు, సీజీఆర్ఎఫ్ సభ్యులుగా రాజా గౌడ్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్రావు యువ ప్రముఖ మనోహర్ రెడ్డి రాజిరెడ్డి కాంతారెడ్డి వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు రైతులు పాల్గొన్నారు.

### గడిల బావి శ్రీ హనుమాన్

## ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ



**రాజంపేట అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని గడిల బావి ఆవరణలో ఉన్న శ్రీ హనుమాన్ ఆలయం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో పునర్నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. కొంతమంది దాతల సహకారంతో, కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మద్దతుతో, ఆదివారం ఉదయం 9 గంటలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరీ నాథ్ శర్మ, కమ్మరి శీను, కాసం శ్రీరామ్, నాయిని శ్రీనివాస్, కుంభాజీ నరేష్ చారి, నాగభూషణం చారి తదితరులు, గల్లి వాసులు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ గురువు మాట్లాడుతూ త్వరలోనే పునర్వ్యవస్థీకరణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.

## అనుమతులు లేకుండా మొరం త్రవ్వకాలు

– అడ్డుకున్న గ్రామస్థులు





**నాగిరెడ్డి పేట్, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి 765డీ పనుల్లో భాగంగా కేపీసీ సంస్థ ఎలాంటి అనుమతులు లేకుండా పోచారం గ్రామా శివారులో మొరం తవ్వుతుండడంతో ఆదివారం అడ్డుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు.పోచారం గ్రామా శివారులో గల ఏనె గుట్టను త్రవ్వి అక్కడినుంచి కేపీసీ సంస్థ కాంట్రాక్టర్ మొరం త్రవ్వుతుండగా విషయం తెలుసుకున్న పోచారం గ్రామాభివృద్ధి కమిటీతో పాటు గ్రామస్థులు గుట్టవద్దకు చేరుకొని గుట్టను పరిశీలించి,అక్రమ మొరం త్రవ్వకాన్ని అడ్డుకొని నిలిపివేశారు.గత రెండు నెలల క్రితం కురిసిన భారీ వర్షానికి పోచారం ప్రాజెక్ట్ కుభారీ వరద రావడంతో గ్రామంలోకి నీరు రాకుండా ఈగుట్ట అడ్డుకుందని,గ్రామానికి కవచం వలే ఈ గుట్ట ఉందని,అలాంటి గుట్టను తొలిగిస్తే గ్రామంలోకి భారీ నీరు వచ్చి చేరుతుందని,అందుకే గుట్టను తొలిగించకుండా పనులను వెంటనే నిలిపివేయాలని కాంట్రాక్టర్ కు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామాఅభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామస్థులు ఉన్నారు.

## బ్రిడ్జి మరమ్మత్తుల తాత్కాలిక రోడ్డు కు 60 లక్షలు మంజూరు

– సిరికొండ–కొండూరు ప్రజలకు ఊరట



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 19 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత రెండు నెలల క్రితం కురిసిన భారీ వర్షం సిరికొండ మండల ప్రజలకు నిజామాబాద్ వెళ్లడానికి బొక్కలు విరిగినంత పని అయింది అని అన్నారు. కొండూరు కప్పలవాగు మీద నిర్మించిన బ్రిడ్జి,కల్వర్ట్ భారీ వర్షం నీరు కు కొట్టుకుపోవడంతో సిరికొండ, కొండూర్ మార్గం పూర్తిగా నిలిచిపోయింది. ప్రయాణికులు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొంతమంది చిన్న వల్గొట్ మీదుగా గుంతల రోడ్డుపై ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ సమస్యనను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి వెంటనే స్పందించి, ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపడంతో ప్రభుత్వం అత్యవసరంగా నిధులు మంజూరు చేసింది. బ్రిడ్జి తాత్కాలిక మరమ్మతు పనులకు 60 లక్షలు, బ్రిడ్జి రోడ్డు కల్వర్ట్ నిర్మాణానికి విడుదల చేశారు.ఈ సందర్భంగా ప్రజల కష్టాన్ని గమనించి వెంటనే చర్యలు తీసుకున్న రూరల్ ఎమ్మెల్యేకి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాం అని బాకారం రవి అన్నారు. సిరికొండ,కొండూరు మార్గం పునరుద్ధరణతో ప్రజలకు ఊరట లభిస్తుందినిఅని తెలిపారు. వర్షాలు కురిసిన ప్రతిసారి ఈ వాగు ఉధృతంగా ప్రవహించి గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి.ఇప్పుడు ఈ నిధులు మంజూరు కావడం వల్ల ప్రజలకు మళ్లీ ఆశ కలిగింది. పనులు త్వరగా పూర్తి చేసి ప్రజా ప్రయాణం సజావుగా సాగేందుకు కృషి చేస్తాం బాకారం రవి అన్నారు.ఈ కార్యకరంలో కాంగ్రెస్ నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి ఎర్రన్న, మండల ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్ బాకారం సంతోష్, కొండూరు సల్ల రాజారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేగాం సాయన్న, నర్సింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ కుటుంబానికి ఆర్థికసహాయం అందజేత: బీఆర్ఎస్ నేతలు



మర్కూక్ అక్టోబర్ 19(ప్రజాజ్యోతి ) సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన బ్యాగారి బాలకృష్ణ గత ఐదు రోజుల క్రితం ప్రమాదవశాత్తు కావేరి సీడ్ కంపెనీ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి,తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్,మ్యకల శ్రీనివాస్,జుట్టు సుధాకర్ సోమా వెంకటేష్ తడూరి మల్లేష్ కొట్టాల మహేష్ కలిసి అందజేశారు.

## కొమురవెల్లిలో విశ్వహిందూ పరిషత్ సమావేశం

– ప్రతి గ్రామంలో గో ఆధారిత కార్యక్రమాలు నిర్వహించాలి: జి రమేష్





కొమురవెల్లి, అక్టోబర్ 19 : కొమురవెల్లి( ప్రజా జ్యోతి ): రాజీవ్ రహదారి కమాన్ సమీపంలోని పెద్ద శివలింగం వద్ద ఉన్న శివరామ దీక్షిత ఆశ్రమంలో విశ్వహిందూ పరిషత్ సిద్దిపేట జిల్లా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహ కార్యదర్శి జి. రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, సిద్దిపేట జిల్లాలో జరగబోయే కార్యక్రమాలపై కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. రాబోయే గోపాష్టమి సందర్భంగా గోవు వల్ల ప్రజలకు కలిగే మేలు, గో ఆధారిత వ్యవసాయాల ప్రాముఖ్యతను వివరించారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో గోవుతో సంబంధమైన కార్యక్రమాలు నిర్వహించాలని, హిందూ సమాజం సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి గ్రామంలో విశ్వహిందూ పరిషత్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సామాజిక సమరసత ప్రాంత ప్రముఖ ధనుంజయ, మెదక్ విభాగ్ సహ కార్యదర్శి గ్యాదరి రాజారాం, హెూలీ సభ్యులు తుమ్మల బాలు, సంఘటన మంత్రి పుట్టి మల్లేశం, సిద్దిపేట జిల్లా కార్యదర్శి బుస నరేష్, ఉపాధ్యక్షులు తడక లక్ష్మణ్, కుమారస్వామి, సహ కార్యదర్శులు చంద్ర రెడ్డి, వెంకటాచారి, విశేష సంపర్క ప్రముఖ బోనాల శ్రీనివాస్, ప్రచార ప్రముఖ చిరంజీవి, పీఠాధిపతి బాలమాంబ, కార్యకర్తలు కంజర్ల రాజేష్, కొమురవెల్లి భరత్ తదితరులు పాల్గొన్నారు

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య





నంగునూర్ అక్టోబర్19 ప్రజా జ్యోతి అప్పుల బాధ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని బద్దిపడగా గ్రామం లో శనివారం నాడు చోటుచేసుకుంది గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన ఆవేటి వినోద్ హౌసింగ్ లోన్ తో పాటు మిగతా అప్పులు తీసుకోవడంతో అప్పుల బాధలు ఎక్కువై అప్పులతో మనస్థాపనకు గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు మృతునికి భార్య రేఖ కూతురు కీర్తన కొడుకు అచ్యుతలు ఉన్నారు విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన పలువురు యువకులు తమ వంతు సహాయంగా మృతుని కుటుంబానికి 12 వేల రూపాయల ఆర్థిక సాయం కుటుంబానికి అందజేయడం జరిగింది. వీరితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దళారులన్న మేము మోసపోవద్దు



నంగునూరు అక్టోబర్ 19 ప్రజా జ్యోతి రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరను పొందాలని పిఏసిఎస్ చైర్మన్ ఏల్లంకి మైపాల్ రెడ్డి అన్నారు ఆదివారం నాడు మండల పరిధిలోని కోనాయిపల్లి తిమ్మాయపల్లి నర్మెట్ట మైసంపల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారుల నమ్మి మోసపోకుండా ఉండే అందుకే వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఏ గ్రేడ్ ధాన్యానికి 2389రూపాయలు అలాగే బి గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయలు పొందవచ్చు అన్నారు దీపావళి తర్వాత కొనుగోళ్లు ప్రారంభించడం జరుగుతుందని ప్రతి రైతు తాను పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు.

## భాదిత కుటుంబానికి మాజీ మంత్రి హరిష్ రావు పరామర్శ



కొండపాక అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి): కుకునూర్ పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లం అయిలయ్య కూమర్తె మల్లం మేఘన ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరిష్ రావు అదివారం మల్లం అయిలయ్య ఇంటికి చెరుకోని భాదిత కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతకు ముందు మల్లం మేఘన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవీంద్ర ,ఎమ్మెల్సీ యాదవ రెడ్డి , మాజీ ఎఫ్ డీ సి చైర్మన్ వంటేర్ ప్రతాప్ రెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పిష్క అమరేందర్ , అనంతుల నరెందర్ , నూనె కూమార్. లక్ష్మణరాజు, బచ్చలి మహిపాల్, కొంతం రాజు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు




కొండపాక అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి:) ధన్వంతరి జయంతి పురస్కరించుకోని నాయిబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి వేడుకలను సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల కేంద్రం లో అదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ధన్వంతరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో నాయిబ్రహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆగమైతున్న అన్నదాత

– కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

– సీఎంకు తిట్ల మీద ఉన్న సోయి రైతుల మీద లేదు – మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



చిన్నకోదూరు, అక్టోబర్19,(ప్రజా జ్యోతి): పండించిన పంటలను అమ్ముకునేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి తిట్ల మీద ఉన్న సోయి రైతుల మీద లేదా అంటూ ప్రశ్నించారు. అధిక వర్షాలు పడి పత్తి రైతుకు నష్టం కలిగితే పత్తి కొనుగోలు చేయక కాంగ్రెస్ ప్రభుత్వం రైతుకు మరింత నష్టాన్ని తెచ్చిపెడుతుందన్నారు. పత్తి మద్దతు ధర ఎనిమిది వేల ఒక వంద రూపాయలు ఉంటే ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు దళారులకు అమ్ముకుని క్వింటాలకు రూ.2000 చొప్పున నష్టపోతున్నారన్నారు. రాష్ట్రంలో ఆరు లక్షల ఎకరాలలో మొక్కజొన్న పంట సాగైందని పంట పండించిన మొక్కజొన్న రైతు మార్కెట్లో పంటను పెట్టుకొని ఎప్పుడు కొంటారా అని ఎదురుచూస్తున్నాడన్నారు. ఇప్పటికే 40 శాతం మంది రైతులు మొక్కజొన్నలను దళారులకు అమ్ముకుని క్వింటాలుకు 500 రూపాయలు నష్టపోతున్నారన్నారు. పంట పండి మొక్కలు చేతికి అందిన రైతుకు లాభం లేదని ఒక ఎకరానికి రైతుకు పదివేల వరకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పండించిన పంటలను సకాలంలో కొని రైతులకు ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిపక్షాల మీద నోరు పారేసుకునుడు తప్పితే రైతులపై పట్టింపు లేదన్నారు. రెండు మార్లు రైతుబంధు ఇచ్చి రెండు సార్లు రైతుబంధులు ఎగ్గొట్టాడని, సగం సగం రుణమాఫీ చేసి సగం రుణమాఫీ ఎగొట్టాడన్నారు. కౌలు రైతులకు రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పాడన్నారు. కేసీఆర్ హయంలో వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి మూడు గంటల వరకు కరెంటు ఇస్తున్నారన్నారు. కష్టపడి పండించిన పంటను రైతులు దళారులకు అమ్ముకోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, మాచాపూర్ సర్పంచ్ బాబు, సొసైటీ చైర్మన్ లు సదానందం కనకరాజు, నాయకులు ఏమిరెడ్డి భూమిరెడ్డి, ఏలేటి రాజారెడ్డి తదితరులున్నారు.

## దొంగలు బాబోయ్ దొంగలు

## వాల్టా చట్టానికి గండి కొడుతున్న అక్రమ మట్టి దందా దారులు

– ప్రభుత్వ అనుమతులు లేకుండా అర్ధరాత్రి పూట పొలాల నుంచి మట్టి తరలింపు

– పంటలు వేయలేకపోతున్నాం అంటున్న రైతులు లబోదిబోమంటూ గోడు వెళ్ళబోసుకుంటున్నారు

– పరిశ్రమలకు ఆనుకొని గుంతలతోవ్వడంతో రానున్న రోజులో ఎప్పుడైనా ప్రమాదం జరుగుచున్న పలువురు గ్రామ ప్రజలు





మనోహరాబాద్, అక్టోబర్ 19 ( ప్రజా జ్యోతి ) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని రంగయ్యపల్లి శివారు నుంచి కొండాపూర్, టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో నూతనంగా నిర్మాణ పనులు చేస్తున్న పరిశ్రమలకు ప్రభుత్వ మైనింగ్ అనుమతులు లేకుండా అర్ధరాత్రి పూట మట్టి దొంగలుగా మారి యదేచ్చగా వాల్టా చట్టానికి గండి కొడుతూ ప్రభుత్వాన్ని మోసమే చేసింది కాకుండా నేనే రాజులం మేమే మంత్రులం అన్నట్లుగా వ్యవహరిస్తూ ఇష్ట రాజ్యాంగ అక్రమార్కులు పరిశ్రమలకు అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. శనివారం అర్ధరాత్రి ఓ పరిశ్రమ వెనకాల ఉన్న రైతుల పొలం నుంచి గుట్టుచప్పుడు కాకుండా ఓ పరిశ్రమల్లోకి టిప్పర్ లారీల తో మట్టి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. రైతుల పంట పొలాల నుంచి అక్రమంగా రైతులకు తెలియకుండా మట్టి తరలించారని రైతులు లబోదిబోమంటున్నారు. రైతుల పంటల కావలి ఉండాల్సింది పోయి భూమి నుంచి ఎప్పుడు ఎవరో మట్టి దొంగతనంగా తవ్వకపోతారని బీడు భూముల కావలి ఉండాల్సి వస్తుందని రైతుల పలు ఆరోపణలు చేస్తున్నారు. ఓ పరిశ్రమ వెనకాల గుంతలు పరిశ్రమలకు కూడా ముప్పు పొంచి ఉందని ఇదే కాకుండా రైతుల భూముల నుంచి రైతులకు తెలియకుండా మట్టి తవ్వకాలు జరపడం రైతులు తెల్లారి తన పొలం వద్దకు వచ్చి చూడగానే పొలం గుంతల మయంగా మారడంతో ఇదేమి చోద్యం ఎంతోమంది వేరే రకంగా దొంగతనాలు చూసాం కానీ మట్టి దొంగలే ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి శనివారం అర్ధరాత్రి అక్రమంగా మట్టి తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని రైతుల కోరుతున్నారు.

## కానిస్టేబుల్ పై కత్తితో దాడి చేసి చంపిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

– అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షులు బ్రహ్మం





అల్లాదుర్గం అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. కేసు విచారణకై పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్న క్రమంలో నిందితుడు కానిస్టేబుల్ పై కత్తితో దాడి చేసి హత్య చేసి పారిపోవడం, దుర్మార్గమని, ఇలాంటి వ్యక్తిని కఠినంగా శిక్షించాలని అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షులు బ్రహ్మం అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మాట్లాడుతూ నిజాంబాద్ పట్టణంలో శనివారం నాడు ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని కానిస్టేబుల్ హత్య చేసిన నిందితున్ని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తేనే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావన్నారు. ఇలాంటి వ్యక్తులపై తెలంగాణ ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఉక్కు పాదం మోపాలని, మరలా ఇలాంటి సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కానిస్టేబుల్ కుటుంబానికి ప్రభుత్వం తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కాల రాములు, బీజేవైఎం అధ్యక్షులు నీలి రమేష్, నాయకులు పెంటయ్య, బేతయ్య, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలి

– కలెక్టర్ హేమావతి







మిరుదొడ్డి, అక్టోబర్ 19, ( ప్రజా జ్యోతి ) : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని కలెక్టర్ హేమావతి సూచించారు. శనివారం రాత్రి మిడిదొడ్డి మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హేమావతి విద్యార్థినిలను అమ్మ మీకు సరిపడా భోజనం పెడుతున్నారా, ఏలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థినిలకు చక్కటి విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చక్కటి విద్యను అందించడం జరుగుతుందన్నారు. నేటి బాలలే రేపటి బావి భారత పౌరులుగా ఎదగాల్సిన బాధ్యత విద్యార్థి దశ నుండి మొదలవుతుందన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదని సూచించారు. అనంతరం విద్యార్థినిలకు కలెక్టర్ భోజనాన్ని వడ్డించారు.ఖ

## డిసెంబర్ లోగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి ప్రకటించాలి

– పీఆర్టీయూ రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి డిమాండ్



మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 19 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పీఆర్సీని డిసెంబర్ లోగా ప్రకటించాలని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.మెదక్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ లోగా ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం విస్మరించిన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. సీపీఎస్ రద్దు, మంచి ఫిట్మెంట్ పీఆర్సీ, పెండింగ్ లో ఉన్న డీఏలు, పెండింగ్ బిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ౦ండేళ్లయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం శోచనీయమన్నారు.అలాగే పర్యవేక్షణ, శిక్షణా ల పేరిట బోధనా సమయాన్ని వృధ చేయొద్దు అని విద్యాశాఖ అధికారు లను ఆయన కోరారు. సమావేశంలో హవేలీ ఘనపూర్ మండల బాధ్యులు సుభాష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంగమేశ్వర్, నందనం రఘుబాబు,త్యార్ల శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, సత్యం, సంతోష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ నూతన పట్టణ అధ్యక్షుడిగా రాజశేఖర్ సెట్కార్




జహీరాబాద్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణ పరిధిలో వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఆదివారం నాడు బస్వ ఫంక్షన్ హాల్ లో హడక్ కమిటీ ఏర్పాటు చేశారు.కమిటీ సమక్షంలో వీరశైవ లింగాయత్ సభ్యుల ప్రతి సభ్యులతో సమాజ్ సభ్యులు రాజశేఖర్ సెట్కార్ అధ్యక్షుడు ఉండడం వల్ల మాకు ఎలాంటి అభ్యంతరం లేదని కానీ ఇప్పుడున్న కార్యవర్గ కమిటీలో కొనసాగించ వద్దని కార్యవర్గ కమిటీని సభ్యులను నూత నంగా ఎన్నుకోవాలని సమాజ్ సభ్యులు కమిటీ వారికి సూచించారు. వారి సూచనల మేరకు కమిటీ వారు నిర్ణయం తీసుకొని వీరశైవ లింగాయత్ నూతన పట్టణ అధ్యక్షుడి గా ఏకగ్రీవంగా రాజశేఖర్ సెట్కార్ ను ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా నూత నంగా ఎన్నికైన రాజశేఖర్ సెట్కార్. ఈ సమావేశంలో మాట్లాడుతూ మూడుసార్లు అధ్యక్షుడిగా సమాజసేవ చేశానని వారన్నారు .మళ్లీ నన్ను నాలుగోసారి అధ్యక్షుడిగా సమాజ్ పెద్దలు సమాజ్ సభ్యులు సమాజ్ బంధువులు మళ్లీ ఎన్నుకోవడం నాకెంతో గర్వకారణం అని వారు పేర్కొన్నారు. నా మీద నమ్మకం పెట్టి నన్ను మళ్ళీ అధ్యక్షులు ఎన్ను కోవడం సమాజ్ పెద్దలకు సమా సభ్యులకు ధన్య వాదాలు తెలియజేశారు. మన వీరశైవ లింగా సమాజాన్ని ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తానని వారు తెలిపారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు రాజశేఖర్ హడాక్ కమిటీ సభ్యులు కపిలి బసవరాజ్. మడపతి బసవరాజ్ బెండి సోమశేఖర్ సిద్ధాపురం అరుణ్ కుమార్ నూతనంగా మొగుడంపల్లి మండల వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు రామ్ శెట్టి రవికుమార్. న్యాయ వాది సోమశేఖర్ పాటిల్ జ్యోతి న్యూస్ జర్నలిస్ట్ సంజీవ్ కుమార్ పాటిల్ ఇబ్రహీం పూర్ శేఖర్ కమిటీ సభ్యులు లింగాయత్ సభ్యులు సమాజ్ పెద్దది తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్‌గా కొలన్ హన్మంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 20(ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని క్రాంతి నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు సమావేశమై, ఎన్నడు గత ప్రభుత్వంలో నోచుకోలేని మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి పనులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి నాయకత్వంలో వేగంగా జరుగుతుండటాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి క్రాంతి నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో హన్మంతన్న మాట్లాడుతూ – "ప్రజల సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మొత్తం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతుంది. ప్రతి కాలనీకి మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్ వంటి పనులను ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తాము. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కుత్బుల్లాపూర్‌ను ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్ ఎం సి జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, 1వ డివిజన్ అధ్యక్షులు రాజి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మ రావు, సిద్ధనోళ్ళ సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాషిని బుగ్గారెడ్డి, గంజి కోటేశ్వరరావు, గొల్ల నరసింహులు, రాఘవేంద్ర రెడ్డి, కృష్ణ చైతన్య కోటగిరి, గంజి ప్రభాకర్, హరిబాబు తోట, సుర రాజా సామయ్య (రాజ సుర), నరేష్ కుమార్, భీమ్ రెడ్డి, వంశి రెడ్డి, శ్రీధర్, మంతటి ప్రకాష్, విజయ్ సింహ రెడ్డి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బైక్‌పై 58,895 రూపాయల చలాన్స్

### బైక్ సీజ్ చేసి స్టేషన్‌లో ఉంచిన వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు





అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి) : ఓకే బైక్ పై 58,895 రూపాయల 57 చలాన్లు పెండింగులో ఉన్న వాహనాన్ని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు ఆదివారం సీజ్ చేసి స్టేషన్‌లో ఉంచారు. ఇందుకు సంబంధించిన వివరాలను వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భూపతి గట్టుమల్లు వెల్లడించారు. సాగర్ జాతీయ రహదారి సాగర్ కాంప్లెక్స్ నుండి గుర్రం గూడా వైపు నిత్యం ఒక వ్యక్తి రాంగ్ రూట్‌లో తన ద్విచక్ర వాహనం( ఏపీ37 డిఎస్ 3639) పై వెళుతుండడం జరుగుతుందన్నారు. రోడ్డు పైన ఉన్న ఆటోమేటిక్ కెమెరా సదరు వాహనదారుడు ఎన్నిసార్లు రాంగ్ రూట్లో వెళితే అన్నిసార్లు 1,235 రూపాయల చొప్పున చలాన్ విధించడం జరుగుతుందన్నారు.ఒక్క నెలలోనే సదరు వ్యక్తి బైక్ పై 10 నుండి 12 చలాన్స్ ఆటోమేటిక్ కెమెరా ద్వారా జనరేట్ కావడం జరిగిందన్నారు. ఇంత పెద్ద మొత్తంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి చలాన్స్ నమోదు కావడంతో సదరు బైక్‌ను సీజ్ చేసి వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు.రోడ్లపైన ట్రాఫిక్ పోలీసులు లేరు కదా అని రోడ్లపై రాంగ్ రూట్ లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే ఆటోమేటిక్ కెమెరాల నుండి ట్రాఫిక్ ఉల్లంఘనులు తప్పించుకోలేరన్నారు.ప్రతి ఒక్క వాహనదారులు తమ వాహనాలపై ఏమైనా చలాన్లు నమోదు అయ్యాయా లేదా అని చెక్ చేసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# దీపావళి పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలి

### – మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాక – మణికొండ మున్సిపల్ కార్మికులకు దుస్తువులు పంపిణీ







రాజేంద్రనగర్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి) : దీపావళి పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాక అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ ఉపేంద్ర నాథ్ రెడ్డి, సతీమణి సుజాత ఆధ్వర్యంలో ఆదివారం మణికొండ మున్సిపాలిటీ లోని పారిశుద్ధ్య కార్మికులకు మరియు వెంకటేశ్వర కాలనీ అపార్ట్మెంట్లో పనిచేసే కార్మికులకు ఉచితంగా దీపావళి పండుగ సందర్భంగా బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందడంలో మున్సిపల్ కార్మికులకు కూడా పాత్ర ఎంతైనా ఉందన్నారు. వారు ఉదయాన్నే లేచి రోడ్లు కాలనీలు శుభ్రం చేయడం వల్లే మనకు అందంగా కనిపిస్తున్నాయని అలాంటి వారి సేవలను గుర్తించి వారిని అన్ని విధాల ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంభగట్ల ధనరాజ్, గడ్డమీది నరేందర్, అందే లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా తేవడంతో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుంటు పడింది

- హైడ్రా తీసుకువచ్చి పేద ప్రజలు ఇల్లు కూల్చారు – పెద్దలను బెదిరించి డబ్బులు వసూలు చేయడం హైడ్రా లక్ష్యం
- రెండేళ్లలో తిరిగి రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయం
- అధికారంలోకి వచ్చాక సుల్తాన్ పల్లి,ఘాన్సిమియ గూడ భూములపై విచారణ జరిపిస్తాం
- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్
- మాజీ మంత్రి సబిత రెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య 500 మందితో బిఆర్ఎస్ లో చేరిక
- బిఆర్ఎస్ భవన్ లో మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్యకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్






రాజేంద్రనగర్, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పై ఎనలేని దెబ్బ తగిలిందని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ దాదాపు 500 మంది తన అనుచరులతో ఆదివారం హైదరాబాద్లో బిఆర్ఎస్ భవన్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడ్డప్పు నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా కొంటుపడిందని అన్నారు.

కూతుళ్ల పెళ్లిలు చేయాలన్న, పిల్లల చదువులకు భూముల అమ్మాలన్న కొనేవారే కరువయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే హైడ్రానిక్ తీసుకువచ్చి పేద ప్రజల ఇల్లు కూల్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారన్నారు. హైడ్రా కేవలం పేద ప్రజలు ఉండడానికి నిర్మించుకున్న ఇండ్లనే కొలుస్తుంది కానీ పెద్ద పెద్ద వ్యాపారస్తులై జోలికి వెళ్లడం లేదన్నారు. వారిని బెదిరించి డబ్బులు వసూలు చేయడం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాను ఉపయోగించుకుంటున్నారన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మూసి ఒడ్డున కడుతున్న నిర్మాణం వద్దకు హైడ్రా ఎందుకు వెళ్ళదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత అన్నది చెరువుల ఇల్లు ఉంటే కూల్చడం లేదు, పట్నం మహేందర్ రెడ్డి కొత్వాల్ గూడ హిమాయత్ సాగర్ చెరువు లోనే ఉంది, మంత్రి వివేక్ వెంకటస్వామిది, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కెవిపి రామచంద్ర రావు వీళ్ళందరివి ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధిలో ఉన్నాయని ఇవి హైడ్రాకు కనిపించడం లేదా అన్నారు. పేదల ఎక్కువలున్నారు మరి వీటి జోలికి ఎందుకు వెళ్లడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తానని చెప్పుకోవడం కాదు మొదట కళ్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం పెడతానని హామీ ఇచ్చావు కదా అది నెరవేర్చు అన్నారు. రాజేంద్రనగర్ అభివృద్ధిని అడ్డుకున్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభివృద్ధి కొరకు పార్టీ మారాలని చెప్పుకుంటున్నారు కానీ ఎవరి అభివృద్ధి కొరకు మారారో చెప్పాల న్నారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, అధికారంలోకి వచ్చాక శంషాబాద్ మండలంలోని సుల్తాన్ పల్లి,ఘాన్సిమియ గూడ భూములపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.

ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు సహకార సంఘం డైరెక్టర్లు ప్రమోద్, నరసింహ, మాజీ ఎంపిటిసిలు గణేష్, గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ ఇస్రా నాయక్, మాజీ ఉపసర్పంచులు బుద్ధం నారాయణ, మహేష్ యాదవ్, సురేష్ నాయక్, తోపాటు దాదాపు 500 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మశాన వాటికల్లో పూజల కోసం పరిశుభ్రత కార్యక్రమంలో జంపన ప్రతాప్..



బోయినపల్లి, అక్టోబర్ 19. (ప్రజాజ్యోతి) : న్యూ బోయినపల్లి చిన్నతోకట్ట, బాపూజీనగర్, ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్‌లో మౌంట్ కర్మెల్ స్కూల్ ఎదురుగా ఉన్న స్మశాన వాటికల్లో పూజల కోసం కంటోన్మెంట్ బోర్డు అధికారులు పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆదివారం స్మశాన వాటికల్లో జరుగుతున్న పరిశుభ్రత పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీపావళి సందర్భంగా స్థానికులు తమ పూర్వీకుల సమాధుల వద్ద పూజలు చేసి, దీపాలు వెలిగించి, నైవేద్యం సమర్పించడం పరంపరగా కొనసాగుతోందని తెలిపారు. ఈ పూజలు చేయడం ద్వారా మరణించిన వారి ఆత్మలకు శాంతి లభిస్తుందనే విశ్వాసం ప్రజల్లో ఉందన్నారు.అలాగే బోర్డు అధికారులు, సిబ్బంది సమన్వయంతో స్మశాన వాటికలు పూర్తిగా శుభ్రపరిచినట్లు, భక్తులు సౌకర్యంగా పూజలు చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జంపన ప్రతాప్ తెలిపారు.

# దీపావళి పండుగా సందర్బంగా ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి

### – రాత్రి 8 గంటల నుండి 10 గంటల మధ్య మాత్రమే క్రాకర్లు కాల్చవచ్చులి

### – ఏసీపీ శశాంక్ రెడ్డి హెచ్చరిక





చిలకలగూడ, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) : దీపావళి పండుగ సందర్భంగా ఎలాంటి అపశ్రుతులు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి తెలిపారు. ప్రజల భద్రత, శాంతి భద్రత పరిరక్షణే పోలీసుల ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఏసీపీ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ దీపావళి పండుగను ఆనందంగా బాధ్యతతో జరుపుకోవాలి అన్నారు. తమ కుటుంబంలోని చిన్న పిల్లలు క్రాకర్లు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణలో ఉండాలి. సమీపంలో ఇసుక, నీళ్లు, బ్లాంకెట్ వంటి అత్యవసర సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలి. శబ్దం తక్కువగా వచ్చే క్రాకర్లు మాత్రమే కాల్చండి, శబ్ద కాలుష్యాన్ని తగ్గించండి అని అన్నారు. అలాగే విందంగా సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రాత్రి 8 గంటల నుండి 10 గంటల మధ్య మాత్రమే క్రాకర్లు కాల్చవచ్చని చెప్పారు. పబ్లిక్ రోడ్ల పై క్రాకర్లు కాల్చడం, లేదా రోడ్ల పై విసరడం హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్ 67 (%బ%) ప్రకారం నేరమని హెచ్చరించారు. ప్రజలు క్రాకర్లు కొనుగోలు చేసేటప్పుడు తమ వాహనాలను పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపేయాలి. 18 ఏళ్లలోపు పిల్లలను క్రాకర్ల షాపులకు తీసుకెళ్లరాదు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని ఏసీపీ శశాంక్ రెడ్డి స్పష్టం చేశారు. దీపావళి పండుగ సందర్భంగా క్రాకర్స్ దుకాణాల దారులు నిబంధనలకు విరుద్ధంగా దుకాణంలో ఏర్పాటు చేస్తే వాటిని సీజ్ చేస్తామని తెలిపారు.

# దీపావళి వేడుకల్లో అనాధ పిల్లలతో ఆనందం పంచుకున్న "టీంవిఫర్‌యు ఫౌండేషన్"





సికింద్రాబాద్, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) : దీపావళి పండుగను ఆనందంగా జరుపుకునే క్రమంలో "టీం వి ఫర్ యు ఫౌండేషన్" ఆధ్వర్యంలో అద్భుతమైన సేవా కార్యక్రమం చేపట్టింది. రఘునందన్ మామిళ్లపల్లె దాత సహకారం తో అమన్ వేదిక లోని అనాధ నిరుపేద పిల్లలతో కలిసి దీపావళి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలకు స్వీట్ బాక్సులు, క్రాకర్లు అందజేసి వారితో పండుగ సందడి పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఫ్‌టీపిసి తెలంగాణ మీడియా చైర్మన్ మున్నూరు చందు, జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యం హాజరై పిల్లలతో కాసేపు గడిపారు. పిల్లలలో ఆనందం నింపిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. టీం వి ఫర్ యు ఫౌండేషన్ చైర్మన్ భానుమతి సుంకరి, ప్రధాన కార్యదర్శి రామ్ సుంకరి మాట్లాడుతూ ప్రతి పండుగలో మనతో పాటు సమాజంలో వెనుకబడిన పిల్లలు కూడా సంతోషంగా జరుపుకోవాలన్నదే మా లక్ష్యం. రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తాం" అని తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ మామిళ్లపల్లె మాట్లాడుతూ పండుగ అంటే వెలుగులు మాత్రమే కాదు, మనసులను వెలిగించడం కూడా అని ఆర్ఫనేజ్ పిల్లలతో పండుగను జరుపుకోవడం ఎంతో సంతృప్తిని ఇస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, సేవా కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపావళి ఉత్సాహాన్ని నిండుగా ఆస్వాదించారు. దీపావళి అంటే వెలుగుల పండుగ%లల% ఈ సారి ఆ వెలుగులు పిల్లల ముఖాల్లో కనిపించాయి తెలిపారు.

# తలకొండపల్లి బీసీ జేఏసీ నూతన కార్యవర్గం ఎన్నిక

### – తలకొండపల్లి జేఏసీ చైర్మన్‌గా గుజ్జారి రాఘవేందర్



తలకొండపల్లి అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం మండలంలోని బీసీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జేఏసీ చైర్మన్ గా గుజ్జారి రాఘవేందర్,గౌరవ చైర్మన్‌గా తిరుమణి నిర్మల,పద్మ నరసింహ, సిఎల్ శ్రీనివాస్ యాదవ్, బక్కి కుమార్,వైస్ చైర్మన్‌గా బోసు వెంకటయ్య, టి.రవి గౌడ్,పుట్ట పాండు, కానుగుల వెంకటయ్య, అడ్వైజర్‌గా విష్ణువర్ధన్,ప్రధాన కార్యదర్శులుగా రవీందర్ యాదవ్,అనిల్ ముదిరాజ్, బాల కుమార్ గౌడ్, శ్రీశైలం యాదవ్, నూకం వెంకటయ్య, కోశాధికారులుగా వెంకటాచారి, టి.విష్ణు గౌడ్,ప్రసాద్, కటికెల శేఖర్ యాదవ్,నీలకంఠం పాండు, కార్యదర్శులుగా మల్లేష్ యాదవ్,లింగం గౌడ్, రామాంజనేయులు, కెంచ రమేష్, చంద్రయ్య ముదిరాజ్, ఆర్ భాస్కర్, కార్యదర్శిగా జె రమేష్, శ్రీకాంత్ గౌడ్, పాండు యాదవ్,బాలకృష్ణ సోషల్ మీడియా ఇంచార్జ్ బోల యాదగిరి, వెంకటేష్, మల్లేష్, స్వామి గౌడ్,వట్టేల శేఖర్, లీగల్ అడ్వైజర్‌గా కృష్ణ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విదంగా 27 మందిని ఈసీ మెంబర్స్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు జేఏసీ చైర్మన్‌గా ఎన్నికైన గుజ్జారి రాఘవేందర్‌ను సన్మానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ సాధించడమే తమ కార్యవర్గ లక్ష్యమని జేఏసీ చైర్మన్ తెలిపారు.

# రేజ్లింగ్ క్రీడాకారులకు జంపన ప్రతాప్ సన్మానం..



బోయినపల్లి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) : 69వ హైదరాబాద్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జియాగూడలో జరిగిన అండర్–17 రేజ్లింగ్ పోటీల్లో న్యూ బోయినపల్లి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో జ్యోతి రాజ్ రజత పతకం, రాంచరణ్ ప్రణీత్ కుమార్ బ్రాంజ్ పతకాలు సాధించడం ద్వారా ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు శ్రీ జంపన ప్రతాప్ విజేతలైన విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రేజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్, దుర్గయ్య, వాసు గౌడ్, కరణ్ సింగ్, వెంకటేష్, సత్యనారాయణ, యాదగిరి, మధు, సురేష్, బచ్చన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల తర్వాత రేషన్ కార్డు మంజూరు ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు


### – పేద ప్రజలకు న్యాయం చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం

### – 9 ఏండ్ల తర్వాత బియ్యం తీసుంటున్న కావాలి మోహన్



మోమిన్‌పేట్ అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి) : పెళ్లి జరిగి కుటుంబంగా ఉన్నప్పటికీ తొమ్మిది సంవత్సరాలుగా రేషన్ కార్డు రాక ఇంతకాలం ఎదురుచూసిన ఒక కుటుంబానికి ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు మంజూరు చేసింది. వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామానికి చెందిన కావాలి మోహన్ కుటుంబానికి కొత్త రేషన్ కార్డు మంజూరు అయింది.దీంతో ఆ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ఒక్కొక్కటిగా పరిష్కరించడం ప్రారంభించిందని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను వేగంగా అమలు చేస్తోందని ప్రశంసించారు."మాకు పెళ్లి అయి 9 ఏండ్లు అయ్యింది. ఇప్పటివరకు రేషన్ కార్డు రాలేదు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఇప్పుడు మాకు కార్డు వచ్చింది. ఈ సంతోషాన్ని మాటల్లో చెప్పలేం" అని లబ్ధిదారులు కావాలి మోహన్ పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ ప్రతి ఇంటికీ న్యాయం చేయాలనే దిశగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని గ్రామ ప్రజలు అభినందించారు.

# బషీరాబాద్‌లో ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్ పథ సంచాలన్



బషీరాబాద్ అక్టోబర్ 19(ప్రజాజ్యోతి) : ఆర్ఎస్ఎస్(రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) స్థాపించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బషీరాబాద్ మండల కేంద్రంలో ఆదివారం రోజు ఆర్ఎస్ఎస్ పథ సంచాలన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ద వోలార్ ఒకాస్ పాఠశాల నుండి ప్రారంభించి ప్రధాన వీధుల గుండా పథ సంచాలన్ నిర్వహించారు. స్థానిక ప్రజలు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ వల్ల ఆధ్యాత్మిక చింతన, సేవాభావం దేశభక్తి, హిందూ ధర్మం పునరుద్ధరణ ఏర్పడుతుందని తెలిపారు.

## త్రయోదశి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ

అఖండ నవజ్యోతి కార్తీక దీపారాధన ప్రారంభం.

జగిత్యాల టౌన్ ,అక్టోబర్19, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణములో ని చింతకుంట చెరువు సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య దేవాలయం లో 2025అక్టోబర్ 19 ఆదివారం (భానువాసరే ఆశ్వీయుజ మాసం శుక్ల పక్షం త్రయోదశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో సూర్య భగవానుని కి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర వ్వహించారు. త దుప రి దేవాలయములో అఖండ నవ జ్యోతి కార్తిక దీపారాధన ప్రార భించారు. 2 0 2 5 అక్టోబర్19 నుండి మొదలు కొని తేదీ:2025 నవంబర్ 18 ధన్వంతరి జయంతి వరకు నెల రోజులు దీపం వెలుగుతు ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వోడ్నాల శ్రీనివాస్, మేనేజంగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, భారతాల రాజసాగర్, గీత, వడ్ల గట్ట శంకర్, వడ్ల గట్ట గోపి, స్వాతి, పెద్ది శ్రీనివాస్, ఎలి మెల్లి సత్యనారాయణ,రాజేష్, సత్యనారయణ, హరిత, రాజేందర్, ప్రవీణ్, వనజ, ప్రవీణ్ అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల అర్బన్, అక్టోబర్ 19,ప్రజాజ్యోతి

జగిత్యాల అర్బన్ రూరల్ మండలాలకు చెందిన 62 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదా రులకు జగిత్యాల మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో పంపిణీ చేసిన జగిత్యాల



శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు యూత్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోండి.

- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు

మల్లాపూర్ అక్టోబర్ 19,ప్రజాజ్యోతి:

ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలని రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని మార్కెట్



యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల లావణ్య-నర్సయ్యలతో కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే లభిస్తుందని, మొక్కజొన్న రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఏలాంటి ఆటంకాలుగా కలగాకుండా వసతులు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

కొడిమ్యాల ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే

కొడిమ్యాల,అక్టోబర్ 19,(ప్రజాజ్యోతి):

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు,శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.ఆదివారం
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వేదికగా కీ.శే.మేన్నేని ప్రేమలత-మురళీధర్ రావు స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ లీగ్ ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. vసెప్టెంబర్ 21నుంచి ప్రారంభమైన కొడిమ్యాల ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) అక్టోబర్ 1న ముగియగా చివరిరోజు



రాయల్ సూపర్ కింగ్స్ గోల్కొండ రాజు టీం,పిడుగు అనిల్ రెడ్డి టీం జట్ల మధ్య హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచులో రాయల్ సూపర్ కింగ్స్ జట్టు విన్నర్ గా,పిడుగు అనిల్ రెడ్డి టీం రన్నర్ గా నిలిచింది.గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతిగా రూ.22,222 వేలు,ద్వితీయ బహుమతిగా రూ.11,111 వేలు,మూడవ బహుమతిగా రూ.5,555 వేలు,నాల్గవ బహుమతిగా రూ.3,333 వేల నగదుతో పాటు షీల్డులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,మెయిన్ స్పాన్సర్ సింగిల్ విండో చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో మోహన చారి,లక్ష్మణ్,సురేందర్ రెడ్డి,డేవిడ్ సన్,రాకేష్,మహేష్,నాగార్జున,శేఖర్,హుజు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ను చంపిన రియాజ్ ను ఎన్కౌంటర్ చేయాలి

- కోరుట్ల నియోజకవర్గ రాష్ట్ర బీజేపీ నాయకులు డాక్టర్ రఘు

మెట్ పల్లి,అక్టోబర్ 19 ప్రజాజ్యోతి

విధి నిర్వహణలో ఉన్న రక్షకభటుడిని అత్యంత రాక్షసంగా పొడిచి చంపిన హంతకుడు రియాజ్ ను వెంటనే ఎన్కౌంటర్ చేయాలి. శాంతి భద్రతల విషయంలో పోలీసుల ప్రాణాలకే రక్షణ కరువైన దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొనడం తీవ్ర విచారకరం. పాత నేరస్తుడిని విచారించేందుకు తీసుకు వెళుతుండగా శుక్రవారం నడిరోడ్డుపై విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ ప్రమోద్ ను కత్తితో పొడిచి చంపడం రాష్ట్ర పోలీసు యంత్రాంగానికే సవాలుగా మారింది. ఇది కూడా ఎక్కడో అడవి ప్రాంతంలోనో, లేక మారుమూల పల్లెల్లో చోటు చేసుకున్నది అంటే సరే. కానీ నిజామాబాద్ మహా నగరంలో నడిరోడ్డుపై ఇంతటి దారుణం చోటు చేసుకుంది అంటే రాష్ట్ర ప్రభుత్వము ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తోంది. అసలు ఆ నిందితుడికి మారణాయుధాలు ఎలా లభ్యమయ్యాయి..? ఇంతకుముందు ఇంకా ఎంతమందిని ఈ విధంగా చంపాడు. వెలుగులోకి రాని కేసులు ఇంకా ఎన్ని ఉన్నాయో. అన్ని కూడా వెలికి తీసి ఇంతటి క్రూరమైన మనస్తత్వం కలిగిన హంతకులను రాష్ట్ర పోలీసు యంత్రాంగం స్పందించి వెంటనే ఎన్కౌంటర్ చేయాలి. ఓటు బ్యాంక్ రాజకీయాలు మానుకోండి రోడ్డుపై పిల్లి చనిపోతేనో, లేక కుక్క చనిపోతేనో స్పందించే జంతు ప్రేమికులు ఉన్నారు. కానీ, విధి నిర్వహణలో అత్యుత్తమ కర్తవ్యం నిర్వహిస్తున్న ఒక కానిస్టేబుల్ హత్యకు గురైతే స్పందించేందుకు మనసు రాకపోవడం విచిత్రం. అటు ఉద్యోగ సంఘాలు కానీ, ఇటు తోటి పోలీసు సంఘాలు కానీ, మానవ హక్కులు కానీ స్పందించకపోవడం చాలా బాధాకరం.చేతిలో మారణ ఆయుధాలు ధరించి తిరుగుతున్న వ్యక్తికి ఉగ్రవాదిని మించిన క్రూరమైన మనస్తత్వం ఉందనే విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలి. హంతకుడి కులము, లేక మతము చూసి భయపడకుండా, జరిగిన దుర్మార్గాన్ని ముక్తకంఠంతో



ఖండించాలి. జరిగిన దారుణానికి జవాబు చెప్పాలి. బాధితులకు బాసటగా నిలవాలి. అదే మానవ ధర్మం. కర్తవ్య నిష్ఠలో ప్రమోద్ ఆదర్శం ప్రాణాలకు తెగించి కర్తవ్య నిష్ఠ నిర్వహిస్తున్న ప్రమోద్ పోలీస్ యంత్రాంగానికి ఆదర్శం. నేరస్తులను పట్టుకోవడంలో ప్రమోద్ చేసిన సాహస చర్య పోలీసులందరికీ మార్గదర్శకం ప్రభుత్వం ఆదుకోవాలి విధి నిర్వహణలో ఉన్న ప్రమోద్ ను అత్యంత క్రూరంగా చంపడం తీవ్రంగా కలచి వేస్తున్న అంశము. ఆ కుటుంబానికి ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుం టున్నాము. ఒక నరహంతకుడి చేతిలో హత్యకు గురైన ప్రమోద్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలి ఉగ్రవాద మనస్తత్వం కలిగిన నరహంతకుడు రియాజ్ ను ఎన్కౌంటర్ చేయడమే ప్రమోద్ కు నివాళి.విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి పోరాడిన ప్రమోద్ ఆత్మకు శాంతి కలగాలని డాక్టర్ రఘు పేర్కొన్నారు.

## గుండె పోటుతో మృతి చెందిన మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

- రాష్ట్ర అధ్యక్షుడు తొడెటి బాబు

కోరుట్ల అక్టోబర్ 19, ప్రజాజ్యోతి

ఈమధ్యనే గుండె పోటుతో మృతి చెందిన మెకానిక్ సిరికొండ బాలరాజు కుటుంబానికి కోరుట్ల మెకానిక్ సంఘం, తెలంగాణ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ పక్షాన డెబ్బై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.
ఈసందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఆల్ టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు తొడేటి బాబు మాట్లాడుతూ మెకానిక్ ల కష్టాలు నిరంతరం ఆయిల్ గ్రీస్ పెట్రోల్ పొగ వలన అనారోగ్యం పాలై అనేక మంది మెకానిక్ లు అర్థాంతరంగా చనిపోతున్నారని వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తమ వెల్ఫేర్ సొసైటీ నుండి ఎంత చేసిన తక్కువే అని అందరం కలిసి డెబ్బై వేల రూపాయలు బాలరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మెకానిక్ లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని, చనిపోయిన మెకానిక్ కుటుంబానికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం, పిల్లల చదువులు లకు ప్రభుత్వం తోడ్పాటు



అందించాలని బాబు కోరారు.
ఈకార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాసం రాంప్రసాద్, కోరుట్ల గౌరవ అధ్యక్షుడు అడేపు శంకర్,పొలాస నరేష్, రాష్ట్ర కార్యదర్శి ఎం డి ముజమ్మిల్, సాబిర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కటుకం గోవర్ధన్, అల్లే రమేష్,వడ్లకొండ రమేష్,మండలోజి అంజయ్య, ఆర్మూర్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం పోరాటము ఆగదు

బీసీ ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీందర్

జమ్మికుంట, అక్టోబర్19(ప్రజాజ్యోతి ):

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేసేంతవరకు పోరాటము ఆగదని బీసీ



ఉద్యోగస్తుల సంఘము రాష్ట్ర అధ్యక్షుడు దబ్బేట రవీందర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్ అన్నారు.
ఆదివారం పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఈనెల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన జమ్మికుంట బంద్ స్వచ్ఛందంగా, సంపూర్ణంగా జరిగిందని వారు తెలిపారు. ఈ బంద్ కు సహకరించిన వ్యాపార, వాణిజ్య సంస్థల, ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు, పట్టణ, మండల ప్రజలకు, కాంగ్రెస్, బిజెపి, సీపీఎం, సిపిఐ ,ఎస్సీ కుల సంఘ నాయకులకు, సహక రించిన ఇతర సంఘాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ ను అసెంబ్లీలో అన్ని పార్టీల మద్దతుతో తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ కు పంపించడం చాలా సంతోషం అన్నారు. సుప్రీంకోర్టుకు అగ్రకులాలకు చెందిన ఒక వ్యక్తి బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వరాదని పిటిషన్ వేయడంతో కోర్టు కొట్టి వేయడం బాధాకరమన్నారు. అయితే అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ కు మద్దతు ఇస్తున్నందున, కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీ నాయకులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వాన్ని మోడీని ఒప్పించి పార్లమెంటులో బిల్లు పాస్ అయ్యే విధంగా చూడాలని కోరారు. లేనియెడల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ పోరాటాన్ని ఇంకా ఉధృతం చేస్తామని వారు తెలిపారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలతో సహా అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ కు మద్దతు ఇస్తున్నామని ప్రకటించారన్నారు. మరి ఈ పోరాటము ఏ పార్టీ పైన చేస్తున్నారని కొంతమంది మేధావులు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని వారు తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు 19 శాతం, బీసీలకు 50 శాతము మొత్తము 69 శాతం రిజర్వేషన్ అమలు జరుగుతుందన్నారు. అవసరమైతే ఆ రాష్ట్రంలో రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేస్తున్నారో ప్రత్యేకమైన కమిటీ వేసి ,దానిపై అధ్యయనం చేసి, తెలంగాణ రాష్ట్రంలో తప్పకుండా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సమ్మెట సదానందం, దాసరి రామ్మూర్తి గౌడ్, ధర్మల శంకర్ ,రావుల తిరుపతి, గండి రంజిత్ కుమార్, కైలాసకోటి సమ్మయ్య,రా చమల్ల రవి, బూరుగుపల్లి రాము, పసునూటి మల్లికార్జున్, బూరుగుపల్లి నాగరాజు, షనగొండ శ్రీనివాస్, రావుల రాజేందర్, రావుల అంజి తదితరులు పాల్గొన్నారు..

# కార్మిక కర్షక యోధుడు లచ్చన్న గౌడ్ మృతి.

ముంబైలో కార్మిక ఉద్యమాలకు మార్గదర్శకులు

హరిదాస్ నగర్ లో ఘన నివాళులు

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండలం లోని హరిదాస్ నగర్ గ్రామానికి చెందిన లచ్చన్న గౌడ్ శనివారం కన్నుమూశారు .సిరిసిల్ల రైతాంగ పోరాట కాలంలో ఆయన స్ఫూర్తిదాయక పాత్ర పోషించారు. సిరిసిల్ల ప్రాంతంలో జరిగిన రైతాంగ ఉద్యమాలు ఆయన జీవితంపై గొప్ప ప్రభావం చూపాయి.
ఉపాధి కోసం మహారాష్ట్రకు వలస వెళ్లిన లచ్చన్న గౌడ్ ముంబైలోని సాకినాక ప్రాంతంలో కష్టకారి యువజన సంఘం 1979లో స్థాపించారు .కార్మిక సమస్యలపై పరిష్కారానికి ఆయన చేసిన కృషి విశేషం. .
తెలుగు వలస కార్మికుల విద్యాభివృద్ధి కోసం తాను నిర్మించుకున్న ఇంటిపైన మొదటి అంతస్తులో పాఠశాల ,గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి విజ్ఞానాన్ని పంచారు. కార్మిక హక్కుల కోసం ఆయన సాధించిన పోరాటం అనేక మందికి స్ఫూర్తి పూర్తిగా నిలిచింది. బడుగు బలహీన కార్మిక వర్గాల కోసం ముంబైలో తన పోరాటం సాగించారు . చిన్న వయసు వారినైనా పెద్దవారు అయినా అన్నా అని సంబోధిస్తూ ఉండేవాడిని పలువురు గుర్తు చేసుకున్నారు .ఇటీవల స్వగ్రామానికి వచ్చిన లచ్చన్న గౌడ్ తాటి చెట్టు మీద నుండి ప్రమాద వశాత్తు పడి గాయపడ్డారు కొన్ని నెలలు గా మంచానికి పరిమితమై చివరికి శనివారం తుది శ్వాస విడిచారు .గ్రామంలో తీవ్ర విషాదఛాయ అలుముకున్నాయి .మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, సద్ది లక్ష్మారెడ్డి ,జై గౌడ రాష్ట్ర అధికార ప్రతినిధి ముష్కం దత్తాద్రిగౌడ్ ,సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు జాగిరి పరుశురాములు గౌడ్



,కొండ రమేష్ గౌడ్ ,బుర్ర ఉపేందర్ గౌడ్ పందిర్ల లింగం గౌడ్, కార్తీక్ గౌడ్, తదితరులు లచ్చన్న గౌడ్ మరణం పై ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## పార్టీ విజయమే లక్ష్యంగా కష్టపడాలి

చొప్పదండి, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలం అర్నకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకురాలు, మాజీ ఉప సర్పంచ్ తమ్మడి అనిత శ్రీనివాస్ ,మాజీ వార్డ్ సభ్యులు కుక్కల స్వప్న శ్రీనివాస్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.
వీరితోపాటు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితులై ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కష్టపడాలని, కష్టపడిన ప్రతి కార్యకర్త కు సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

సింగిల్ విండో చైర్మన్ గుండారం కృష్ణారెడ్డి

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగల్ విండో చైర్మన్ గుండారం కృష్ణారెడ్డి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, చెస్



డైరెక్టర్ వర్ష కృష్ణ హరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డైరెక్టర్ దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ,చైర్మన్ వివిధ పార్టీల నాయకులు రైతులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో ఇద్దరికీ చూపు

- తుంగలా మహేష్ కుటుంబం మానవీయ నిర్ణయం

రామగిరి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) :

నేత్రదానం మనిషి చేయగలిగే అతి పెద్ద సేవ అని క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ పేర్కొన్నారు. కల్వచర్ల గ్రామానికి చెందిన



తుంగలా మహేష్ మృతి చెందగా, ఆయన కుటుంబస భ్యులు భార్య రమాదేవి, తల్లిదండ్రులు బక్కమ్మ-సమ్మయ్య, తమ్ముడు సుధాకర్ నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు. సెంటినరీ కాలనీ ఆఫ్ లయన్స్ క్లబ్ సదాశయ ఫౌండేషన్ సహకారంతో 1 ఇద్దరు చూపు కోల్పోయినవారికి కొత్త వెలుగును మహేష్ కుటుంబ సభ్యులు నింపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి, సభ్యులు కాటం సత్యం, ఆకుల నారాయణ, బంగారి భూమయ్య, బెల్లాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో "స్నేహ మిలన్"

చొప్పదండి, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):

చొప్పదండి వరలక్ష్మి పంక్షన్ హల్ లో హిందూ ఉత్సవ సమితి ముఖ్య కార్యకర్తలు,దాతల తో "స్నేహ మిలన్" కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. హిందూ ఉత్సవ సమితి రాబోవు కార్యక్రమాలు, చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు, రాంలీల కార్యక్రమం, జరిగిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించటంతో పాటు, హిందూ ఉత్సవ




సమితి కోశాధికారి దండె మహేష్ వార్షిక ఆదాయ వ్యయాలను ప్రకటించగా సభ్యులందరు ఆమోదించారు.ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ డి సి ఓ గుర్రం ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ హిందూ సమాజ సంక్షేమమే ధ్యేయంగా పట్టణంలో పలు కార్యక్రమాలు చేయడం, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గోనడం హిందువులు ఐకమత్యం అవుతున్నారని అనడానికి నిదర్శనం అని, హిందువులందరూ ఏకమై సనాతన ధర్మాన్ని కాపాడంలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, రాంలీల కన్వీనర్ కటుకం మహేశ్, కో-కన్వీనర్ మోలుమురి రమేష్, కోశాధికారి దండే మహేష్ ఉత్సవ సమితి సభ్యులు సిరిపురం భూమయ్య, కొల్లూరి ఆనందం, దూస రాము, దండే లింగన్న, గుండేటి శివ శంకర్, గుర్రం రాంరెడ్డి, తొడుపునూరి లక్ష్మయ్య, ఓల్లాల కృష్ణ హరి, జగన్, పబ్బ సత్యనారాయణ, అనుమండ్ల సత్యం, బ్రహ్మణపెల్లి నాగరాజు, అనుపురం లింగయ్య, చల్ల అనూష్, అనుకారి సాయిక్రిష్ణ, గుర్రం సమర్ రెడ్డి, పుదరి మధు, శ్రీగాద హరీష్, గంగు సంపత్, జాగిరి రాజేందర్, కోటగిరి ప్రశాంత్, మేడి శ్రీనివాస్, దండే సత్యానందం, మోలుమురి అశోక్, అర్ధవెల్లి శ్రీనివాస్, సులువ సంతోష్, స్వర్గం మహేష్, వరుణ్, సిరిపురం గంగారాం, శ్రీనివాస్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యపై రాజీ లేదు

- అంతర్జాతీయ ప్రమాణాలతో
- నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం
- బోనకల్ లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు పరిశీలన
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు. నిర్మాణంలో ఎక్కడ రాజీ పడవద్దని అధికారులకు ఉపముఖ్యమంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో చర్చించిన ఉపముఖ్యమంత్రి.యంగ్ ఇండియా స్కూల్ కోసం



సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని చెప్పారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు.యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ కన్ స్ట్రక్షన్ ప్లాన్ ని పరిశీలన చేశారు.నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలిగి తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని చెప్పారు.తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టింది.విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలి

జిల్లా కలెక్టర్ జితేష్.వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 19, ప్రజా జ్యోతి

ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని




అన్నారు ,ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ
పండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. సురక్షితమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవడంతోపాటు ప్రమాదాలను నివారించుకోవాలని, పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా హరితదీపావళి జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ప్రజలందరూ దీపావళిని ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలి

భద్రాచలం, అక్టోబరు 19,ప్రజా జ్యోతి :



భద్రాచలం ఏజెన్సీలో ఉండే ప్రజలందరూ దీపావళిని ఆనందోత్సాహాల నడుమ కుటుంబ సమేతంగా జరుపుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట వెల్లడించారు. జిల్లా, డివిజన్ స్థాయి అధికారులందరూ కుటుంబాలతో ఆనందంగా గడపాలని, మందుగుండు సామాగ్రి కాల్చే సమయంలో జాగ్రత్తలు వహించాలని కోరారు.

# పట్టణంలో ప్రారంభమైన దీపావళి సందడి

భద్రాచలం, అక్టోబరు 19,ప్రజాజ్యోతి :

భద్రాచలంలో దీపావళి సందడి ప్రారంభమైంది. ఈసారి పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయం సమీపంలో బాణసంచా దుకాణాలను ఏర్పాటు



చేయడంతో ఆదివారం భద్రాచలంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు టపాసులను కొనుగోలు చేశారు. అలాగే పట్టణంలోని పలు కాలనీలో చిన్నారులు బాణసంచా – కాల్చుతూ సందడి చేస్తున్నారు. దీపావళి సందర్భంగా సోమవారం ఇళ్లల్లో ప్రత్యేక పూజలు, నోములు నిర్వహించేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. దీంతో పట్టణంలోని వ్యాపార సముదాయాలన్ని ప్రజల రద్దీతో దర్శనమిస్తున్నాయి.

# అఖిల భారత ప్రజాతంత్ర మహాసభను జయప్రదం చేయండి...మాచర్ల భారతి

సత్తుపల్లి అక్టోబర్19(ప్రజా జ్యోతి)

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సత్తుపల్లి డివిజన్ మహాసభ ఈనెల 27న సత్తుపల్లి పట్టణంలో జరిగే మహాసభను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రావి వీర వెంకయ్య భవనంలో మహిళా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళల సమాన హక్కుల కోసం, విద్య, బాల్య వివాహ నిషేధం, ఆస్తి హక్కు చట్టం, వరకట్న వేధింపుల నిరోధానికి ఐపిసి 498 ఎ సెక్షన్, కేంద్ర,రాష్ట్ర మహిళా కమిషన్లు, ద్రోహింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థల 50% రిజర్వేషన్లు తదితరాల కోసం మహిళా సంఘం ఆధ్వర్యంలో మహత్తరమైన పోరాటాలు చేసి హక్కులు సాధించుకుందన్నారు.చీప్ లిక్కర్ ప్రవేశపెట్టడానికి వ్యతిరేకిస్తూ పోరాడి, దానిని నిలువరించడంతోపాటు, లక్షల సంఖ్యలో ఉన్న ఇంటి పని వారిని సంఘటితపరిచి స్నేహ ఇంటి పని వాళ్ళ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి, కనీస వేతన చట్టం సాధించిందన్నారు. పని హక్కు, ఆహార భద్రత, మద్యం, ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం తదితర అంశాలపై వేలాదిమంది మహిళలను కూడగట్టి హక్కులను సాధించుకుందన్నారు. మహిళలపై పెరుగుతున్న హింస, అభద్రత, నిరుద్యోగం, తగ్గుతున్న స్త్రీ, పురుష నిష్పత్తి, విద్య – వైద్యం ప్రజలందరికీ అందుబాటులో లేకపోవడం, పెరుగుతున్న నిత్యవసరాల ధరలు, వారిని సమస్యల సుడిగుండంలోకి నెట్టివేస్తున్నాయి అన్నారు. మహిళలను మళ్లీ నాలుగు గోడలకు పరిమితం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తిరోగమన విధానాలు ముందుకు చేస్తున్నాయి. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పదేళ్ల కాలంలో మహిళలు, మైనార్టీలు, నూతనంగా ఉన్నాయన్నారు. సమాజంలో స్త్రీలు, బాలికల పైన హింస, అత్యాచారాలు ఆగాలంటే, కఠినమైన చట్టాలతో పాటు, సామాజిక వ్యవస్థలు మార్పు రావాలన్నారు. నయా ఉదారవాదం పెంచి పోషిస్తున్న వినిమయ సంస్కృతిపై యుద్ధం చేయాలన్నారు. శీలం కరుణ అధ్యక్షతన సమావేశం జరిగింది.



దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందన్నారు. మహిళలపై పెరుగుతున్న వేధింపులు, అత్యాచారాలు, హింస సమాజాన్ని సవాల్ చేస్తున్నాయన్నారు. మేజర్ లైన యువతి యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కును కాలుస్తూ , కుల దురహంకర హత్యలు పెరుగుతున్నాయి అన్నారు. పేదల నడ్డి విరుస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలు పుట్టగొడుగుల్లా విస్తరిస్తున్నాయన్నారు. లక్షల సంఖ్యలో ఉన్న డ్వాక్రా మహిళల సమస్యలు నిత్య

ఈ సమావేశంలో సత్తుపల్లి, పెనుబల్లి, సత్తుపల్లి టౌన్, తల్లాడ మండల అధ్యక్ష కార్యదర్శులు జాజిరి జ్యోతి, మిట్టపల్లి నాగమణి, చెరుకు కుమారి, లలిత, లక్ష్మి కుమారి, పాకలపాటి ఝాన్సీ, బండి సత్యవతి, రజిని, పుష్పవల్లి, ప్రభావతి, రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణ ఏకల్ అభియాన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బోడ పుణ్య

టేకులపల్లి,అక్టోబర్19,ప్రజాజ్యోతి :

ఉత్తర తెలంగాణ ఏకల్ అభియాన్ ఉపాధ్యక్షుడిగా బోడ పుణ్య నాయక్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకల్ అభియాన్ నాన్ ప్రాఫిట్ మేకింగ్ సంస్థలో ఉత్తర తెలంగాణ విభాగానికి ఉపాధ్యక్షనిగా నియమించడానికి కృషి చేసిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏకల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సతీష్ ఖండేల్వాల్ నా వెన్నంటే ఉండి నడిపిస్తూ సంస్థలు అగ్రస్థానానికి వచ్చేలా చేశారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంస్థ ద్వారా ఏజెన్సీ గ్రామాలలోని గిరిజన పిల్లలకు విద్య, ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకల్ అభియాన్ నార్త్ తెలంగాణ శాఖ



ప్రభాకర్ సమితి సభ్యులు,ఉత్తర తెలంగాణ సంభాక్ సమితి సభ్యులు, ఉత్తరాంధ్ర సంభాక్ సమితి సభ్యులు, విజయవాడ అంచల్ సమితి, భద్రాద్రి కొత్తగూడెం అంచల్ సమితి సభ్యులు, ఉపాధ్యక్షుడు అప్పలరాజు, కార్యదర్శి వాసుదేవరావు, ఏకల్ పూర్తి సమయ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ భద్రాచలం, వికాస తరంగిణి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

భద్రాచలం, అక్టోబరు 19,ప్రజాజ్యోతి :

భద్రాచలంలోని కొత్తకాలనీలో ఆదివారం లయన్స్ క్లబ్, వికాస తరంగిణి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి.రాజశేఖర్, డాక్టర్ అక్కినేని లోకేష్, డాక్టర్ శ్రీక్రాంతి, డాక్టర్ తేజస్వినిలు సేవలందించారు. ఈ వైద్య శిబిరంలో సాధారణ సమస్యలతో పాటు ఇతర వ్యాధులతో వారికి ఉన్న సమస్యలను వైద్యుల దృష్టికి తీసుకురాగా ఉచితంగా మందులు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కమలా రాజశేఖర్, సిద్దారెడ్డి, వికాస తరంగిణి అధ్యక్షులు వెంకటాచారి, గాదె మాధవరెడ్డి, పరిమి సోమశేఖర్ లు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు ప్రత్యేక అభిషేకం, స్వర్ణ పుష్పార్చన

నిత్యన్నదాన పథకంకు రూ. లక్ష విరాళం

భద్రాచలం, అక్టోబరు 19,ప్రజాజ్యోతి :
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ఆదివారంను పురస్కరించుకొని అంతరాయలంలో ఆర్జిత సేవల్లో భాగంగా ప్రత్యేక అభిషేకం, స్వర పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. ఈ సేవల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్య కల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు. ఆలాగే దేవస్థానం



నిత్యన్నదాన పథకంకు రూ.1,00,000, ను సికింద్రాబాద్కు చెందిన కడియాల సత్యనారాయణ– కమల దంపతులు అందజేశారు.

# ప్రజాసంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా కార్తీక్

భద్రాచలం, అక్టోబరు 19,ప్రజాజ్యోతి :

ప్రజా సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా కుసిని కార్తీక్ ను ఎన్నుకున్నారు. ఆదివారం భద్రాచలంలో జరిగిన ప్రజా సంక్షేమ మండల సమాఖ్య సమావేశం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి పౌలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రజా సంక్షేమం కోసం ప్రజల హక్కుల సాధన కోసం పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు.
అందులో భాగంగా కుసిని కార్తీక్ ను మండల నాయకుల ఉమ్మడి నిర్ణయం మేరకు ఎన్నుకోవడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో శాంతిరాజ్, యేసు, దశంబాబు, రామకృష్ణ, మురికి శ్రీను, భాస్కర్, యేసు, సామేలురాజు పాల్గొన్నారు.



# ప్రమాదరహితంగా దీపావళి జరుపుకోవాలి

– ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు

పినపాక,అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):

దీపావళి పండుగను ఆనందంగా, ప్రమాదరహితంగా జరుపుకోవాలని ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు కోరారు. ఆదివారం పినపాక మండలం ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ లో మాట్లాడారు. టపాసులు పేల్చేటప్పుడు నిర్లక్ష్యం ప్రాణాంతకమవుతుందని హెచ్చరించారు. పిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే టపాసులు పేల్చాలని, గ్యాస్ సిలిండర్లు, పెట్రోలు, డీజిల్ వంటి ద్రవ ఇంధనాల సమీపంలో టపాసులు కాల్చరాదని సూచించారు.బహిరంగ ప్రదేశాల్లో టపాసులు కాల్చేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా, శబ్ద కాలుష్యం నియంత్రణ నిబంధనలు పాటించాలని సూచించారు.అనుమతి లేకుండా టపాసుల దుకాణాలు లేదా గిడ్డంగులు ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్ లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరిస్తేనే పండుగ సురక్షితంగా, సంతోషంగా సాగుతుందని సీఐ అన్నారు.



# దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకోవడం మన సంప్రదాయమన్నారు.కుల,మత,వర్గాలకు అతీతంగా అందరినీ ఏకం చేసే పండుగ దీపావళి అని పేర్కొన్నారు. ప్రతి ఇంటా ఈ దీపావళి



ఆనంద దీపావళి కావాలని అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని నామ ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు నామ సూచించారు. ఈ దీపావళి ప్రజలందరికీ సర్వ శుభాలు, శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని నామ ఆ భగవంతుని ప్రార్థించారు.

# అయ్యప్ప ఆలయ దశమ వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరించిన మానస నాని

సత్తుపల్లి అక్టోబర్19(ప్రజా జ్యోతి )

శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం సత్తుపల్లి దశమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ వారిచే ముద్రించిన కరపత్రాన్ని ఆదివారం దేవాలయ ప్రాంగణంలో మానస నాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 30వ తేదీ సత్తుపల్లి శ్రీ హరిహరాత్మజా అయ్యప్ప స్వామి దేవాలయ



దశమ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, మహా పడిపూజ కార్యక్రమం కేరళ తంత్రి బ్రహ్మశ్రీ మధుసూదనన్ నంబూద్రి , ఆలయ అర్చకులు శ్రీ వెంకట సురేష్ ఆచార్యులు చే నిర్వహించబడుతుందని, ఈ మహా పడిపూజ కార్యక్రమంలో దీక్షాదారులు, భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు. అక్టోబర్ 30వ తేదీ జరిగే మహా పడిపూజ కార్యక్రమానికి 10వేల మంది దీక్షా దారులు భక్తులకు ఏర్పాటు చేస్తున్నట్టుగా ఆలయ కమిటీ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు శ్రీ ద్రోణంరాజు మల్లికార్జునశర్మ గురు స్వామి, భీమిశెట్టి శ్రీనివాసరావు, ఉడతనేని మధు, కొత్తూరు కోటేశ్వరరావు, మిరియం సురేష్, మట్ట శివ, తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగులు మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే రాగమయి

3వేల మంది నిరుద్యోగులకు ఉపాధి.

సత్తుపల్లి అక్టోబర్19(ప్రజా జ్యోతి)

ఈనెల 26న జరిగే మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఈనెల 23,24,25 తారీకుల్లో స్థానిక క్యాంప కార్యాలయంలో ఫ్రీ ఇ ంట ర్వ్యూ, కోచింగ్ నిర వ్వహిస్తున్నామ ని, 26వ తేదీన రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ మెగా జాబ్ మేళా కు నిరుద్యోగుల 10వ తరగతి ఆపైన చదివిన విద్యార్థులు హాజరు కావచ్చు అని, సుమారు 50 కంపెనీలు, మూడు వేల మందికి ఉపాధి అవకాశం కల్పించే విధంగా జాబ్ మేళాను ఏర్పాటు చేశామని, దీనిని సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం05:00 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని అన్నారు. నిరుద్యోగులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్థిరపడాలని కోరినారు. హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగాలు సంపాదించుకోవచ్చు అని తెలిపారు.



# నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి అక్టోబర్19(ప్రజా జ్యోతి)

నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరికి దీపావళి పండుగ సందర్భంగా దీపావళి శుభాకాంక్షలు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రతి ఒక్కరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించి,విజయానికి సాంకేతంగా దీపావళి పండుగ జరుపుకోవాలని, ప్రతి ఇంట్లో వెలుగులు విరజిమ్మే విధంగా, సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని, బాణసంచా కాల్చేటప్పుడు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, కాటన్ దుస్తులు ధరించి,షూస్ వేసుకొని, పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని బాణసంచా కాల్చాలని సూచించారు. జాగ్రత్తలు పాటిస్తూ ఎవరికి ఒక్కరు కూడా ఇబ్బంది పడకుండా పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మోతుగూడ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు దివ్యచక్ర వాహనదారుల దుర్మరణం
### ఆసిఫాబాద్ హాస్పిటల్‌కి తరలింపు

**ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్ట్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 19**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్‌నగర్ మండల పరిధిలోని



వంజిరి గ్రామానికి చెందిన డోంగ్రే సిద్ధార్థ కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈ ఘటన వంజిరి గ్రామంలోని వాసులను విషాదంలో మునిగించింది. వివరాల ప్రకారం, ముగ్గురు దివ్య చక్ర వాహనదారులు ఆసిఫాబాద్ వైపు వెళ్తుండగా, మోతుగూడ గ్రామ శివారులో ఎదురుగా వచ్చిన కారు వేగంగా ఢీకొట్టింది. ఢీ తీవ్రంగా ఉండటంతో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ప్రమాద స్థలానికి చేరుకున్న కాగజ్‌నగర్ పోలీసులు మృతదేహాలను ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పంచనామా నిర్వహించారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, కారు డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని గుర్తించబడింది. ఈ ఘటనతో వంజిరి గ్రామంలో తీవ్ర దిగ్భ్రాంతి నెలకొని, ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు క్షణాల్లో మృతిచెందడంపై గ్రామస్థులు, బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రతినిధులు మృతుల కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం ఇచ్చారు. పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకుని, డ్రైవర్ పరారీలో ఉన్నాడని, అతడిని పట్టుకోవడానికి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# కేసులను సమగ్రంగా అధ్యయనం చేయాలి

మొదటిపేజీ తరువాయి..

జారీ చేసింది. సీబీఐ దర్యాప్తును ఎలా పడితే అలా వేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. కేవలం అత్యంతకీలకమైన కేసులు.. రాష్ట్రాల పరిధిలో ఉన్న పోలీసులపై విశ్వాసం సన్నగిల్లుతున్న పరిస్థితులు ఏర్పడినప్పుడు మాత్రమే సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని స్పష్టం చేసింది. అంతేకాదు.. సీబీఐకి ఇవ్వాల్సిన కేసులను సమగ్రంగా అధ్యయనం చేయాలని సూచించింది. ఆయా కేసుల్లో రాజకీయ పరిణామాలు.. కీలక నేతల హస్తం, ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం వంటివి స్పష్టంగా కనిపిస్తే.. అప్పుడే సీబీఐకి ఇవ్వాలని తేల్చి చెప్పింది. ఉత్తరప్రదేశ్‌లోని శాసన మండలిలో పనిచేసే ఉద్యోగులు అవకతవకలకు పాల్పడ్డారని కేసులునమోదయ్యాయి. దీనిని విచారించి రాష్ట్ర హైకోర్టు.. ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తున్నట్టు పేర్కొంది. ఈ అవకతవకల నిగ్గు తేల్చేందుకు.. సీబీఐకి ఇస్తున్నట్టు పేర్కొంది. అయితే.. ఈ కేసును రాష్ట్ర పోలీసులు నిబద్ధతతో విచారణ చేస్తున్నారని.. అలాంటి సమయంలో సీబీఐకి ఇవ్వడం ద్వారా.. వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసినట్టు అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం వ్యాఖ్యానించింది. అయినప్పటికీ.. అలహాబాద్ హైకోర్టు ఈ కేసును సీబీఐకి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనిని రాష్ట్ర పోలీసు శాఖ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. ఏకేసును బడితే ఆకేసును సీబీఐకి ఇవ్వరాదని తేల్చి చెప్పింది. అత్యంత కీలకమైన కేసులు.. మెజారిటీ వర్గాలపై ప్రభావం చూపుతుందని భావించిన సమయంలోనే సీబీఐకి సదరు కేసును అప్పగించాలని సూచించింది. అంతేకాదు.. రాష్ట్రంలో రాజకీయ నేతల ప్రమేయం, అధికారుల ఉదాసీనత, ప్రభుత్వాల నిర్లక్ష్యం ఉన్నప్పుడు వాటిపై సీబీఐని వేయొచ్చని స్పష్టం చేసింది. అలా కాకపోతే.. అత్యంత కీలకమైన సీబీఐని దుర్వినియోగం చేసినట్టే అవుతుందని అభిప్రాయపడింది. అంతేకాదు.. ఈ విషయంలో హైకోర్టులు కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించింది. దీనిపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనలను పరిశీలించాలని హితవు పలికింది.

# రాష్ట్రంలో బీఆర్ఎస్ కుట్ర రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి..

పొత్తు రాజకీయాలు కొనసాగుతాయని ఆయన జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓట్లను చీల్చేందుకు బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాజకీయాల్లో యువత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసును 18 ఏళ్లకు తగ్గించి దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలోపేతం చేశారని గుర్తుచేశారు. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ చార్మినార్ నుంచి ప్రారంభించిన సద్భావన యాత్ర స్ఫూర్తిని కొనసాగించడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ గాంధీ సద్భావన పురస్కారాన్ని సీఎం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తదితర నేతలు పాల్గొన్నారు. మరోవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ధరణి చట్టమే ప్రధాన కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఒక్క చట్టం వల్లే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సర్వేయర్లకు లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కొంతమంది దొరలు భూములపై పెత్తనం చెలాయించేందుకే గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీ గెలుపునకు చాలా కారణాలు ఉండవచ్చని, కానీ బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ధరణి మాత్రమే కారణమని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణి నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని గుర్తుచేశారు. ఆ మాట ప్రకారమే, అధికారం చేపట్టిన వెంటనే ధరణిని రద్దు చేసి 'భూ భారతి' అనే కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వివరించారు. ఉద్యోగ నియామకాల విషయంలోనూ గత ప్రభుత్వంపై సీఎం విమర్శలు గుప్పించారు. వారి హయాంలో టీజీపీఎస్సీ ఓ పునరావాస కేంద్రంగా మారిందని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో లీక్ అయ్యేవని ఆరోపించారు. కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. కొందరు కావాలనే కోర్టుల్లో కేసులు వేసి నియామక ప్రక్రియను అడ్డుకుంటున్నారని, అయినప్పటికీ న్యాయపోరాటం చేసి అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. త్వరలోనే గ్రూప్-3, గ్రూప్-4 నియామకాలు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా, లైసెన్సులు పొందిన కొత్త సర్వేయర్లను సీఎం అభినందించారు. చరిత్రలో భూమి కోసమే ఎన్నో యుద్ధాలు జరిగాయని, సర్వేలో చిన్న తప్పు జరిగినా ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. సర్వేయర్లందరూ బాధ్యతాయుతంగా పనిచేసి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు. తెలంగాణ అభివృద్ధిలో యాదవులకు సముచిత స్థానం కల్పించడంతో పాటు, వారికి రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు తన ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా యాదవ సోదరులు ఎదురుచూస్తున్న సదర్ ఉత్సవాన్ని తమ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తించిందని ఆయన ప్రకటించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన సదర్ ఉత్సవ వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సమాజం పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారి సహకారంతోనే నగరాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలమని అభిప్రాయపడ్డారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యాదవుల ఆకాంక్షను నెరవేర్చిందని తెలిపారు. "తెలంగాణ ప్రభుత్వంలో యాదవులది అత్యంత కీలకమైన పాత్ర. వారికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు పార్టీ అధిష్ఠానానికి సిఫార్సు చేస్తాను" అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి యాదవులకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో ముందుందని గుర్తుచేశారు. హైదరాబాద్ అభివృద్ధి, తెలంగాణ ప్రగతికి యాదవుల సహకారం ఎంతో అవసరమని, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రకటనతో సదర్ ఉత్సవ ప్రాంగణంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

# 21 ఏళ్లకే ఎమ్మెల్యేగా పోటీకి ఛాన్స్ ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి..

పోటీ చేసే విధంగా సవరణ అవసరమని అభిప్రాయ పడ్డారు. ఓటు హక్కు 18 ఏళ్లుగా మారినప్పుడు.. పోటీ వయసు 21కి చేయటం అవసరమని రేవంత్ చెప్పుకొచ్చారు. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేస్తామని వెల్లడించారు. సీఎం రేవంత్ ఎన్నికల్లో పోటీ చేసే వయసు తగ్గింపు పైన కీలక ప్రతిపాదన తెర మీదకు తెచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేయాలంటే అర్హత వయసు 25 ఏళ్లుగా ఉందని, ప్రస్తుతం 21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్‌లు తయారై దేశాన్ని నడిపిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. వీరు 21 ఏళ్లకే కీలక స్థానాల్లో ఉన్న సమయంలో..21 ఏళ్లకే ఎమ్మెల్యేగా ఎందుకు పోటీ చేయకూడదని ప్రశ్నించారు. రాజీవ్‌గాంధీ హయాంలో ఓటుహక్కును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారని గుర్తు చేశారు. ఓటుహక్కు 21 ఏళ్లు ఉన్నప్పుడు ఎన్నికల్లో పోటీకి 25 ఏళ్లుగా ఉందని, ఓటుహక్కు 18 ఏళ్లుగా మారినప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి 21 ఏళ్లకు పోటీ చేసే విధంగా రాజ్యాంగ సవరణ చేయాలని రేవంత్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ సభలో ఈ వ్యాఖ్యలు చేసారు. ఎమ్మెల్యేగా 21 ఏళ్లకే పోటీ చేసేలా అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం ఆమోదింపజేస్తామని సీఎం రేవంత్ వెల్లడించారు. సీడబ్ల్యూసీ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీలోనూ సవరణ అమలు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనూ మార్పులకు కృషిచేయాలని సల్మాన్ ఖుర్షీద్ కోరుతున్నట్లు తెలిపారు. దేశాన్ని నడిపేందుకు యువకులకు అవకాశం ఇవ్వాలని, 21 ఏళ్లకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కోసం సల్మాన్ ఖుర్షీద్ బాధ్యత తీసుకోవాలని కోరారు. రాజీవ్‌గాంధీ హయాంలో ఓటుహక్కును 21 నుంచి



18 ఏళ్లకు తగ్గించారు. అదే విధంగా ఎమ్మెల్యేల అర్హత వయసు 21 ఏళ్లకు కుదించాలని రేవంత్ కోరారు. సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్‌గాంధీ సద్భావన అవార్డును సీఎం రేవంత్‌రెడ్డి ప్రదానం చేసారు. దివాలీ పండుగ సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో పలు కార్యాలయాలు, షాపింగ్ మాల్స్, దుకాణాలు, ఆఫీస్ లు కలర్ ఫుల్ లైట్స్ తో కళ్లు జిగేల్ అనేలా దర్శనమిస్తున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ లోని గూగుల్ ఆఫీస్ లో దివాలీ సెలబ్రేషన్స్ వీడియో ఇప్పుడు నెటిజెన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. హైదరాబాద్ తో పాటు బెంగళూరులోని గూగుల్ కార్యాలయంలో కూడా సెలబ్రేషన్స్ జోరు అందుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ లో గూగుల్ ఆఫీస్ లో దీపావళి సెలబ్రేషన్స్ అంబరాన్ని తాకుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. 'గూగుల్ ఆఫీస్ హైదరాబాద్ లో దివాలీ పార్టీ' అనే పేరుతో ఈ పోస్టు పెట్టారు. ఇప్పటివరకు ఈ వీడియోకు 1 లక్షా 22 వేల వ్యూస్ వచ్చాయి. ఈ వీడియోపై నెటిజెన్లు పలురకాలుగా స్పందిస్తున్నారు. ఏ ఉద్యోగికి అయినా ఇది ఒక డ్రీమ్ వర్క్ అని ఒకరు కామెంట్ పెట్టారు. నేను నోయిడాలో ఉంటాను.. కానీ అక్కడికీ ఇక్కడికీ వర్క్ కల్చర్ లో చాలా తేడాలు ఉన్నాయని మరొకతను కామెంట్ పెట్టారు. మరో యూజర్.. నేను లే ఆఫ్ లో భాగంగా బయటకు వచ్చాను. ఎక్కడకు వెళ్లాలి అని కామెంట్ చేశారు. దీపావళి సందర్భంగా ఆఫీస్ లో ఉద్యోగుల ఎనర్జీ, క్రియేటివిటీకి ఈ వీడియో నిదర్శనంగా ఉంది. ఈ పండుగలో ఉద్యోగులు సంపూర్ణంగా పాల్గొన్నారు. ఆఫీస్ ను కళ్లు చెదిరే లైట్స్ తో అలంకరించారు. రంగోలీలు వేశారు. ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. గేమ్స్ అండ్ పెయింటింగ్ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. ఇవన్నీ ఈ వీడియోలో కనిపిస్తున్నాయి. ఇక బెంగళూరులో గూగుల్ ఆఫీస్.. ఫుడ్ ప్యారడైజ్ గా మారింది. ల్యావిష్ బఫెట్ ను ఏర్పాటు చేశారు. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా అనేక టెక్ కంపెనీలు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు అలవాటు పడిపోయాయి. లే ఆఫ్స్ ప్రకటిస్తున్నాయి. గూగుల్ సైతం 100కు పైగా జాబ్స్ ను డిజైన్- రిలేటెడ్ జాబ్స్ ను తొలగించినట్లు సీఎన్బీసీ సంస్థ తెలిపింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు ప్రాముఖ్యతను ఇచ్చినట్లు తెలుస్తోందని అభిప్రాయపడింది.

# మావోయిస్టులతో లింకులు కట్ చేసుకోండి

మొదటిపేజీ తరువాయి..



ఆయుధ గ్రూపులతో సంబంధాలను బహిర్గతం చేస్తామని బండి సంజయ్ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. మావోయిస్టు కేడర్ల వద్దే కాకుండా, అవినీతి, నేరపరమైన కార్యకలాపాలు చేస్తున్న నేతలు.. తీవ్రవాద సంబంధాలను కాపాడుకునే వారిని కూడా కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో దేశ భద్రత కోసం కేంద్రం కఠిన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. కొందరు నేతలకు మావోయిస్టులు, నక్సలైట్ల గ్రూపులతో సంబంధాలు ఉన్నాయని ఇటీవల మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయిన మల్లోజుల వేణుగోపాల్ రావు తెలిపిన వార్తలు న్యూస్ పేపర్లలో వచ్చాయి. తెలంగాణకు చెందిన కొందరు నేతలకు మావోయిస్టులతో లింకులు ఉన్నాయని, ఆయుధాలకు సంబంధించిన గ్రూపులతోనే సంబంధాలు ఉన్నాయని మావోయిస్టులు తెలిపారన్న కథనాలపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. మావోయిస్టులు, ఆయుధాలు కలిగి ఉన్న గ్రూపులు, గ్యాంగ్స్, దేశ భద్రతకు విఘాతం కలిగించేలా వ్యవహరించేవారు ఎవరైనా సరే, ఎంత పెద్ద నాయకులైనా కఠిన చర్యలు తప్పవని బండి సంజయ్ హెచ్చరించారు. మావోయిస్ట్ టాప్ కమాండర్ హిడ్మా సైతం తెలంగాణలోనే తలదాచుకున్నాడని కథనాలు వచ్చాయి. ఛత్తీస్ గఢ్ వదిలి తన 250 మంది అనుచరులతో కలిసి మాడవి హిడ్మా తెలంగాణకు వచ్చాడని సమాచారం. వందల మంది మావోయిస్టులు పోలీసులకు లొంగిపోతున్న సమయంలో ఇంకా హిడ్మా లాంటి కొందరు టాప్ మావోయిస్టుల కోసం పోలీసులు, భద్రతా బలగాలు ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తామని హోం మంత్రి అమిత్ షా చెప్పిన మాటలకు అనుగుణంగానే అడవులను జల్లెడ పడుతున్నాయి బలగాలు.
















Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967